ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
2-6-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 122, పేజీలు : 10+4 వెల : 6.50

కేరళకు 4న రుతుపవనాల రాక 2లో
అమెరికా అధ్యక్ష రేస్‌లోకి మైక్ పెన్స్ 5లో

# రైతు బాగుంటేనే..రాజ్యం సుభిక్షం!



గురువారం పత్తికొండలో నిర్వహించిన బహిరంగ సభలో రైతుభరోసా చెక్కును అందజేస్తున్న సిఎం జగన్

## వరుసగా 5వ యేడాది వైఎస్సార్ రైతు భరోసా, పిఎం కిసాన్ పెట్టుబడి సాయం అన్నదాతలకు పంపిణీ

## రాష్ట్రవ్యాప్తంగా 52.31లక్షల మంది రైతు కుటుంబాలకు రూ.3923.22 కోట్లు విడుదల

## పంటనష్టపోయిన 51వేల మంది రైతన్నలకు రూ.53.62 కోట్ల ఇన్‌పుట్ సబ్సీడి సాయం

**పత్తికొండ,జూన్ 1,ప్రభాతవార్త:** రాజ్యం సుభిక్షంగా ఉంటుందని నమ్మిన రైతు పక్షపాత ప్రభుత్వం మనదని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పత్తికొండలో సెయింట్ జోసఫ్ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన బహిరంగ సభలో రాష్ట్రవ్యాప్తంగా వరుసగా ఐదవ ఏడాది మొదటి విడత వైఎస్సార్ రైతు భరోసా-పిఎం కిసాన్ పెట్టుబడి సాయంతో పాటు మార్చి,ఏప్రిల్,మే మాసాల్లో కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు సంబంధించి రైతులకు ఇన్‌పుట్ సబ్సీడీ మొత్తాన్ని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ల్యాప్‌టాప్ బటన్ నొక్కి రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డితో పాటు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి,జిల్లా ఇంచార్జ్ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, కర్నూలు ఎంపి సంజీవ్ కుమార్,కర్నూలు మేయర్ బివై రామయ్య,జడ్‌పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,ఎమ్మెల్సీలు మధు సూదన్,పోతుల సునీత,పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే బిజేంద్రనాథ్‌రెడ్డి,ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర వ్యవ ≫2



# పోలవరం 2025కు సాకారం

## కీలక సమీక్షాసమావేశంలో గడువుపొడిగింపు

**విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జీవనాడిగా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణం మరింత ఆలస్యం అయ్యేటట్లుగా ఉంది.ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తికి తాజా గడువును 2025 జూన్ వరకు పొడిగించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఢిల్లీలో కీలక సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి పూర్తి స్థాయి వ్యయం అంచనాలపై ప్రస్తావనకు వచ్చినా,ఆ దిశలో చర్చలు జరుగలేదని సమాచారం. అయితే తొలి దశలో నిర్దేశిత ఎత్తును అనుసరించి అడహాక్ నిధుల కింద రూ.17,414 కోట్లు ఇవ్వాలని సమావేశంలో ప్రభుత్వం కోరింది. ఎపి ప్రభుత్వ అభ్యర్థనను పరిశీలిస్తామని కేంద్రం సమావేశంలో స్పష్టం చేసింది.

2025 జూన్ నాటికి పోలవరం పూర్తి చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఏడాది ముందే పూర్తి చేయాలని ప్రయత్నిస్తున్నామన్నారు. 41.15 మీటర్ల ఎత్తువరకు ఆర్అండ్ఆర్ నిధులు ఇవ్వాలని కోరామని ఏపీ సర్కారు సమావేశంలో కోరింది. పోలవరం తొలి దశ పనులు పూర్తికి సంబంధించిన అంచనావ్యయం రూ.16,952.07కోట్లుకు సంబంధించి కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు తెలిపారు. కాంటూర్ పరిధిలో ≫2


గురువారం న్యఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన నేపాల్ ప్రధాని ప్రచండ

## భారత్, నేపాల్ మైత్రీ బంధం

# దశాబ్దాలుగా పటిష్టం

### ప్రధాని మోడీతో నేపాల్ ప్రధాని ప్రచండ ద్వైపాక్షిక భేటీ

**న్యూఢిల్లీ, జూన్ 1:** భారత్‌నేపాల్‌ల మధ్య అనేక రంగాల్లో కొనసాగుతున్న పరస్పరసహకారం మరింత ధృఢంగా మారుతున్నదని, విద్యుత్, కనెక్టివిటీ, వాణిజ్యరంగాలపరంగా ఇరుదేశాలమధ్య సత్సంబందాలు మరింత మెరుగయ్యాయని ఇరువురుప్రధానులు సంయుక్తప్రకటన చేసారు. నేపాల్‌ప్రధానమంత్రి పుష్పకమాల్‌దహాలనప్రచండ గురువారం ప్రధినిమోడీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. నాలుగు రోజుల పర్యటననిమిత్తం భారత్‌లో ఉన్న నేపాల్‌ప్రధాని బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా భారత్‌లో పర్యటించారు.సంస్కృతీ సాంప్రదాయాల ≫2



# సిఎం జగన్‌తో బాలినేని భేటీ

**విజయవాడ,జూన్1, ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్‌తో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి భేటీ అయ్యారు,ప్రకాశంలో జిల్లాలో వైకాంగ్రెస్ పార్టీ నేతల నడుమ విభేదాలు కొనసాగుతున్నాయి.ఈ వివాదాల నడుమ కొన్ని వర్గాలతో జిల్లాకు చెందిన నేతలతో బాలినేని శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు.వారి విషయంలో అదిష్టానం సరిగ్గా స్నందించడం లేదనే దిశలో బాలినేని వైఖరి ఉంది.గతంలో జిల్లాలోని పార్టీలో తనకు ఎదురవుతున్న పరిస్దితులపై బాలినేని మీడియా ఎదుట ఆవేదన వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి.పార్టీలో ఉన్న పరిస్దితులకు మనస్తాపం చెందిన బాలినేని పార్టీపరంగా జోనల్ కోఆర్డినేటర్ పదవికి సతం రాజీనామా చేసారు. కొన్ని కీలక వ్యాఖ్యలు ఆ సందర్భంలో చేసారు. దాంతో నెల ≫2

## చిరుధాన్యాల సాగుకు

# మరింత ప్రోత్సాహం

### మిల్లెట్స్ కోసం ప్రత్యేక బోర్డు, కొనుగోళ్లకు సదుపాయం

### 10750 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు, తొలి విడుతలో3250 కేంద్రాలు ఏర్పాటు: సిఎం జగన్



**విజయవాడ,జూన్1ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వ్యవసాయరంగంలో ప్రత్యామ్నయ పంటల సాగుకు అత్యంత ప్రాధ్యానతను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కల్పిస్తోంది.వరి,వాణిజ్య పంటల సాగుతో పాటుగా చిరు ధాన్యాల ఉత్పత్తికి ఊతంగా నిలస్తోంది. ప్రత్యేక చిరు ధాన్యాల(మిల్లెట్స్)బోర్డు ద్వారా కొనుగోళ్ళను వేగవంతం చేస్తోంది.ఇందుకు సంబంధించి సీఎం జగన్మోహనరెడ్డి పూర్తి స్థాయిలో చర్యలను చేపట్టాలని అధికారులకు కీలకాదేశాలు జారీ చేస్తున్నారు.వ్యవసాయశాఖ ఉన్నత అధికార యంత్రాంగం, సమాచార శాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి రైతుల అభ్యున్నతికి రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.రైతులకు పంట పెట్టుబడి సాయంతో పాటు,వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ,మార్కెటింగ్ సదుపాయాలను కల్పిస్తోందన్నారు. సన్న, చిన్నకారు రైతులకు,కౌలుదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. చిరుధాన్యాలను ప్రోత్సహించే దిశలో సీడ్ కమ్ మిలెట్ ప్రోసెసింగ్ యూనిట్లు అందుబాటులోకి వస్తాయన్నారు. నియోజకవర్గాల వారిగా తొలివిడుతలో 3250 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు,మలి విడుతలో అదే సంఖ్యలో ఏర్పాటు చేసామన్నారు.

వీటిలో హార్వేస్టర్లు,85హబ్స్ ఏర్పాటు చేస్తారు తరువాతదశలో 4250 సెంటర్లు.535 హార్వెస్టర్లు, 85 హబ్స్ ఏర్పాటు చేస్తారు.మొత్తంగా 10750 కమ్యూనిటి కేంద్రాలు అందుబాటులోకి వస్తాయన్నారు. మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లుల్లో సదుపాయాల కోసం రూ.14,562 కోట్లు వ్యయం చేస్తున్నట్లు వివరించారు. అరటి,చీనీ, టమోటా, ఉల్లి, నిమ్మ, పసుపు, మిర్చి తదితర పంటలకు మార్కెట్ లేక,కనీస గిట్టుబాటు ధరలు లభించక ఆందోళన చెందుతున్నారన్నారు.పంటలు అమ్ముకునేందుకు ఏ రైతు ఇబ్బంది పడకూడదన్నారు.ఆయా పంటల విషయంలో ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించాలన్నారు. పంటల అమ్మకాల కోసం రైతులు రోడ్డు ఎక్కే పరిస్దితి రావొద్దన్నారు.మళ్లీ అలాంటి పరిస్దితులు ఎక్కడా కన్పించలేదన్నారు.రైతుల ప్రయోజనాలు కాపాడాలంటే ఏ పంట,ఎంత వరకు కొనుగోలు చేయాలి,ఎంత ఫుడ్ ప్రాసెసింగ్‌కు తరలించాలన్న దానిపై అధికా ≫2

## తెల్లవారు జాము నుంచే పెన్షన్ కానుక

# పంపిణీ

### ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు

**విజయవాడ, జూన్1 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో వైఎస్సాఆర్ పెన్షన్ కానుకలను తెల్లవారు జాము నుంచే పంపిణీ చేసినట్లు ఉపముఖ్యమంత్రి.(పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి) బూడి ముత్యాలనాయుడు గురువారం తెలిపారు. సిఎం జగన్ ఇచ్చిన ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి లబ్ధిదారులకు నెలకు రూ.3000ల పెన్షన్ అందిస్తామన్నారు సీఎం జగన్ అవ్వతాతలకు పష్టతారీఖున పెన్షన్ అందిస్తున్నామన్నారు. పెన్షన్ కానుకల పంపిణీకి శెలవుదినాలతో పనిలేదన్నారు.

ఈ నెల మొదటి రోజు నాటికి 90శాతం మందికి పెన్షనులు అందించామన్నారు.63,14,192లక్షల మంది పెన్షనర్లుకు 1739.75 కోట్లు విడుదల చేసామన్నారు. ఈ నిధులుపంపిణీ కార్యక్రమం తెల్లవారు జామున ఆరంభమైందన్నారు.ఏపి వ్యాప్తంగా వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీలో భాగంగా. మధ్యాహ్నం 1.30 గంటల వరకు 67.25 శాతం పెన్షన్ల పంపిణీ జరిగింది. 42 లక్షల మందికి రూ.1174.80కోట్లు పంపిణీ చేశారు.

తెల్లవారుజాము నుంచే వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేస్తున్నారు. మే కూడా పెన్షన్లు అందించారని మంత్రి బూడి ముత్యాల నాయుడు తెలిపారు. ≫2

# రైతులకు అండగా సర్కార్


గురువారం బొబ్బిలిలో రైతు భరోసా చెక్కును అందజేస్తున్న మంత్రి బొత్స

## పంటలకు మద్దతు ధర ప్రకటించాం..

### ఆధరకు కొనుగోలు చేస్తున్నాం: మంత్రి బొత్స

**బొబ్బిలి, జూన్ 1 (ప్రభాత వార్త) :** రైతులు పండించే పంటలకు మద్ధతు ధర ప్రకటించడమే కాకుండా మద్ధతు ధరకు కొనుగోలు చేస్తూ రైతులకు ప్రభుత్వం అండగా నిలవడంతో రాష్ట్రంలోని రైతుల్లో ధైర్యం ఏర్పడిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. రాష్ట్రంలో రైతులకు ఏ ఇబ్బంది వచ్చినా అది ప్రభుత్వ బాధ్యతగా భావించి వాటిని పరిష్కరిస్తుందన్నారు. రైతులతో మమేకమై వారి సమస్యలను పరిష్కరిస్తున్నది తమ ప్రభుత్వ హయాంలోనే అన్న విషయాన్ని గుర్తించాలన్నారు.

వైఎస్సార్ రైతుభరోసా పి.ఎం.కిసాన్ కింద వరుసగా ఐదో ఏడాది తొలివిడతగా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని బ్యాంకు ఖాతాల్లో జమచేసే జిల్లాస్థాయి కార్యక్రమం గురువారం బొబ్బిలి మండలపరిషత్ కార్యాలయంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లాలోని 2.58 లక్షల మంది రైతులకు రూ.193.47 కోట్ల సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అయిన రైతుకు వెన్నుదన్నుగా నిలవాలనే ఉద్దేశ్యంతో మన ముఖ్యమంత్రి రైతుభరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారని చెప్పారు. బొబ్బిలి ప్రాంతంలో చెరకు రైతుల సమస్యలను పరిష్కరించి వారికి చక్కెర కర్మాగారం ద్వారా రావలసిన బకాయిలను చెల్లించేలా చర్యలు తీసుకున్న ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. చెరకు రైతుల సమస్యలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను కూడా త్వరగా చెల్లిస్తామని మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు.

జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఎస్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజనులో రైతులకు అవసరమైన పెట్టుబడి సహాయం అందించే లక్ష్యంతో ప్రభుత్వం రైతుభరోసా సహాయం అందిస్తున్నదని చెప్పారు. వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల్లో ప్రోత్సహించడం ద్వారా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనిలో భాగంగానే డైరీ వంటి రంగాల్లో రైతులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇటీవల మొక్కజొన్న మద్ధతుధర పొందడంలో సమస్యలు వస్తే ప్రభుత్వం వెంటనే మార్క్‌ఫెడ్ ద్వారా 5 వేల టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేసి ఆదుకొందని చెప్పారు.

జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల ద్వారా ఆయకట్టు చివరిలో వున్న ఎకరానికి కూడా సాగునీరు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. జిల్లాలో 6.50 లక్షల టన్నుల ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేశామని చెప్పారు. శాసనసభ్యులు ఎస్.వి.చినప్పల నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా అర్హతే ప్రాతిపదికగా సంక్షేమ పథకాలను మంజూరు చేస్తోందని, అవినీతి లేని పరిపాలనకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోని ఇతర రాష్ట్రాలకు మన రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందన్నారు.

ఈ సందర్భంగా జిల్లాలో రైతులకు ఖరీఫ్ సీజనుకు విత్తనాల పంపిణీని మంత్రి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న రైతులకు విడుదల చేసిన ఇన్‌పుట్ సబ్సిడీని కూడా మంత్రి చెక్కు రూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, మునిసిపల్ చైర్మన్ ఇంటి గోపాలరావు, వ్యవసాయ శాఖ జె.డి. వి.టి.రామారావు, ఆర్.డి.ఓ. శేషశైలజ, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు గేదెల వెంకటేశ్వరరావు, ఇంటి గోపాలరావు పాల్గొన్నారు.

# కొత్త మెడికల్ కాలేజీల్లో సెప్టెంబర్ నుంచి క్లాసులు

### విజయనగరం, నంద్యాల, ఏలూరు, మచిలీపట్నం, రాజమహేంద్రవరం కాలేజీలో సీట్లు భర్తీ చేస్తున్నాం. మంత్రి రజని



**విజయవాడ,జూన్1, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కొత్తగా నిర్మించిన ఐదు వైద్యకళాశాలలు ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రారంభం కానున్నట్లు వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని వెల్లడించారు.సెప్టెంబరు1 నుంచి ఈ కళాశాలల్లో తరగతులు ప్రారంభమగుతాయన్నారు. విజయనగరం, నంద్యాల, ఏలూరు, మచిలీపట్టణం,రాజమండ్రి మెడికల్ కాలేజీల్లో ఆగస్టులో సీట్లు భర్తీ ప్రక్రియను చేస్తామన్నారు.కొత్తగా ప్రారంభమయ్యే ఈ అయిదు కాలేజీల నుంచి 750 సీట్లు అందుబాటులోకి రానున్నాయని మంత్రి రజని మీడియాకు తెలిపారు.ప్రతి జిల్లాకు ఒక్కటి చొప్పున వైద్యకళాశాల ఉండాలన్నది సిఎం జగన్ లక్ష్యమన్నారు.రాష్ట్రంలో త్వరలో మరో 12కళాశాలలు అందుబాటులోకి రానునా న్నయన్నారు.సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత వైద్యవిద్యలో పీజీ సీట్లును 462కి పెంచినట్లు తెలిపారు.రాష్ట్రంలో వంద ఏళ్ళకు పూర్వం విశాఖలో తొలి వైద్యకళాశాల ప్రారంభమైందన్నారు.అనంతర కాలంలో 11 మెడికల్ కాలేజీలు మాత్రమే అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ నాలుగేళ్ళల్లో 17 వైద్యకళాశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఒక్కొక్క వైద్యకళాశాల ఏర్పాటుకు రూ.500కోట్లు ఖర్చు పెడుతున్నామన్నారు.

వైద్య ఆరోగ్యశాఖలో చరిత్రలో ఇదొక సువర్ణ అధ్యాయనం అన్నారు. ప్రజలందరికి మెరుగైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు వైద్యసేవలు ఇంకా మెరుగ్గా చేయడానికి ఈ ట్రైనింగ్‌ను ఏర్పాటు చేసామన్నారు.కోవిడ్ కాలంలో అద్బుతమైన వైద్యసేవలు అందించారన్నారు.రోగికి సంతృప్తి చెందితే మన జగనన్న ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు.ప్రజలకు ప్రభుత్వాస్పత్రులలో సేవలు పెరిగాయన్నారు.ఫ్యామిలీ డాక్టర్ విధానంప్రజలకు చాలా ఉపయోగకరంగా చేస్తున్నామని వెల్లడించారు. వైద్య,ఆరోగ్యరంగం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. వైద్యశాలల్లో మెరుగైన సౌకర్యాలు ,వైద్య సేవలు కల్పించేందుకు నిత్యం తపిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు గొప్పసేవలు అందిస్తున్నారని తెలిపారు. ≫2



గురువారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన నేపాల్ ప్రధాని ప్రచండ

# మరింత ప్రోత్సాహం

రులు దృష్టిపెట్టాలన్నారు. రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా, మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు. ఉద్యాన పంటలను సాగు చేసే రైతులను దృష్టిలో ఉంచుకుని వారికి ప్రయోజనం కలిగించేందుకు రాష్ట్రంలో పార్లమెంటు నియోజకవర్గానికి ఒక్కటి తగ్గకుండా 25 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. సరిగ్గా మార్కెటింగ్ జరుగక, గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు కలిగిస్తున్న ఏడు, ఎనిమిది రకాల పంటను గుర్తించి, వాటి ప్రాసెసింగ్‌తో పాటు, వాల్యు ఎడిషన్ ఏం చేయగలమో ఆలోచించాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌పై ప్రఖ్యాత కంపెనీలతో ఒప్పందం చేపుకోవాలన్నారు. పంటలు అమ్ముడు పోవడం లేదని, రైతులు ఆందోళన పడకూడదన్నారు. వీటన్నింటికి సంబంధించి ఎక్కడెక్కడ ఏమీ చేస్తున్నారో దానిపై నెల రోజుల్లో నివేదిక సిద్ధం చేయాలన్నారు.

అదే విధంగా రైతు భరోసా కేంద్రాల స్థాయి నుంచి ఎక్కడెక్కడ ఫుడ్ ప్రాసెసింగ్ చేయగలమనే ఆలోచన చేయాలన్నారు. ఎప్పటిలోగా వాటిని ఏర్పాటు చేయగలం, ఇందుకు ఎంత ఖర్చు అవుతుందనే వాటిపై సమగ్ర నివేదికను రూపొందించాలన్నారు. తదనుగుణంగా ఒక కార్యచరణ ప్రణాళికతో ముందుకు వెళ్దామన్నారు. ప్రాథమిక స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్, మండల, నియోజకవర్గాల స్థాయిల్లో తదుపరి ప్రాసెసింగ్‌కు సంబంధించి అంచనాలు తయారు చేయాలన్నారు. టమోటో ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు. టమోటోను నిత్యావసర వినియోగంతో పాటుగా, ప్రాసెసింగ్ వీలుగా కుడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎంపిక చేసి సాగు చేయాలన్నారు. పంటల ఉత్పత్తులకు ఖచ్చితంగా డిమాండ్ ఉంటుందని, మార్కెటింగ్‌లో దళారుల ధరలను మందగింప చేయడం వలన ఇబ్బందులు తలెత్తున్నా యన్నారు. ఈ పరిస్దితిని నియంత్రించడానికే మనం రైతులకు మార్కెటింగ్ కల్పిస్తున్నామన్నారు. అరటి, చీనీ., టమోటా, బత్తాయి, నిమ్మ ఇతర పంటల సాగుదారులు లాభాల్లో ఉండాలన్నారు. రాయల సీమ, ప్రకాశం వంటి ప్రాంతాల్లో 10 ఎకరాల్లోపు, మిగిలిన చోట్ల అయిదు ఎకరాల్లోపు రైతులకు డ్రిప్, స్ప్రింక్లరు సదుపా యాల్లో ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు. దీనిపై పూర్తి స్దాయిలో ఆలోచనలు చేసి, ఒక కచ్చితమై కార్యచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. రైతు భరోసా కింద ప్రభుత్వం వీరికి మూడు పరా య్యాలుగా ప్రతి ఏడాది పంటల సీజనుల్లో పెట్టుబడి సాయాన్ని అందిస్తుందన్నారు.

అయినప్పటికి సాగు పద్దతుల్లోను, విత్తనాలు, ఇతరత్రా వారికి అండగా నిలిచివుండాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేన్నారు. ఆ దిశలోనే వారికి రైతు భరోసా కేంద్రాల ద్వారా పరిపూర్ణ సహకారాన్ని అందిస్తోందన్నారు. వ్యవసాయశాఖలో ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్‌ను అమలు చేస్తున్నందున వ్యవసాయాధికారుల నివేదికలను అనుసరించి పంటల సాగుకు ప్రోత్సాహం ఉంటుంది. వ్యవసాయంలో వరి సాగుకు సహకారం అందిస్తునే మార్కెట్ అవసరాలకు వీలుగా చిరుధాన్యాలను ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు.



గురువారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి స్మృతి ఇరానీతో భేటీ అయిన ఉత్తరప్రదేశ్ సిఎం ఆదిత్య నాథ్

## దశాబ్దాలుగా పటిష్టం

పరంగానే కాకుండా ఆర్థికవ్యవస్థపరంగాను, ఇందన, మౌలికవనరుల రంగాల్లో భారత్‌తో కలిసి పనిచేస్తామని ప్రచండ అన్నారు. ఈ ప్రాంతంలో వ్యూహాత్మక కార్యాచరణపరంగా నేపాల్‌భారత్‌కు అత్యంత ముఖ్యమైన దేశం. ఇరుదేశాలమధ్య దశాబ్దాలనుంచి రోటీబేటీ సంబంధాలు కొనసాగుతున్నాయి. రెండుదేశాలమధ్య ప్రజల్లో వివాహాలు కూడా జరుగుతున్నాయి. భారత్‌లోని ఐదు రాష్ట్రాలతో నేపాల్ 1850 కిలోమీటర్ల వెంబడి సరిహద్దును పంచుకుంటున్నది. సిక్కిం, పశ్చిమబెంగాల్, నేపాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలసరిహద్దులతో నేపాల్ కొనసాగుతోంది. వస్తుసేవల రవాణా, సహకారం కోసం నేపాల్ ఎక్కువగా భారత్‌పైనే ఆధారపడుతోంది. భారత్‌మీదుగానే నేపాల్‌కు నదీజలాలు వెళుతుంటాయి.

1950లో భారత్‌నేపాల్‌లమధ్య శాంతి మైత్రీ ఒప్పందం ఇప్పటికీ కొనసాగుతోంది. ఈఒప్పందం కారణంగానే రెండుదేశాలమధ్య సంబంధాలు మరింత మెరుగుపడినట్లు తెలు స్తోంది. నేపాల్ విదేశాంగమంత్రి ఎన్‌పి సౌద్‌కూడా ప్రధానివెంట వచ్చిన ప్రతినిధి బృందంలో ఉన్నారు.

# రైతు బాగుంటేనే..రాజ్యం సుభిక్షం!

సాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గోపాల కృష్ణ ద్వివేది, హార్టికల్చర్ కమీషనర్ శ్రీధర్, ఏపి సీడ్ ఎండి శేఖర్‌బాబు, జిల్లా కలెక్టర్ జి సృజన, జెసి నారపురెడ్డి మౌర్య, ఏపి అగ్రికల్చర్ మిషన్ వైస్ ఛైర్మన్ నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి, కూడా ఛైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, డిసిఎంఎస్ ఛైర్మన్ శిరోమణి, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, రాష్ట్ర ఉద్యాన సలహాదారు పి శివప్రసాద్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని భావించి అన్నదాతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం మనదేనని అన్నారు. ఐదవ ఏడాది మొదటి విడత వైఎస్సార్ రైతు భరోసా సాయాన్ని అందించడం ద్వారా వ్యవసాయంపై రైతుల్లో మరింత మక్కువ పెరిగిందన్నారు. దీంతో గ్రామ సీమలో సాగుబడిని పండుగ వాతావరణంలో చేపడుతున్నారన్నారు. వాస్తవ సాగుదార్లందరికి సాయం అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆ దిశగా ఈ ఖరీఫ్ సీజన్‌కు లబ్దిదారుల సంఖ్య కూడా భారీగా పెరిగిందన్నారు. రైతుభరోసాతో పాటు ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతన్నలకు సీజన్ ముగియక ముందే పంట నష్ట పరిహారం పంపిణీకి చేయడం గర్వంగా ఉందన్నారు. 2023-24సీజన్‌కు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా రైతు కుటుంబాలకు రూ.7500లు చొప్పున తొలివిడతగా 52.31లక్షల రైతులకు రూ.3,923.22కోట్ల పెట్టుబడి సాయంతో పాటు ఈ ఏడాది మార్చి, ఏప్రిల్, మే మాసాల్లో కురిసిన అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన 51వేల మంది రైతులకు రూ.53.62కోట్ల మేర ఇన్‌పుట్ సబ్సీడీని అందివ్వగలిగామన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా నాలుగేళ్ల వ్యవధిలో మీ బిడ్డ ప్రభుత్వం రైతన్నలకు వివిధ పథకాల ద్వారా రూ.1,61,236.72కోట్ల మేర నేరుగా సాయాన్ని అందించడం జరిగిందని గర్వంగా చెబుతున్నారన్నారు. రైతుభరోసా కింద ప్రతి ఏడాది మూడు విడతల్లో మొత్తం రూ.13500లు చొప్పున పెట్టుబడి సాయాన్ని అందిస్తున్నామన్నారు. అలాగే ఇన్‌పుట్ సబ్సీడీని అందించడంలో రాష్ట్ర చరిత్రలోనే ఏ ప్రభుత్వం చేయలేని విధంగా చరిత్రనే తిరగరాసిన ఘనత మన వైసిపి ప్రభుత్వానిదేనన్నారు. గత ప్రభుత్వ హాయాంలో కరువు తాండవించేదన్నారు. ఈక్రాప్ అనే మాటే లేదన్నారు. ధాన్యం సేకరణ లేదు, సబ్సీడీ లేదు, సబ్సీడీ విత్తనాలు, ఎరువులు లేవన్నారు. రైతన్నలకు వ్యవసాయ సలహాదారులు లేరన్నారు. ప్రస్తుతం మన ప్రభుత్వ హాయాంలో ఆ పరిస్థితులు లేవన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ సృజన మాట్లాడుతూ జగనన్న విద్యాదీవెన, జగనన్న విద్యాకానుక, వైఎస్సార్ ఆసరా, పెన్షన్ కానుక, ఇంటి పట్టాల పంపిణీ, జగనన్న గోరుముద్ద, వసతి దీవెన, అమ్మఒడి, జగనన్న తోడు, ఈబిసి నేస్తం, నేతన్న నేస్తం, కాపు నేస్తం వంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా జిల్లాలో 2,06,96,000 లబ్దిదారులకు రూ.5,380కోట్ల మొత్తాన్ని ప్రభుత్వం జమచేశారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ వ్యవసాయం దండగా అన్న గత ప్రభుత్వ తీరును మార్చేసి వ్యవసాయాన్ని పండుగలా మార్చిన ముఖ్యమంత్రి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. మొట్టమొదటిసారిగా పత్తికొండ నియోజకవర్గంలో రైతు శ్రేయస్సు కోసం చేపట్టే బృహత్తర కార్యక్రమానికి వేదికగా మా జగనన్న అడుగులు ఇక్కడ పడటం నియోజకవర్గ ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది నుంచే రైతుభరోసా సాయం పథకాన్ని ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చారంటే సిఎం జగన్‌కి రైతులపై ఉన్న అభిమానం, శ్రద్ధ ఎంతటిదో అర్థమవుతుందన్నారు. అన్నదాతకు వెన్నుగా నిలిచిన ప్రభుత్వంగా దేశంలోనే గుర్తింపు తెచ్చిన మన ముఖ్యమంత్రికి అందరి తరుపున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామన్నారు.

**జిల్లాకు సిఎం వరాల జల్లు**

ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి విజ్ఞప్తి మేరకు నియోజకవర్గంలో పలు కార్యక్రమాల కోసం నిధులను మంజూరు చేస్తున్నట్లు గురువారం పర్యటన సందర్భంగా సిఎం జగన్ ప్రకటించారు. పత్తికొండ నియోజకవర్గానికి హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ మెయిన్ కెనాల్ నుండి రూ.300కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 68చెరువులకు నీరందించే ఇరిగేషన్ పనులు చివరి దశకు చేరుకున్నాయన్నారు. ఇందులో 38చెరువులు పత్తికొండ నియోజకవర్గంలో ఉన్నాయి. ఈ ప్రాజెక్టును 1,2 నెలల్లో తానే వచ్చి జాతికి అంకితం చేస్తానన్నారు. గాజులదిన్నె రిజర్వాయర్‌కు హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ కెనాల్ నుండి స్యూయిస్ ద్వారా 1టిఎంసి అదనపు సామర్థ్యం పెంపుతో 4టిఎంసిల నీటిని అందించేందుకు రూ.50కోట్లతో పనులు పూర్తి చేయడం ఈ ప్రాజెక్టు ద్వారా గోనెగండ్ల, కోడుమూరు మండలాలకు సాగునీరు, ఎమ్మిగనూరు, డోన్ పట్టణాలకు తాగునీటి భద్రత అందనుందన్నారు. రూ.160కోట్లతో ఓర్వకల్లు ఎయిర్‌పోర్టును అభివృద్ధి చేసి నిర్వహణలో తీసుకొచ్చామన్నారు. కర్నూలు నగరంలో సుప్రసిద్ధ సిల్వర్ జూబ్లీ కాలేజీని రూ.140కోట్లతో అభివృద్ధి చేపట్టి అందుకు సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు.

# 2025కు సాకారం

తొలుత 123 గ్రామాలు ముంపుకు గురవుతాయని గుర్తించామని, వాటిలోని 20,946 కుటుంబాలకుగాను ఇప్పటికే 12,060 కుటుంబాలకు పునరావాసం కల్పించామని రాష్ట్ర అధికారులు వివరించారు. లైడార్ సర్వేలో వాటితో పాటు 36 గ్రామాలు 41.15 మీటర్ల కాంటూర్ పరిధిలోకి వస్తాయని తెలిందని వివరించారు. ఆ గ్రామాల్లోని 16,642 కుటుంబాలకు తొలి దశలోనే పునరావాసం కల్పించాల్సి ఉంటుందన్నారు. వేరసి మొత్తం 25,528 కుటుంబాలకు పునరావాసం కల్పించాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఇందుకు రూ..7,304 కోట్లు అవసరమని, కేంద్ర జల్‌శక్తి శాఖకు అధికారులు నివేదించారు. వాటిని ఆమోదించి నిధులిస్తే పునరావాసాన్ని త్వరితగతిన కల్పిస్తామని తెలిపారు. దీనికి స్పందించిన కేంద్ర జల్‌శక్తి శాఖ కార్యదర్శి పంకజ్‌కుమార్ తొలిదశ సవరించిన అంచనా వ్యయాన్ని ఖరారు చేసే ప్రక్రియ తుది దశలో ఉందని. ఆ మేరకు నిధులు ఇస్తామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టుకు సవరించిన అంచనాలను అనుసరించి నిధులు కేటాయించాలని సిఎం జగన్ ఇటీవల కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షేకావత్‌ను స్వయంగా కలుసుకుని విజ్ఞప్తి చేసారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి పెండింగ్ నిధులు మంజూరు చేయాలని కోరారు. పోలవరం నిర్మాణంపై జరిగిన కీలక సమీక్షలోను ఏపీ జలవనరుల శాఖా అధికారులు ఇదే విషయాన్ని ప్రస్తావించారు.

# కేరళకు 4న రుతుపవనాల రాక

## భారత వాతావరణ శాఖ తాజా అంచనాలు

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** ఇప్పటికే అండమాన్ వ్యాప్తంగా విస్తరిస్తున్న నైరుతి రుతుపవనాలు ఈ నెల 4వ తేదీ నాటికి కేరళను తాకనున్నట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు నైరుతి రుతుపవనాల రాకపై గురువారం మధ్యాహ్నం వాతావరణ శాఖ తాజా అంచనాలను విడుదల చేసింది. గురువారం నాటికి కేరళలోకి నైరుతి రుతుపవనాలు రావాల్సి ఉందని, అయితే సముద్రంలో ఏర్పడిన తుపాన్లు, వాతావరణం అనుకూలంగా లేకపోవడం వల్ల నాలుగు రోజులు ఆలస్యంగా ఈ నెల 4వ తేదీన దేశంలోకి నైరుతి వస్తుందని వెల్లడించింది. కేరళ నుండి తెలంగాణ రాష్ట్రంలోకి రావడానికి దాదాపు 2 వారాల సమయం పడుతుందని తెలిపింది. కేరళ నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోకి రావటానికి సమయం పడుతుందని స్పష్టం చేసింది. నైరుతి రుతుపవనాలు ఈ నెల 8వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశిస్తాయని, ఆ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించడానికి నాలుగు రోజుల సమయం పడుతుందని వివరించింది. జూన్ 12వ తేదీ నాటికి ఆంధ్రప్రదేశ్ అంతటా రుతుపవనాలు విస్తరిస్తాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొంది. ఇక నైరుతి రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రంలోకి జూన్ 10 నుండి 12వ తేదీ మధ్యలో ప్రవేశిస్తాయని వెల్లడించింది. వాతావరణం అనుకూలిస్తే ఈ నెల 16వ తేదీ నాటికి తెలంగాణ వ్యాప్తంగా రుతుపవనాలు విస్తరించే అవకాశం ఉందని తెలియచేసింది.

# తెలుగు రాష్ట్రాల్లో రెండు సూపర్ ఫాస్ట్ రైల్వే లైన్లు

## విశాఖపట్టణం- విజయవాడ-శంషాబాద్, విశాఖపట్టణం-విజయవాడ-కర్నూల్ మార్గంలో సర్వే

**హైదరాబాద్, జూన్ 1 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో మరో కీలక ప్రాజెక్టుకు బీజం పడింది. రెండు రాష్ట్రాల అనుసంధానతను మరింత బలోపేతం చేసేందుకు రెండు కొత్త సూపర్ ఫాస్ట్ రైల్వే లైన్లకు అవసరమైన సర్వేకు రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్టణం - విజయవాడ- తెలంగాణలోని శంషాబాద్ మధ్యలో మొదటిది. విశాఖపట్టణం-విజయవాడ- కర్నూల్ మార్గంలో రెండో రైల్వే లైన్ కోసం సర్వేకు రైల్వే బోర్డు అంగీకారం తెలుపుతూ దక్షిణ మధ్య రైల్వేకు లేఖ్రాసింది. ఈ మార్గంలో సూపర్‌ఫాస్ట్ రైల్వే ప్రాజెక్టు చేపట్టేందుకు అవసరమైన టెక్నికల్ ఫిజిబిలిటీని ఈ సర్వే ద్వారా నిర్ణయిస్తారు. సర్వే అయిన తరువాత ప్రాజెక్టు ముందుకు సాగనుంది. ఈ రైల్వే లైన్లకు సంబంధించి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పలుసార్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి లేఖలు రాసారు. తెలుగు రాష్ట్రాలకు చేకూరే లబ్ది గురించి వివరించారు. ఈ నేపథ్యంలో రైల్వే బోర్డు తాజాగా ఈ రెండు రూట్లలో సూపర్ ఫాస్ట్ రైల్వే లైన్ల సర్వేకు నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కేంద్రం నిర్ణయాన్ని వెల్లడించింది. ఈ రెండు రైల్వే లైన్లు కలిసి 942 కిలోమీటర్ల మార్గంలో గరిష్టంగా 220 కెఎంపిహెచ్ వేగంతో ప్రయాణించేలా రైల్వే లైన్ నిర్మాణానికి అవసరమయ్యే సర్వేను నిర్వహించనున్నారు.

# సిఎం జగన్‌తో బాలినేని భేటీ

క్రితం ఆయనను పిలిపించి సీఎం జగన్ మాట్లాడారు. పలు అంశాలను బాలినేని సిఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. అయితే ఆ సమావేశం అనంతరం బాలినేని కొంత వరకు మౌనంగానే ఉంటూ వచ్చారు. ఈ పరిస్దితుల నడుమ ఆయన ఇంకా అసంతృప్తితో ఉండటంతో పాటుగా జిల్లాలో తనకు, సీఎం జగన్‌కు సమీప బంధువుగా ఉన్న టిటిడి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డితో ఆయన విబేధాల విషయంలో వెనక్కు తగ్గడం లేదనే కథనాలు విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి, ఈ నేపథ్యంలో గురువారం సీఎం జగన్ పిలుపు మేరకు బాలినేని ఆయనతో బేటీ అయా ్యరు. ఈ సమావేశంలో బాలినేని మనస్సు విప్పి సీఎం జగన్‌తో మాట్లాడినట్లు సమాచారం. అంతే కాకుండా సుబ్బారెడ్డి విషయంలో తన అసహనాన్ని వెళ్ళగక్కారంటున్నారు. మొత్తమ్మీద బాలినేని ఈ పర్యాయం సీఎం జగన్ ఇచ్చిన హామీలతో మొత్తపడినట్లు సమాచారం. సీఎం జగన్‌తో బేటీ అనంతరం బాలినేని మీడియాతో మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో వైకాంగ్రెస్‌లో ఎలాంటి విభేదాలు లేవన్నారు. కొన్ని అపార్ధాలున్నాయన్నారు. తనకు కొన్ని పరిస్దితులు ఇబ్బంది కలిగించిన విషయం వాస్తవమేనన్నారు. ఈ అంశాలను సీఎం జగన్ దృష్టిలో పెట్టానన్నారు. తనకు ఇబ్బందులు కలిగిస్తున్న కొన్ని అంశాలను. ఇద్దరు గురించి సీఎం జగన్‌కు వివరించానన్నారు. సీఎం అన్ని పరిస్దితులను చక్కదిద్దుతానని గట్టి వాగ్దానం చేసారన్నారు. పార్టీ పదవికి సంబంధించిన విషయంతో సహా పలు అంశాలు క్రమంగా కొలిక్కి వస్తాయని బాలినేని వ్యాఖ్యానించారు.

# సెప్టెంబర్ నుంచి క్లాసులు

రాష్ట్రంలోని పేద ప్రజలకు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం అపర సంజీవనిలా మారిందన్నారు. ఆరోగ్యశ్రీ, 104, 108 వాహనాలు తదితరంశాలపై ప్రభుత్వం నిరంతరం దృష్టి పెట్టి పనిచేస్తోందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కోసం ప్రస్తుత ఆర్దిక సంవత్సరంలో ప్రభుత్వం రూ.3,336 కోట్లు కేటాయించిందదన్నారు. గత ప్రభుత ్వం కేవలం 1,059 ప్రోసీజర్లుకు మాత్రమే ఈ పథకం వర్తింపచేసిందన్నారు. అయినప్పటికి సేవలు అందించే విషయంలో పూర్తిగా విఫలమైందన్నారు. తమ ప్రభుత్వం కొత్తగా మరో 2,446 ప్రోసీజర్‌లను చేర్చిందన్నారు. దీంతో ఏకంగా 3,225 ప్రోసిజర్లుకు వైద్యం ఉచితంగా ప్రజలకు అందుతోందన్నారు. గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం ఏడాదికి రూ.1000 కోట్లు వరకు మాత్రమే ఖర్చు చేసేదన్నారు. తమ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం రూ.3వేల కోట్లుకుపైగా ఖర్చు చేస్తోందన్నారు. అదే విధంగా ఆరోగ్య ఆసరా కోసం రూ.445 కోట్లు, 108 వాహనాల నిర్వహణకు రూ.187 కోట్లు, 104 వాహనాల నిర్వహణకు రూ.164 కోట్లు, ఈహెచ్‌ఎస్ కోసం రూ.140 కోట్లు చొప్పున ఖర్చు చేస్తోందన్నారు. ఏపీలో 2,061 ఆస్పత్రుల్లో, తెలంగాణాలో 132, కర్ణాటకలో 49, తమిళనాడులో 22 ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్ ఆరోగ్య ఆసరా పథకం దేశంలో ఎక్కడా లేదన్నారు. గతంలో ఎన్నడు జరుగునంతగా వైద్యశాఖలో ఉద్యోగాల భర్తీ చేసు_న్నామన్నారు. ఇప్పటికే 49వేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేసామని తెలిపారు. వైద్యానికి కావాల్సిన బడ్జెట్ పెంచామన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. రాష్ట్రంలో ఎక్కడ వైద్యసిబ్బంది కొరత ఉందని సమాచారం వచ్చినా అక్కడ ఆ ఖాళీలు భర్తీ చేస్తామన్నారు. విలేజీ క్లినిక్ వ్యవస్ద ఎంతగానో ప్రయోజనకర వైద్యసేవలను ప్రజలకు అత్యంత అందుబాటులో ఉంటూ సేవలను అందిస్తోందన్నారు.

# పెన్షన్ కానుక పంపిణీ

ఈ రోజు 60 లక్షల 80 వేల మందికి పెన్షన్ల పంపిణీ జరిగిందన్నారు. ఈ రాత్రి తొమ్మిది, పదిగంటలైన వాలంటీర్లు పెన్షన్లు ఇస్తానికి సైతం వాలంటీరు సిద్ధంగా ఉంటుందన్నారు.

ప్రభుత్వం ఒక కచ్చితమైన ప్రణాళికతో పెన్షన్ పథకాన్ని అందిస్తుంది. నెలలో మొదటి రోజు వచ్చిందంటే ఆ రోజు తమకు గ్యారెంటీగా ఫించను అందుతుందన్న నమ్మకం పెన్షన్‌దారుల్లో ఉందన్నారు. సిఎం జగన్ అవ్వతాతలతో పాటు దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతులు, దీర్ఘకాలిక అనారోగ్యవంతులకు పెన్షన్ సదుపాయాన్ని కల్పించారన్నారు.. కొన్ని దూర ప్రాంతాల్లో నగదు తీసుకెళ్లటానికి వీలుగా లేని ప్రాంతాల్లో స్వల్పంగా అందకపోవచ్చునన్నారు.

## వారం - వర్జ్యం

**2-6-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తె రోహిణి

త్రయోదశి ఉ.10-47; విశాఖ తె.05-30

వర్జ్యం ఉ.10-58 ల 12-34

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ధన లాభం. ఆరోగ్య సమస్యలు తీరుతాయి.

**వృషభం:** ఉద్యోగులకు బాగుంటుంది. కోర్టు సమస్యలు పరిష్కారం.

**మిథునం:** శత్రుబాధలు తీరిపోతాయి. చోర భయం పొంచి వుంది.

**కర్కాటకం:** గృహ సౌఖ్యం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**సింహం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. అన్ని వ్యవహారాల్లో విజయం.

**కన్య:** మొండి బకాయిలు వసూలు. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం.

**తుల:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు ఉన్నత పదవి లభిస్తుంది.

**వృశ్చికం:** అకారణంగా ఆందోళనకు లోనవుతారు. ఆర్థికంగా బాగుంటుంది.

**ధనుస్సు:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**మకరం:** ఆరోగ్య సమస్యలుంటాయి. గృహ యోగం. విద్యార్థులకు శుభ యోగం.

**కుంభం:** అన్ని వ్యవహారాల్లో విజయం. ఆరోగ్య సమస్యలు తీరుతాయి.

**మీనం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో కూలిన భారీ వృక్షం

## చెట్టుపడటంతో కడపవాసి మృతి

## రూ.5లక్షలు టిటిడి ఆర్థికసాయం

## మరో నలుగురికి గాయాలు

**తిరుపతి, జూన్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో గోవిందరాజస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్న వేళ గురువారం సాయంత్రం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సాయంత్రం ఉన్నఫళంగా ఉరుములతో భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో ఆలయం ఆవరణలో ఉన్న భారీ రాగిచెట్టు కూలిపోయింది. ఆ సమయంలో చెట్టుక్రింద కూర్చున్న పదిమంది భక్తుల్లో ఒకరి తలపై పడటంతో తలపగిలి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. చెట్టుకొమ్మలు పడటంతో మరో నలుగురు భక్తులకు చేతులు, నడుం, కాళ్ల ఎముకలకు బలమైన గాయాలు తగిలాయి. బ్రహ్మోత్సవాలు ముగింపుకు చేరుకునే సమయంలో జరిగిన ఈ విషాదకరసంఘటనతో ఆలయంలో ఉన్న భక్తులందరూ హాహాకారాలతో వెలుపలకు పరుగులుతీశారు. టిటిడి అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ దారుణం జరిగిందని భక్తులు ఆరోపించారు. స్మార్టుసిటీ...యాత్రాస్థలం తిరుపతినగరంలో టిటిడి ఆధ్వర్యంలోని గోవిందరాజస్వామి ఆలయం నగర నడిబొడ్డున ఉంది. ఈ ఆలయంలో ప్రస్తుతం బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. వేసవిసెలవుల కారణంగా అనేక ప్రాంతాల నుంచి భక్తులు భారీగా ఆలయంకు వస్తున్నారు. గురువారం సాయంత్రం స్వామివారి దర్శనం చేసుకుని ఆలయం ప్రాంగణంలోపల కూర్చున్నారు. అదే సమయంలో బలమైన గాలులతో వర్షం కురవడంతో భారీ వందేళ్ల రావిచెట్టుకూలిపోయింది. ఈ సంఘటనలో చెట్టు క్రింద కూర్చున్న భక్తుల్లో కడపజిల్లాకు చెందిన డాక్టర్ గుర్రప్ప(50) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో నలుగురికి తీవ్రంగాయాలయ్యాయి. ఈ ప్రమాదం జరిగిన వెంటనే టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం ఆలయానికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు. ఆలయానికి వచ్చి ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని, ఆ కుటుంబంలో నెలకొన్న విషాదం భర్తీచేయలేమన్నారు. మృతుని కుటుంబానికి టిటిడి నుంచి 5లక్షలు రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించారు. మృతుని కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. వందేళ్లనాటి రావిచెట్టు ఆలయంలోపల ప్రమాదకరంగా ఉన్నా టిటిడి అధికారులు పట్టించుకోలేదు. దీంతో రాత్రి వాహనసేవ ఆలయంలో పుణ్యాహవచనం, శుద్ధి చేసిన తరువాత మొదలైంది.

# అంచనాలకు తగ్గని గోవిందుడి హుండీ ఆదాయం!

## మేనెల కానుకల రాబడి రూ.110.02కోట్లు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకునేందుకు తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగానే రెట్టింపయినా హుండీ ఆదాయం కూడా అంచనాలకు తగ్గడం లేదు. 2023 నూతన సంవత్సరం ఆరంభంనుంచి 110కోట్ల రూపాయలకు తగ్గకుండా కానుకల ద్వారా హుండీ ఆదాయం చేకూరుతోంది. తాజాగా మేనెలకు సంబంధించి వడ్డీకాసులవాడి హుండీ ఆదాయం 110.02కోట్లు రూపాయలు గడించింది. సరాసరి రోజువారీగా 3కోట్ల రూపాయలకు తగ్గకుండా హుండీ కానుకల ఆదాయం లభించిందనేది టిటిడి అంచనా. మే నెల 22వ తేదీ 4.56కోట్లు రూపాయలు, 2వతేదీ 4.35కోట్లు, 15వతేదీ 4.32కోట్లు, ఆతరువాత వరుసగా 3.50కోట్ల రూపాయలు పైగానే ఆదాయం వచ్చింది. మేనెలలో 5వతేదీ హుండీ ఆదాయం 2.72కోట్లు రూపాయలు చేకూరగా 3వతేదీ 2.92కోట్లు లభించింది. ఇలా మిగిలిన రోజుల్లో 3.50కోట్లరూపాయలకు పైగానే ఆదాయం వచ్చింది. ఇక ఏడుకొండలవాడి దర్శనాలకు సంబంధించి మేనెలలో సరాసరి 23.38లక్షల మందికి పైగా భక్తులకు దర్శనం చేయించారు. సాధారణ సర్వదర్శనంతో బాటు సర్వదర్శనం టైమ్‌స్లాట్, ఆఫ్‌లైన్‌లో దివ్యదర్శనం టోకెన్లుతో బాటు ఆన్‌లైన్ దర్శనాలు ఇలా ప్రత్యేక దర్శనాలలోనూ దేశవిదేశాలనుంచి వచ్చిన భక్తులను అనుమతించి టిటిడి ఆలయ అధికారులు ప్రశాంతంగా, సాఫీగా ప్రతి భక్తునికి దర్శనం చేయించారు. వేసవిసెలవులు రద్దీ కొనసాగుతూ సర్వదర్శనానికి సరాసరి 35గంటలపైగానే సమయం పట్టినా భక్తులు ఏ మాత్రం దేవదేవుని దర్శనం చేసుకునేందుకు వెనకడుగువేయలేదు. ఈ నేపథ్యంలో మేనెలలో తిరుమలేశుని దర్శనం చేసుకున్న భక్తుల సంఖ్య అనూహ్యంగానే పెరిగింది. గత ఏడాది మేనెలలో ఒక్క హుండీ ద్వారానే తిరుమల తిరుపతి దేవస్థానానికి 130.5కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది.

ఈ ఏడాది వరుసగా 2023 జనవరిలో 123.07కోట్లు రూపాయి హుండీ ద్వారా ఆదాయం గడించగా, ఫిబ్రవరిలో 114.29 కోట్లు రూపాయలు, మార్చినెలలో 120.29కోట్లు, ఏప్రిల్‌లో 114.12కోట్లు రూపాయల మేరకు ఆదాయం వచ్చింది. గత ఏడాది మార్చినెల నుండి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య కూడా రెట్టింపవుతోంది. ఇదే సమయంలో ఇష్టదైవం శ్రీవేంకటేశ్వర స్వామిని సంతృప్తికరంగా దర్శించుకుంటున్న భక్తుల సంఖ్యతోబాటు స్వామివారికి కానుకలు రూపంలో హుండీ ఆదాయం అంతకంతకూ రికార్డుసృష్టిస్తోంది. నూతన ఏడాదిలో గత ఐదు నెలలుగా వరుసగా 110కోట్ల రూపాయలు పైగానే హుండీ ఆదాయం అధిగమిస్తోంది. నెలవారీగా ఏడుకొండలకు చేరుకుంటున్న భక్తుల సంఖ్య సరాసరి 20లక్షలమంది నుంచి 25లక్షలమంది వరకు ఉంటుంది.

**నెలనెలా రెట్టింపవుతున్న భక్తులు :** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు సరాసరి ప్రతినెలా 25లక్షలమంది వరకు భక్తులు వస్తున్నారు. రోజురోజుకూ భక్తుల సంఖ్య రెట్టింపవుతూ దాని ప్రభావం హుండీపై కూడా గణనీయంగా చూపుతోంది. సాధారణరోజులు, వారాంతపు తేడా లేకుండా సరాసరి 85వేలమందిపైగా భక్తులకు దేవదేవుని దర్శనం చేయిస్తున్నారు. మేనెలలో రోజువారీగా భక్తుల సంఖ్యను గమనిస్తే 14వతేదీ 87,022మంది భక్తులు, 20న 85,297మంది, 21న 84,539మంది భక్తులు, 23న 88,604మంది, 26వతేదీ 79,486 మందికి భక్తులకు వెంకన్న దర్శనం చేయించారు. మిగిలిన రోజుల్లో 75వేలమందివరకు భక్తులు వడ్డీకాసులవాడిని దర్శనం చేసుకున్నారు.



## సూర్యప్రభ వాహనంపై గోవిందుడు

**తిరుపతి, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుపతినగరంలో కొలువైన గోవింద రాజస్వామివార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ఉదయం స్వామివారు సూర్యప్రభవాహనంపై అధిరోహించి భక్తులను కటాక్షించాడు. సూర్యప్రభా మధ్యస్తుడై దివ్యకిరణకాంతుల్లో ప్రకాశిస్తూ భక్తులను ఆరోగ్యవంతుల్నిచేస్తూ దర్శనమిచ్చాడు. స్వర్ణసప్త అశ్వవాహనంతో రూపొందించిన సూర్య ప్రభ వాహనంపై కన్నులవిందుగా భక్తులకు అభయమిచ్చాడు. వాహనమండపం వద్ద ఆలయ అర్చకులు కర్పూర హారతులిచ్చి ఆలయమాడ వీధుల్లో ప్రదక్షణగా వాహనం బయలుదేరింది. స్వామివారి వాహనం ముందు భక్తులు గోవిందా... అంటూ నామ స్మరణలతో తన్మయత్వం పొందారు. సూర్యప్రభ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్ స్వామి, కంకణభట్టార్ ఏపి శ్రీనివాస దీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఎఇఒ రవికుమార్, సూపరింటెండెంట్ నారాయణ, ఆలయ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

### ప్రేమించిన యువతి
## తిరస్కరించడంతో యువకుడి ఆత్మహత్య

**విజయవాడ,జూన్1, ప్రభాతవార్తప్రతినిధి:** హైదరాబాద్‌లో ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థి కృష్ణానదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.గుంటూరు జిల్లా తాడేపల్లి వద్ద ఈ విద్యార్థి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం.తెలంగాణాలోని సూర్యాపేట జిల్లా మోతే మండలం మాజీ ఎంపీపీ కుమారుడు లోకేశ్ ఈ నెల 29న తాను ఇక కనిపించనని తల్లి దండ్రులకు సమాచారమిచ్చాడు.ఆ తరువాత ఇంట్లోంచి వెళ్లిపోయినట్లు ఇంట్లో వారు గుర్తించారు.లోకేష్ ఇంటి నుంచి వచ్చేసిన తరువాత విజయవాడ వచ్చి కృష్ణానదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు,లోకేష్ హైదరాబాద్ సమీపంలోని ఒక ఇంజినీరిర్ కళాశాలల్లో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు.అయితే ఈ వ్యవహారంలో ఆ యువతి లోకేష్ ప్రేమను తిరస్కరించడంతో అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంట్లోంచి నుంచి వచ్చిన లోకేష్ చివరిసారిగా తన ప్రేమించిన యువతిని ప్రాదేయపడ్డాడని బంధువులు చెబుతున్నారు. ఆత్మహత్య చేసుకుంటానని చెప్పినా ఆమె తిరస్కరించడంతో విజయవాడ వచ్చి ఆత్మహత్య చేసుకున్నాడని బంధువులంటున్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తిరుమలలో అద్భుతమైన పాలన

### సినీనటుడు మోహన్‌బాబు

**తిరుమల,జూన్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో ఇదివరకు ఎన్నడూ లేని విధంగా అద్భుతమైన పరిపాలన సాగుతోందని, భక్తులకు మరింత మంచి సౌకర్యాలు ఏర్పాటుచేయడంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కృషి అభినందనీయమని సినీనటుడు మంచు మోహన్‌బాబు అన్నారు.

త్వరలో 100 కోట్ల రూపాయలతో చిత్రం నిర్మిస్తున్నానని, మంచు విష్ణు వివరాలు వెల్లడిస్తాడని తెలిపారు. రజనీకాంత్ వ్యవహారంపై మాట్లాడటానికి సాయంత్రం వరకు సమయం సరిపోదని, వివాదాల జోలికి ఇప్పుడువెళ్ల దలచుకోలేదన్నారు. తిరుమలలో భక్తులకు మంచి దర్శనం చేయించేలా ఇఒ ధర్మారెడ్డి పాలన అద్భుతంగా ఉందని కొనియాడారు. కుటుంబసభ్యులతో కలసి గురువారం ఉదయం తిరుమలకు వచ్చిన నటుడు మోహన్ బాబు ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకు న్నారు. వెంకన్నను దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేద పండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### భక్తుల సౌలభ్యం కోసం
## అందుబాటులోకి మరో అతిథిగృహం

### 12 గదులతో ఎస్వీ అతిథిగృహం

**తిరుమల,జూన్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చే భక్తులకు వసతి సౌకర్యం కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు మరింతగా ప్రత్యామ్నాయం చేస్తున్నారు. ఇప్పటికే పురాతన అతిథిగృహాలు, కాటేజీలనుదాతల సహకారంతో ఆధునీకరించి అందుబాటులోకి తీసుకువస్తున్నారు. తాజాగా గురువారం ఉదయం తిరుమలలోని సన్నిధానం అతిథిగృహం సమీపంలో తెలంగాణారాష్ట్రం హైదరాబాద్‌కు చెందిన ఫోనిక్స్‌పవర్ ఇన్ఫ్రాసంస్థ నిర్మించిన వేంకటేశ్వర అతిథిగృహాన్ని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి , వసతి కల్పనవిభాగం డిప్యూటీ ఇఒ (ఆర్ 1)పి.హరీంధ్రనాథ్, ఓఎస్‌డి రామకృష్ణతో కలసి ప్రారంభించారు. ఈ అతిథిగృహం తాళాలను దాత సురేష్ చుక్కపల్లి కుటుంబసభ్యులు రమేష్ చుక్కపల్లి, అవినాష్ చుక్కపల్లి, గోపీకృష్ణ అందజేశారు. రెండు రోజుల్లో ఈ అతిథిగృహం గదులను భక్తులకు కేటాయిస్తారు. విశాలమైన ,ఆధునీకరించిన గదులు భక్తులకు వసతి బావుంటుందని తెలిపారు.

## ఎల్‌పిజి కమర్షియల్ గ్యాస్ ధర తగ్గింపు..



**ముంబై, జూన్ 1:** ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ల ధరలు వినియోగదారులకు భారీ ఊరటను కలిగించనున్నాయి. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధర జూన్ 1, గురువారం రూ.83 తగ్గించింది. ప్రస్తుతం తగ్గిన గ్యాస్ సిలిండర్ల ధరలు కేవలం కమర్షియల్ గ్యాస్‌కి మాత్రమే వర్తిసాయి. కాగా డొమెస్టిక్ గ్యాస్ ధరలలో ఎటువంటి మార్పులేదు. 14.2 కేజీల గ్యాస్ ధరల్లో ఎటువంటి మార్పులేదు. కావున దీని ధర రూ.1,133 వద్ద స్థిరంగా ఉంది. అదే సమయంలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర 1,856.50 వద్ద నుంచి రూ.1,773కి తగ్గింది. 2023 మే 1న కూడా కమర్షియల్ గ్యాస్ ధరలు ఏకంగా రూ.171.50 తగ్గాయి. అప్పుడు కూడా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల ధరలలో ఎలాంటి మార్పులేదు. ప్రస్తుతం కమర్షియల్ గ్యాస్ ధరలు తగ్గి, డొమెస్టిక్ గ్యాస్ ధరల్లో మార్పు లేకపోవడం వల్ల సామాన్య ప్రజలు కొంత నిరాశ చెందుతున్నారు.

తాజాగా ధరలు తగ్గిన తర్వాత దేశంలోని వివిధ నగరాల్లో 19 కేజీల సిలిండర్ల ధరలను గమనిస్తే, ముంబైలో ధర రూ.1,725, కోల్‌కతాలో రూ.1,875.50కి దిగొచ్చింది. అలాగే దేశ రాజధానిలో కొత్త ధర రూ.1,773గా ఉంది. మార్చి నెలలో దేశంలోని చమురు కంపెనీలు కమర్షియల్ సిలిండర్లపై ఏకంగారూ.350.50నుపెంచి తర్వాత, ఏప్రిల్ నుంచి ఇలా వరుసగా మూడు నెలల నుంచి ధరలు తగ్గిస్తూ ప్రజలకు ఊరటను అందిస్తున్నాయి. ఈ క్రమంలో గృహ వినియోగదారులకు మాత్రం మొండి చేయి చూపించాయి కంపెనీలు. అనేక నెలలుగా డొమెస్టిక్ సిలిండర్ల ధరల తగ్గింపు కోసం దేశంలోని సామాన్య ప్రజలు ఎదురు చూస్తున్నప్పటికీ, ధరలు పెరగడమే తప్ప తగ్గింది లేదని చెప్పుకోవాలి. ఈ క్రమంలో చివరగా మార్చిలో గృహ వినియోగదారులు వాడే సిలిండర్లపై రూ.50 మేర ధరలను పెంచడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## స్థానిక సంస్థల్లో ఖాళీగా ఉన్న 75 కీలక పదవులకు ఎన్నికలు 8న

**విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో ఖాళీగా ఉన్న 75 ఉన్న కీలక పదవులకు ఎన్నికలు జరుగనున్నాయి. జిల్లా పరిషత్, పురపా లక చైర్మన్లు, వైఎస్‌చైర్మన్లు, డిప్యూటీ మేయర్, మండల పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ,ఉపసర్పంచుల స్థానాల్లో చేతులు ఎత్తే పద్ధతిలో ఎన్నికలు జరుగుతాయి.ఇందుకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌ను జారీచేసింది.ఈ ఎన్నికల కోసం జూన్4 లోగా జడ్పీటీసీ. ఎంపీటీసీల సభ్యులకు, కార్పొరేటర్లు,కౌన్సిలర్లుకు సమాచారం అందిస్తారు. జూన్8న చేతులేత్తే విధానంలో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయనున్నారు. విజయనగరం నగరపాలక సంస్థలో ఉపమేయర్, ధర్మవరంపురపాలకసంఘం చైర్‌పర్సన్, తెనాలి,నర్సీపట్టణం, నూజి వీడు పురపాలక సంఘాల్లో వైఎస్ చైర్‌పర్సన్, చిత్తూరు జిల్లా రామకుప్పం, సత్యసాయి జిల్లా బట్టలపల్లి, నెల్లూరు జిల్లా రావూరు, అన్నమయ్య జిల్లా గలివేడు మండల పరిషత్ అధ్యక్షుల స్థానాలతో పాటు మరో తొమ్మిది మండలాల్లో మండల పరిషత్ ఉపాధ్యక్షులు, మరో రెండు జిల్లాల్లో, రెండు కోఆప్షన్ సభ్యులకు స్థానాలకు,ఇంకో 18 జిల్లాల్లో 53 ఉప సర్పంచుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు,

## దక్షిణ కైలాసంలో దక్షిణామూర్తికి విశేషాభిషేకాలు

### భక్తుల పారవశ్యం:చక్కటి ఏర్పాట్లు



**శ్రీకాళహస్తి,జూన్ 1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన దేవతల పూజలు,అభిషేకాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయంలో వెలసిన గురుదక్షిణా మూర్తికి గురువారం విశేషాభిషేకాలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు. వేసవి సెలవులు కావటంతో ఆలయానికి భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరౌతున్నారు.ఈ నేపథ్యంలోనే హుండీల ఆదాయాలు గణనీయంగా పెరుగుతుంది. వారంలో ప్రతి రోజూ ఒక ప్రత్యేకత సంతరించుకుంటుంది. ఈ నేపథ్యంలో ఆలయంలోని కంచుగడప వద్దకు చేరగానే భక్తులకు దర్శనమిచ్చే స్వామి గురుదక్షిణామూర్తి ఆ ఆలయం వద్ద గురువారం విశేష పూజలు,అభిషేకాలు నిర్వహించారు.

**గురువుకు హోమాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్నిమరచిపోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది.

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు.ఈ నేపథ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతిగురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో కంచుగడప నుంచి ప్రవేశి స్తూనే మొట్టమొదట దర్శనమిచ్చేది. గురు దక్షిణామూర్తి. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి.

ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురు దక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు.

## దక్షిణ మధ్య రైల్వేలో మే నెలలో
# రూ.500 కోట్లకు పైగా ఆదాయం

**గుంతకల్లు రైల్వే, జూన్ 1 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జోన్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మే మాసంలో 26.11 మిలియన్‌ల ప్రయాణికులను వారివారి గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా రూ.513.41 కోట్ల రూపాయల ప్రయాణికుల ఆదాయాన్ని ఆర్జించడంతోపాటు, సరుకు రవాణాలో అత్యాధికంగా మరో 12.517 మిలియన్ టన్నుల సరుకును వివిధ ప్రాంతాలకు రవాణా చేసింది. దక్షిణ మధ్య రైల్వే 2023మే నెలలో ప్రయాణికుల, సరుకు రవాణా విభాగంలో అత్యుత్తమ నెలవారీ పనితీరును నమోదు చేసింది. జోన్ మొదటి సారిగా నెలవారి ప్రయాణికుల ఆదాయంలో రూ.500 కోట్ల మార్కును అధిగమించింది. దాని ద్వారా ప్రయాణికుల ఆదాయాన్ని మే 2023లో, రూ.513.41 కోట్లు ఆర్జించింది. ఏప్రిల్, 2023లో ఆర్జించిన అత్యుత్తమైన రూ.467.82 కోట్లు కంటే అధికము. అదే విధంగా జోన్ మే 2023 నెలలో 12.517 మిలియన్ టన్నుల సరుకు రవాణా మునుపెన్నడూ లేని విధంగా చేసింది. ఇది మార్చి 2023లోని అత్యుత్తమ 12.370 మిలియన్ టన్నులు కంటే అత్యధికం. జోన్ 2023 మే నెలలో 26.11 మిలియన్ల మంది ప్రయాణికులను చేరవేసింది. గత 2023 మే నెలలో 21.12 మిలియన్ల ప్రయాణికులతో పోలిస్తే 24శాతం వృద్ధిని సాధించింది. సాధారణ రైళ్లు కాకుండా వేసవి కాలంలో అదనపు రద్దీ అవసరాలను తీర్చడానికి మే నెలలో జోన్ 538 ట్రిప్పుల ప్రత్యేక రైళ్లను నడిపించి. ఇది అదనంగా 4.65 లక్షల మంది ప్రయాణికులను రవాణా చేయడం ద్వారా రూ.36.52 కోట్ల ఆదాయం సంపాదించింది. సరుకు రవాణా విభాగంలో, జోన్ మే 2023లో 12.517 ఎమ్ టిలుల సరుకును రవాణా చేసింది. ఇది ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా ఒక నెలలో సాధించిన అత్యుత్తమ

### 12.517 మిలియన్ టన్నుల సరుకు రవాణా

సరుకు రవాణా లోడింగ్, గత సంవత్సరం నమోదైన సంబంధిత లోడింగ్ కంటే ఇది దాదాపు 7 శాతం ఎక్కువ. అదే సమయంలో సరుకు రవాణా ఆదాయం ఈ ఏడాదిలో 14 శాతం వృద్ధి చెందిరు. మే 2023లో రూ.1213.36 కోట్లు నమోదు చేసింది. గత ఏడాది మే, 2022లో 1065.15 కోట్లు నమోదు చేసింది. జోన్ యొక్క మొత్తం సరుకు రవాణా లోడింగ్‌లో బొగ్గు 7శాతం వృద్ధిని నమోదు చేస్తూ 6.484 ఎంటిల లోడింగ్‌ను అందించడం ద్వారా వృద్ధిని కొనసాగించింది. దక్షిణ మధ్య రైల్వే మొత్తం సరుకు రవాణాలో దోహదపడిన ఇతర ముఖ్యమైన వస్తువులు : సిమెంట్ 3.106 ఎంటిలు, ఆహార ధాన్యాలు 0.44 ఎమ్ టీలు, ఎరువులు 0.740 ఎమ్ టిలు, ఇనుప ఖనిజం 0.363 ఎంటిలు, కంటనర్లు 0.211ఎమ్‌టిలు, జోన్ అనేక రకాల కార్యక్రమాలు, ప్రత్యేకచర్యలను అమలు చేయడం ద్వారా దాని సరుకు రవాణాను బలోపేతం చేయడానికి ప్రత్యేక దృష్టిని సారిస్తుంది. కొత్త ట్రాఫిక్‌ను ఆకర్షిండానికి, ఇప్పటికే ఉన్న ట్రాఫిక్‌ను నిలుపుకోవడానికి జోన్ చురకైన పద్దతిలో కదులుతోంది. సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్‌జైన్ ఈ అత్యుత్తమ విజయానికి ఆపరేటింగ్, కమర్షియల్ టీఎంలను అభినందించారు. జోన్లలో ప్రతి నెల ఉత్తమ పనితీరు నమోదవుతున్న తీరుపట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. జోన్ యొక్క మొత్తం పనితీరును మెరుగుపర్చడానికి దారితీసిన అన్ని విభాగాల సిబ్బంది యొక్క అద్భుతమైన సమన్వయాన్ని జనరల్ మేనేజర్ అభినందించారు.

## అది కులాలమధ్య పోరుకాదు.. వర్గపోరాటమే

### రాజ్యసభ సభ్యుడు విజయ సాయి రెడ్డి



**విశాఖపట్నం, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇప్పుడు జరుగుతున్నది కులాల మధ్య పోరు కాదు, ఇది ధనిక, పేద వర్గాల మధ్య పోరాటం అనే వాస్తవాన్ని సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పడం కొందరికి విస్మయం కలిగించింది. చాలా మందికి మింగుడు పడడం లేదు. గడచిన నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలోని పేదలు, దిగువ మధ్య తరగతి, ఇంకా ప్రభుత్వ సాయం, ఆసరా అవసరమైన అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోంది జగన్ గారి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం. అన్ని ఆర్థిక ఇబ్బందులనూ అధిగమించి, ఎంతో శ్రమకోర్చి సకల జనుల కళ్యాణమే పరమార్థంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఐదున్నర కోట్ల జనసంఖ్య ఉన్న రాష్ట్రంలో ఏ కుటుంబమూ ఆర్థిక లేదా ఆరోగ్య సమస్యతో బాధపడకుండా చూడడానికి ప్రభుత్వమూ, పాలకపక్షమూ శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. అవసరమైతే కేంద్ర ప్రభుత్వానికి నచ్చచెప్పి మరీ వేలాది కోట్ల రూపాయలు ఎపికి మంజూరు చెయించి, బడుగు బలహీనవార్గాల ఆయురారోగ్యాల కోసం ఆధనాన్ని రాష్ట్ర సర్కారు ఖర్చుచేస్తోంది. నవ్యాంధ్రప్రదేశ్‌లో ఇంత మంచి శుభకార్యాలు జరుగుతుంటే కులాల మధ్య కుమ్ములాటలు ఉన్నట్టు కొందరు చాలా చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నారు. దాదాపు మూడున్నర సంవత్సరాలు ఓపిక పట్టిన ముఖ్యమంత్రి కిందటేడాది డిసెంబర్ నెలలోనే ఈ విషయంపై సూటిగా అర్థమయ్యే మాటలతో స్పష్టత ఇచ్చారు. 2023 డిసెంబర్ 16న 'గడప గడపకూ మన ప్రభుత్వం' అనే ప్రజా సంపర్క కార్యక్రమం తీరుతెన్నులను సమీక్షించడానికి ఏర్పాటు చేసిన మంత్రులు, పార్టీ శాసనసభ్యుల సమావేశంలో ముఖ్య మంత్రి ఈ విషయం గురించి మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్నది కుల పోరాటంలో పేదల పక్షానే నిలబడాలి, అని జగన్ గారు చాలా సూటిగా స్పష్టంగా చెప్పారు. ఇక్కడ ధనికులుకు, పేదలకు మధ్య పోరు అంటే ఈ రెండు వర్గాల మధ్య హింసాత్మక భౌతిక పోరాటంకాదు. తమ సంపద మరింత పెంచుకోవడానికి సంపన్నులు అక్రమమార్గంలో పేదలకు మధ్య పోరు అంటే ఈ రెండు వర్గాల మధ్య హింసాత్మక భౌతిక పోరాటంకాదు. తమ సంపద మరింత పెంచుకోవడానికి సంపనున్నలు అక్రమమార్గంలో పేదలను దోపిడీ చేయడానికి ప్రయత్నించినప్పుడు, బడుగులు వారిని ప్రతిఘటించడం అని గ్రహించాలి. ఈ ప్రతిఘటనలో పేదల పక్షాన పలకపక్షమైన వైఎస్సార్సీ ప్రభుత్వం, నాయకులు, కార్యకర్తలు ఉండాలనేది ముఖ్యమంత్రి ఉద్దేశం. జనవరిలో కూడా సీఎం ఇదే విషయం చెప్పారు కదా.. ఈఏడాది జనవరి మొదటి వారం రాజమహేంద్రవరంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, రాష్ట్రంలో నేడు జరుగుతున్నది పేదలకూ, పెట్టుబడిదారులకు మధ్య వర్గపోరాటం. అంతేగాని కులాల కుమ్ములాట కాదు. పేద ప్రజలను దోచుకోవడానికి సిద్ధమైన వారితో నేను పోరాడుతున్నా. ఈ పోరాటంలో నాకు బలహీనవర్గాలు, దేవుడి తోడ్పాటు అవసరం, అని స్పష్టంచేశారు.

## నెలాఖరుకు శ్రీనివాససేతు పనులు పూర్తికావాలి: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జూన్ 1ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల నుండి తిరుమలకు వస్తున్న భక్తులకు సౌకర్యవంతంగా,తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా సాఫీగా వాహనాలు తిరుమలకు చేరుకునేందుకు వీలుగా నిర్మితమవుతున్న శ్రీనివాససేతు వారధి పనులను జూన్‌నెలాఖరుకు పూర్తిచేసి జులై మొదటి నుండి భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా పనులు వేగవంతం చేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆదేశించారు.తిరుపతి నగరంలో శ్రీనివాససేతు 92శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన 8శాతం పనులను జూన్ 30కి పూర్తిచేయాలన్నారు. గురువారం టిటిడి పరిపాలన భవనంలో శ్రీనివాససేతు పనులపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, తిరుపతి నగరపాలకసంస్థ కమిషనర్ హరిత, టిటిడి సిఇ నాగేశ్వరరావు, నగరపాలకసంస్థ ఎంఇ మోహన్, స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి చంద్రమౌళితో కలసి సమీక్షించారు. మీడియన్, మొక్కల పెంపకం, డ్రైనేజీ, వీధుల ఆధునీకరణ, అవసరమైన చోట్ల రంగులు వేయడం, లైటింగ్ ఏర్పాటు తదితర పనులు వేగంగా చేయాలన్నారు. నగరంలోని రామానుజసర్కిల్ నుండి సుబ్బలక్ష్మిసర్కిల్ వరకు పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులు మరింత త్వరగా పూర్తిచేయాలన్నారు. ఇతర ప్రాంతాలలో బేరింగ్‌లు, వాషర్లను తెప్పించి నిర్మించాలన్నారు. శ్రీనివాససేతు పూర్తిభాగం జులైమొదటికి అందూబాటులోకి తీసుకువచ్చేలా చూడాలన్నారు.

## శ్రీకాళహస్తి సమీపంలో రోడ్డు ప్రమాదం

### ముగ్గురు మహబూబాబాద్ వాసులు మృతి

**శ్రీకాళహస్తిరూరల్,జూన్ 1 ప్రభాతవార్త:** గురువారం వేకువ జామున ఆ కుటుంబం ముల్లోకాల్ని ఏలే కలియుగ దైవం నిజరూపదర్శనం చేసుకున్నారు. భక్తి భావంతో తిరుమలేశుని దర్శించుకొని తలనీలాలు సమర్పించుకున్న ఆ కుటుంబం తమ స్వస్థలం అయిన మహబూబాబాద్‌లో దంతాలవారి పల్లికి బయలుదేరారు. తిరుపతి నుంచి శ్రీకాళహస్తికి వచ్చే ఏర్పేడు సమీపంలోని మేర్లపాక మలుపు వద్ద తాము పయనిస్తున్న కారు ఎదురుగా వస్తున్న పల్లెవెలుగు బస్సును ఢీకొంది.ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. మరో ముగ్గురు గాయపడి ఆసుపత్రి పాలయ్యారు. సంఘటన జరిగినవెంటనే ఏర్పేడు సిఐ శ్రీహరి,వారి సిబ్బంది శ్రీకాళహస్తి, తిరుపతి 108 వాహనం సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు.గాయాల్లో బాధపడుతున్న వారిని మొదట శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయాకు తరలించారు.

శ్రీకాళహస్తికి సుమారు 15కిలోమీటర్ల దూరంలోని శ్రీకాళహస్తి తిరుపతి రహదారి మేర్లపాక మలుపు వద్ద తమ కారు టిఎస్ 26 ఇ 7432 నెంబర్ కారులో వెంకటమ్మ, అశోక్,స్థానికాక్షరిలు ఉండగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాంబాబు డ్రైవింగ్ చేస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తెలిసింది. ఒకే కుటుంబానికి చెందిన వారు తమ కుటుంబసభ్యుల్లో చిన్నారి జన్మదిన సందర్భంగా తిరుమలేశుని దర్శించుకొనుటకు బయలు



దేరారు.స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్న వారు తమ కారులో తిరుగుపయనమయ్యారు. ఏర్పేడు దాటిన తరువాత మేర్లపాక మలుపు వద్ద తమ ముందు వెళుతున్న వాహనాన్ని దాటుతూ అదుపు తప్పి ఎదురుగా వస్తున్న పల్లె వెలుగు బస్సును ఢీకొంది. దాంతో కారు వెనక్కు వెళ్ళి ముళ్ళచెట్లలో పడింది. ఈప్రమాదంలో ఆశోక్ (37) వారితల్లి వెంకటమ్మ(65) బంధువు స్థానికాక్షరి (4) అక్కడికక్కడే మృతి చెందారు.కారులో పయనిస్తున్న భాను, చరిత, కారు నడుపుతున్న రాంబాబులు తీవ్రంగా గాయపడ్డారు.

ఈ సంఘటనతో ఈ మార్గంలో రాకపోకలకు అంతరాయం కల్గింది. ఉదయం సుమారు 7గంటల ప్రాంతంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది.వారి వద్ద ఉన్న ఆధారాలతో మహబూబాబాద్‌లోని దంతాల వారి పల్లెలో బంధువులకు సమాచారం అందించారు. మృతదేహాలను ఏరియా ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసి సిఐ శ్రీహరి దర్యాప్తు చేస్తున్నారు.

వార్త

కవి బాధ్యత జాతిని గురించి పరిశీలించడమే కాని, వ్యక్తిని గురించి ఆలోచించడం కాదు.

–శామ్యూల్ జాన్సన్

# ఫీజుల తగ్గింపు 'మాట'ల్లోనేనా?

ఆశ అత్యాశగా మారితే అక్రమాలకు, అవకతవకలకు, అవినీతికి అడ్డూఅదుపు ఉండదంటారు. అత్యాశకాస్త దురాశగారూపాంతరం చెందితే ఎలాంటి ప్రమాదకర దుష్పరిణామాలు దాపురిస్తాయో వేరే చెప్పక్కర్లేదు. దురదృష్టం కొద్దీ ఆ పరిస్థితి విద్యావిధానంలో చోటుచేసుకుంటుంది. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ఈ విద్యా వ్యాపారం విస్తరించిపోతున్నది. ముఖ్యంగా రాత్రికిరాత్రే కోట్లు సంపాదించి తెల్లవారే సరికి కుబేరులు అవుతారనే ఆరాటపడే కొందరు దురాశపరులు మొత్తం విద్యావ్యవస్థ ప్రమాణాలను అడుగంటిస్తున్నారేమోననిపిస్తున్నది. అధ్యయనంతో విజ్ఞానాన్ని ఆర్జించి పరిశోధనతో మేధాసంపత్తిని పెంచి సమాజ అభ్యున్నతికి ఉపయోగపడేలా విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దే విధంగా ఉండాల్సిన విద్యావిధానాన్ని వ్యాపార వస్తువుగా మార్చేశారు. ప్రభుత్వరంగంలో పడిపోతున్న విద్యాప్రమాణాలను ఆసరాగా తీసుకొని కొన్ని ప్రైవేట్ సంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకుంటున్నారు. ఈ విద్యాసంవత్సరం ఆరంభం కానునండడంతో తల్లిదండ్రులు విధిలేని పరిస్థితుల్లో ప్రైవేట్ సంస్థలు అడిగిన ఫీజులు చెల్లించాల్సి వస్తున్నది. అవునన్నా, కాదన్నా ఏ అవకాశం లేక ఆర్థిక స్తోమత లేనివారే మరో గత్యంతరం లేక సర్కారు బడులకు పంపుతున్నారు. ప్రభుత్వంలో ఉండేకొందరు పెద్దలు, మరికొందరు అధికారులు ఒక వ్యూహం ప్రకారం ప్రభుత్వరంగంలో విద్యాప్రమాణాలను దిగజార్చుతున్నారేమోననిపిస్తున్నది. దీనిని అవకాశంగా తీసుకొని కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా ఫీజులను వసూలు చేస్తున్నాయి. ఇక ఇంటర్మీడియేట్ విద్యపరిస్థితి అయోమయంగా ఉంది. ఇంటర్మీడియేట్ కోర్సు అనేది ఎంతో కీలకమైంది. ఉన్నత విద్యకు పునాది వంటిది. విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు పడే కీలక దశ ఇదే. అందుకే ఆ స్థాయిలో అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రులు ఎంతో జాగ్రత్తలు తీసుకుంటారు. పిల్లలకు నాణ్యమైన చదువులు చెప్పించేందుకు తల తాకట్టుపెట్టి వేలాది రూపాయల డబ్బు వెచ్చిస్తుంటారు. విద్యార్థులు కూడా ఇల్లు, ఒల్లు పట్టించుకోకుండా తపస్సు మాదిరి ఆ రెండేళ్లు అహర్నిశలు కష్టపడి శక్తికి మించిన శ్రమ చేస్తారు. ఈ చదువుల కోసం ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న విద్యార్థులు ఎందరో ఉన్నారు. ఇంటర్మీడియేట్ బోర్డు ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ఇంటర్మీడియేట్ మొదటిసంవత్సరం అడ్మిషన్లకోసం ఈ నెల 12న ఇంటర్‌బోర్డు షెడ్యూల్ జారీ చేసింది. పదిహేను నుంచి అడ్మిషన్లు ప్రారంభించుకోవడానికి అనుమతించింది. జూన్ 30వరకు అడ్మిషన్లు కొనసాగుతాయని షెడ్యూల్డ్‌లో ఇంటర్‌బోర్డు స్పష్టం చేసింది. కానీ మే నెలాఖరువరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు వేసవి సెలవులు కొనసాగుతాయి. దీంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు జరగడం లేదు. కానీ ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో గత పదిహేనో తేదీ నుండే అడ్మిషన్ల జోరు అందుకున్నది. ఇలాంటి చర్యలు ప్రైవేట్ విద్యను ప్రోత్సహించే విధంగా ఉన్నాయనే విమర్శలను తోసిపుచ్చలేం. ఇక ఫీజుల విషయంలో నియంత్రణే లేదని చెప్పొచ్చు. చట్టాలు లేవనికాదు. ఉన్న చట్టాలను అమలు చేయకపోవడం దురదృష్టకరం. అధిక ఫీజుల విషయంలో 1983లోనే చర్యలు తీసుకోవాలని పావులు కదపడం ఆరంభించారు. అప్పట్లోనే కొన్ని నిబంధనలను విధించారు. క్యాపిటేషన్ పేరుతో వసూలు చేస్తున్న కొన్ని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవడం ఆరంభించారు. ఆ కార్యక్రమం త్రికరణశుద్ధిగా జరగలేదు. ఆ తర్వాత 1994లో ఏకంగా ఒక జీవో జారీ చేసింది. నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించే ప్రైవేట్ యాజమాన్యాలపై ఉక్కుపాదం తప్పదన్నట్లుగా హెచ్చరికలు జారీచేశారు. అవన్నీ ఉత్తరకుమార ప్రగల్భాలని తేలిపోయింది. ఆ తర్వాత రాజశేఖర్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎనిమిది మంది సభ్యులతో కమిటీ వేశారు. ఆ కమిటీ సమగ్ర అధ్యయనం తర్వాత ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఆయా స్కూళ్లు కల్పిస్తున్న సౌకర్యాల ప్రకారం ఎ,బి,సి, అంటూ మూడు కేటగిరిలుగా పాఠశాలలను విభజించారు. దీని ప్రకారం ఏయే స్కూళ్లు ఎంతెంత ఫీజు వసూలు చేయాలో సూచిస్తూ నివేదికలో పేర్కొన్నారు. కానీ అవి కూడా అమలుకు నోచుకోలేదు. ఆ తర్వాత కూడా ఎన్నో మార్పులు చేర్పులు చేస్తున్నా అవేమీ పట్టించుకున్న దాఖలాలు కన్పించలేదు. మంత్రులు మాట్లాడు తూనే ఉన్నారు. హెచ్చరికలు చేస్తూనేఉన్నారు. అధిక ఫీజుల వసూళ్లు ఏ మాత్రం ఆగడంలేదు. వారు ఎందుకు అలా మాట్లాడుతున్నారో తమకు తెలుసు, వారికీ తెలుసు అన్నట్లుగా కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయి. అందుకు తగ్గట్టుగానే ఏ ఒక సంస్థ నిర్దిష్టమైన, పటిష్టమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కొత్త చట్టాలు తీసుకువస్తాం, కఠిన చర్యలు తీసుకుంటాం అనే హెచ్చరికలు భయపడే రోజులుపోయాయి. ఒకవేళ కొత్త చట్టాలు తెచ్చినా, వాటి నుంచి ఎలా తప్పించుకోవాలో తెలుసుకోలేని అమాయకులుకారు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు చట్టంలోని లొసుగులను వాడుకునేందుకు మార్గాలను అన్వేషించక మానరు. వారికి మార్గాలు చూపించేవారు కొందరు ప్రభుత్వంలోనే ఉంటారు. ఇప్పుడు కావాల్సింది కమిటీలు, చట్టాలు, హెచ్చరికలు, ప్రకటనలు కాదు. నిబంధనలకు వ్యతిరేకంగా ఫీజులు ఏయే ప్రైవేట్ యాజమాన్యాలు వసూలు చేస్తున్నాయో తెలియంది కాదు. తెలుసుకోవడం కూడా పెద్దకష్టం కాదు. అలాంటి వారిపై త్రికరణశుద్ధిగా చర్యలు తీసుకోగలిగితే ఈ విద్యావ్యాపారానికి కొంతవరకైనా ఫుల్‌స్టాఫ్ పెట్టించగలరు.

> యుద్ధకాలంలోనైనా, శాంతి సమయంలోనైనా ప్రభుత్వ ఆశయం ఒక్కటే కావాలి.



విలియం హెన్రీ హ్యారిసన్

> మారణాయుధాలు మనల్ని నాశనం చేయకముందే మనం వాటిని నాశనం చేయడం మంచిది.



జాన్ కెనడీ

## ప్రజావాక్కు



### చర్చల సంస్కృతిని పునఃప్రతిష్ఠించాలి

పలు వివాదాల నడుమ ఒక చారిత్రక ఘట్టం పూర్తయింది. పార్లమెంట్ నూతన భవనాన్ని ప్రధాని ఉత్సవ వాతావరణంలోఆవిష్కరించారు. రానురానూ పార్లమెంట్‌లో ఆరోగ్యకరమైన చర్చల మాట అటుంచి అసలు చర్చలే తగ్గిపోతున్నాయి. తొలి సభకు నేడు నడుస్తున్న 17వలోక్‌సభకు చర్చాకాలం సగానికి కన్నా తక్కువ రోజులకు పడిపోయింది. బహుశా ప్రస్తుత సభ కనిష్టకాలం చర్చలుజరిగిన సభగా గుర్తింపునకు నోచుకోవచ్చు. ముఖ్య మైన ఆర్థిక బిల్లులు, ప్రాముఖ్యత కలిగినవి కూడా నిమిషాల్లో పాస్‌అవుతున్నాయి. అధికార ప్రతిపక్షాలు తమ మాటే నెగ్గాలన్నధోరణికి కట్టుబడి, పట్టువిడుపులు ప్రదర్శించడంలేదు. సెషన్స్ తుడిచిపెట్టుకుపోవడం మామూలైంది. లోతుగా పరిశీలించాల్సిన బిల్లుల్ని స్టాండింగ్ కమిటీలకు పంపే ఆచారం దూరమవుతుంది. వైరిపక్షాలు భిన్నకోణంలో ఒక సమస్యను పరిష్కారాన్ని చూసి చివరకు ఒక ఉత్తమమైన నిర్ణయానికి రావడం చర్చల ముఖ్య ఉద్దేశ్యం.

–డా.డి.వి.జి.శంకరావు, పార్వతీపురం

### సమస్యను పరిష్కరించండి

రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కుర్చీ వివాదం చర్చనీయాంశంగా మారింది. ఈ అంశం రోజురోజుకు ముదిరి కొలిక్కి రాకపోవడం గమనార్హం. వీసీ నియమించిన వ్యక్తిని ఈసీ ఒప్పుకోకపోవడం, ఈసీ నియమించిన రిజిస్ట్రార్‌ను వీసీ సమ్మతించకపోవడం అధికార పెత్తనం తలపిస్తోంది. రెండేళ్లుగా ఇలా జరుగుతూ రెండు సంవత్సరాల్లో తొమ్మిది సార్లురిజిస్ట్రార్లు మారడమే దీనికి నిదర్శనం. ఆర్డర్ కాపి చూపించాలని దళితుడికి అవమానం జరిగిందని, విధులకు ఆటంకం కలిగిందని విమర్శలు చేసుకోవడం శోచనీయం. అదేవిధంగా ప్రభుత్వ హెచ్చరికలు బేఖాతరు చేసి రిజిస్ట్రార్ కార్యాలయానికి తాళం వేయడం రాజకీయమైంది.

–తలారి గణేష్, వెల్లంకి యాదాద్రిజిల్లా

### పార్లమెంటు భవనం ఎందుకు?

పార్లమెంటు భవనం అంటే ప్రజాసమస్యలు చర్చించి వాటికి పరిష్కార మార్గాలు వెతికే వేదిక. అయితే పాత పార్లమెంటు భవనంలో అలా ఎప్పుడు జరగలేదు. పార్లమెంటు సమావేశాలు జరిగినప్పుడల్లా అధికారప్రతిపక్ష పార్టీలకు చెందిన సభ్యులు అడ్డుకుంటూ, కొట్టుకుంటూ దాన్నో రణరంగంగా మారుస్తుంటే వారిసమావేశాల ఉద్దేశ్యం ఏ ఒక్కసారి నెరవేరేదికాదు. ముందుముందు సమావేశాలు ఎలా జరుగుతాయో .

–మిథునం, హైదరాబాద్

### పునర్విభజన చట్టంలో లొసుగులు

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఉన్న లొసుగుల కారణంగా సమస్యలునానాటికీ జఠిలమవుతూనే ఉన్నాయి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 371ప్రకారం పార్లమెంట్ ఆమోదించిన ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం ఈ యేడాది జూన్2తో తొమ్మిదేళ్లపూర్తయి, పదోసంవత్సరంలోకి అడుగు పెడుతోంది. విభజన ప్రక్రియపూర్తయి పదేళ్లు కావస్తున్నా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు హక్కుల భంగం, ఆర్థిక నష్టమే మిగిలింది. గతంలో కొన్ని సందర్భాల్లో రెండు రాష్ట్రాలు సఖ్యతతో ముందడుగు వేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం సహకరించని కారణంగా చట్టంలోని అనేక అంశాలు అపరిష్కృతంగానే మిగిలాయి. ఈ చట్టంలో అత్యంత కీలకమైన 9వ,10వ షెడ్యూల్ లో పేర్కొన్న సంస్థలు ఇంకా యుద్ధవాతావరణంలోనే కొనసాగుతున్నాయి. కొన్ని సంస్థల్లో ఉద్యోగులు, చరాస్తుల విభజన జరిగినప్పటికీ ఆర్థిక లావాదేవీల లెక్క తేలలేదు.

–సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### బెట్టింగ్ మత్తులో యువత

క్రికెట్ క్రీడలో అసామాన్యమయిన క్రీడాకారులను గుర్తించి దేశానికి అందించడమే కాకుండా వారిలోని నైపుణ్యానికి పదును పెట్టి వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచిందని చెప్పడంలో అతిశయోక్తిలేదు. అయితే ఇది నాణానికి ఒకవైపు మాత్రమే. ఫ్రాంచైజీల తరపున ఆడుతున్న కొంతమంది ఆటగాళ్లు కొన్ని సందర్భాల్లో గెలుపుకోసం ఆరాటంలో ఒకరిపై ఒకరు రాగద్వేషాలను ప్రదర్శిస్తూ తమమధ్య దూరాన్ని పెంచుకుంటున్నారు. దేశం కోసం కలిసికట్టుగా ఆడే అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఈ పరిస్థితి కొనసాగితే చాలా ప్రమాదం. అంతేకాకుండా మితిమీరిన క్రికెట్ ఆడడం వలన క్రీడాకారులు ఫిట్నెస్ కోల్పోయే ప్రమాదం లేకపోలేదు. బెట్టింగ్ మత్తులో పడుతున్న యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు.

–రత్నాల ప్రకాశరావు, విశాఖపట్నం

### ప్రభుత్వం ఆదుకోవాలి

దేశంలో సినిమా వ్యాపార వాణిజ్య సముదాయాలు మూతపడకుండా ప్రభుత్వం ఆదుకోవాలి. గత మూడు సంవత్సరాలుగా సినిమా పరిశ్రమ నష్టాలకు గురవుతుంది. సినిమా థియేటర్లకు ప్రేక్షకుల కరవుకావడం వల్ల థియేటర్‌లు మూతపడుతున్నాయి. ఈ మధ్య హైదరాబాద్‌లో పివిఆర్ సినిమా వాణిజ్య సముదాయం మూతపడింది. అలాగే మరికొన్ని మూతపడే అవకాశం ఉంది. టిక్కెట్ రేట్‌లు పెరగడం, ఒటిటిలలో త్వరగా రిలీజ్ కావడం కరోనా కారణంగా ఈ పరిస్థితి వస్తుంది.

–డి.చాంద్‌బాషా, కర్నూలు

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# మారుతున్న రాజకీయ సమీకరణాలు

*తెలంగాణ శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలను ప్రభావితం చేసే అవకాశం కూడా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో మరొకసారి గెలిచి దేశ రాజకీయాలలో ప్రభావంతమైన పార్టీగా ఎదగాలని బిఆర్‌ఎస్ భావిస్తుంది. దక్షిణాదిలో అధికారంలో ఉన్న ఏకైక రాష్ట్రం కర్ణాటకను కోల్పోయిన బిజెపి తెలంగాణలో గెలిచి దక్షిణాదిలో విస్తరించాలని భావిస్తుంటే తెలంగాణలో రాష్ట్ర శాసనసభ ఎన్నికలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో గెలిచిన పార్టీకి దేశంలో రాజకీయంగా సానుకూలత ఏర్పడుతుందనటంలో సందేహం లేదు.*



డాక్టర్ తిరునాహరి శేషు

మరొక ఐదు నెలల్లో తెలంగాణ రాష్ట్ర శాసనసభకు మూడోసారి జరగబోతున్న ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. గత రెండు ఎన్నికల్లో కాంగ్రెస్‌పై సునాయాసంగా విజయం సాధించి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ఈసారి జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ బిజెపి నుండి బలమైన రాజకీయ సవాల్‌నీ ఎదుర్కొనే వాతావరణం కనిపిస్తుంది. 2018 ముందస్తు శాసనసభ ఎన్నికలలో 88 శాసనసభ స్థానాలలో గెలిచి తిరుగులేని విజయాన్ని సాధించిన బి.ఆర్.ఎస్‌కి ఈసారి జరగబోయే శాసనసభ ఎన్నికలలో ఆస్థాయి విజయం దక్కే అవకాశాలు లేవనే మాట ఆ పార్టీ నాయకుల నుండే వెలువడడం విశేషం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయి 9 వసంతాలు పూర్తి చేసుకొని 10 వసంతంలోకి అడుగుపెడుతున్న వేళ ఈ తొమ్మిది సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని బిఆర్ఎస్ నమ్మకంతో ఉంటే ప్రభుత్వ ప్రజావ్యతిరేకత విధానాలే బిఆర్ఎస్‌ని ఓడించి అధికారాన్ని కట్టబెడతాయని కాంగ్రెస్, బిజెపిలు భావిస్తున్నాయి. కర్ణాటక శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం తెలంగాణ రాష్ట్రంలోని రాజకీయాన్ని ఒక్కసారిగా మార్చివేసిందనే చెప్పాలి. గత రెండు శాసనసభ ఎన్నికలలో అధికారం కోసం ముఖాముఖి తలపడిన బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో బిజెపి నాలుగు లోక్‌సభస్థానాలు గెలవడం తన ఓటు బ్యాంకుని గణనీయంగా పెంచుకోవడం, జిహెచ్ఎంసి కార్పొరేషన్ ఎన్నికలలో అనుకూల ఫలితాలు దుబ్బాక హుజురాబాద్ శాసనసభ ఉప ఎన్నికలలో గెలుపుతో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి కూడా మూడోపక్షంగా తెరమీదకు వచ్చి బిఆర్ఎస్‌ని బలంగా ఢీకొడుతున్న తరుణంలో కర్ణాటక ఎన్నికల ఫలితాలు నిస్తేజంగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పోయటమే కాదు క్షేత్రస్థాయిలో బిఆర్ఎస్‌ని ఎదుర్కోవడానికి సానుకూలమైన వాతావరణాన్ని సృష్టించింది. అంతేకాకుండా వివిధ జిల్లాల్లో వ్యక్తిగత ప్రతిష్ట కలిగి గెలుపోటములను ప్రభావితం చేసే నాయకులు ముఖ్యంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జుపల్లి కృష్ణారావు లాంటి ముఖ్యమైన నేతలు బిజెపిని కాదని కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకోవడం కాంగ్రెస్ అధిష్టానం ముఖ్యంగా రాహుల్‌గాంధీ ప్రియాంక గాంధీ తెలంగాణ రాష్ట్ర రాజకీయాలను స్వయంగా పర్యవేక్షించడం కాంగ్రెస్‌కి రోజురోజుకి బలం పెరగడమేకాదు ప్రజలలో కూడా తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌పై అనుకూలత పెరిగింది. కర్ణాటక ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయ సానుకూలత కాంగ్రెస్ వైపుకి మళ్లుతున్న ఛాయలు కనపడుతున్నాయి. కాంగ్రెస్ ఓటు బ్యాంకు దరిదాపు 35 శాతానికి పెరిగినట్టుగా కనపడుతుంది. కాంగ్రెస్ మరొక మూడు నాలుగు శాతం ఓటు బ్యాంకుని పెంచుకోగలిగితే గెలుపుపై కాంగ్రెస్‌కి ఆశలు చిగురిస్తాయి. తెలంగాణలో బలమైన పార్టీగా ఎదిగి 2023 శాసనసభ ఎన్నికలలో గెలవాలనే బిజెపి ఆశలను కాంగ్రెస్ దెబ్బతీయబోతుందనే చెప్పాలి. బెంగాల్ తరహాలోనే ఇతరపార్టీలలోని బలమైన నాయకులను పార్టీలోకి చేర్చుకొని





బలపడాలనే వ్యూహాన్ని బిజెపి సమర్థవంతంగా అమలు చేయలేకపోగా కొత్తగా పార్టీలోకి చేరిన వాళ్లని ఎలా కాపాడుకోవాలనే ఆత్మరక్షణలో భారతీయ జనతాపార్టీ పడిపోయింది. ఇక్కడేకాంగ్రెస్ తన రాజకీయ వ్యూహానికి పదునుపెట్టింది. గతంలో కాంగ్రెస్ నుండి బిజెపిలో చేరిన బలమైన నాయకులను కాంగ్రెస్‌లోకి తిరిగి రావాలని విజ్ఞప్తి చేయడమే కాదు వారు రావడానికి సిద్ధంగా ఉన్నారనే సంకేతాలు పంపడం ద్వారా ఒక విధంగా కాంగ్రెస్, బిజెపిపై పైచేయి సాధించిందనే చెప్పాలి. బిజెపి, బిఆర్ఎస్‌లోని అసంతృప్త నేతలు తమ పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పన్నిన రాజకీయ వ్యూహం కాంగ్రెస్‌కి కలిసి వచ్చే అవకాశం లేకపోలేదు. కర్ణాటక శాసనసభ ఎన్నికలలో లింగాయత్ ఒక్కలింగలు ఓబిసిలు దళితులు మైనార్టీలు కాంగ్రెస్‌వైపు మొగ్గు చూపడం వలన కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించగలిగింది. కానీ తెలంగాణలో సామాజిక సమీకరణాలు ఏ ఒక్క రాజకీయ పార్టీకి అనుకూలంగా లేవు. గతంలో అధికార పక్షానికి అనుకూలంగా ఉన్నా ప్రస్తుతం రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదు. కొన్ని సామాజిక వర్గాల ఓట్లలో చీలికవచ్చే అవకాశం ఉండటం ముఖ్యంగా మైనార్టీల ఓట్లు ఈసారి జాతీయ ప్రయోజనాల దృష్ట్యాఎక్కువగాకాంగ్రెస్ వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. బిసిల ఓట్లను ప్రసన్నం చేసుకునే పార్టీకి విజయ అవకాశాలు మెరుగుపడే అవకాశం లేకపోలేదు. అందుకే రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు బీసీల ఓట్లపై కన్నేసి బిసి డిక్లరేషన్లను ప్రకటిస్తున్నాయి. రెడ్డి దళిత మైనార్టీ ఓట్లతోపాటు మెజారిటీ బిసి కులాల ఓట్లను పొందగలిగితే కాంగ్రెస్ తన విజయ అవకాశాలను మెరుగుపరుచుకోగలుగుతుంది. రెండు పర్యాయాలు ఒకే ప్రభుత్వం అధికారంలో ఉండటం వలన సహజంగా ప్రభుత్వంపై ఏర్పడే ప్రభుత్వ ప్రజావ్యతిరేకతను ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం ఎదుర్కోవాల్సి రావటమే కాదు గతంతో పోలిస్తే ప్రతిపక్షాలు బలం కూడా పెరిగింది. కాబట్టి మూడోసారి గెలిచి అధికారంలోకి రావడం అధికార పక్షానికి అంత తేలికైన విషయం కాదు. ధరలు పెరగడం నిరుద్యోగం, దళిత బంధు లాంటి పథకంలో అవినీతి డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు, నిరుద్యోగ భృతి విషయంలో ప్రభుత్వం మాట తప్పటం రైతులకు గిట్టుబాటు ధర దొరకకపోవడం కల్లాల్లో పండిన వడ్లను సకాలంలో కొనే నాథుడు లేకపోవడం పరీక్షా పత్రాల లీకు అవినీతి లిక్కర్ కుంభకోణంలో ఆరోపణలు, ధరణి సమస్యలు ఎమ్మెల్యేలపై వస్తున్న అవినీతి ఆరోపణలు ప్రభుత్వ విజయవకాశాలను దెబ్బతీసే అవకాశం లేకపోలేదు. ప్రజలలో అసంతృప్తిని కనిపెట్టిన ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు మొదలుపెట్టింది. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం గ్రామపంచాయతీలకు పెండింగ్ నిధులను విడుదల చేయడం కులవృత్తిదారులకు లక్ష రూపాయలు లాంటి పథకాలు తీసుకొచ్చి వివిధ వర్గాలను సంతృప్తిపరచాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. కానీ ఈ ప్రయత్నాలు ఎంతవరకు సఫలీకృతం అవుతాయి అనేది ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే. తెలంగాణ శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలను ప్రభావితం చేసే అవకాశం కూడా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో మరొకసారి గెలిచి దేశ రాజకీయాలలో ప్రభావంతమైన పార్టీగా ఎదగాలని బిఆర్ఎస్ భావిస్తుంది. దక్షిణాదిలో అధికారంలో ఉన్న ఏకైక రాష్ట్రం కర్ణాటకను కోల్పోయిన బిజెపి తెలంగాణలో గెలిచి దక్షిణాదిలో విస్తరించాలని భావిస్తుంటే తెలంగాణలో రాష్ట్ర శాసనసభ ఎన్నికలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో గెలిచిన పార్టీకి దేశంలో రాజకీయంగా సానుకూలత ఏర్పడుతుందనటంలో సందేహం లేదు. ●

# ఎన్నికలంటే ఉచితాలు ప్రకటించడమేనా?

రావుశ్రీ

గత దశాబ్దకాలంగా పార్లమెంటు, శాసనసభల ఎన్నికలంటే జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు కేవలం ఉచితాలు, సంక్షేమ పథకాలతోనే ఎన్నికల్లో నిలబడటం, అధికారాన్ని కైవసం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇదేనా స్వాతంత్ర్య సమర యోధులు, రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన స్వయం ప్రతిపత్తి కలిగిన దేశంగా, ప్రతీ ఒక్కరూ ఆత్మాభిమానంతో తలెత్తుకుని నిలబడే భారతదేశమా అని మేధోమథనం చేసే పరిస్థితి నెలకొంది. దేశంలో పేదరికం నిర్మూలనకు, మహిళా అభ్యున్నతికి సంక్షేమ పథకాలు అమలు చేయడం మంచిదే కానీ కేవలం అధికారం చేపట్టడానికి అపరిమితమైన ఉచితాలు సంక్షేమ పథకాల పేరుతో కేంద్రంతోపాటు దాదాపు అన్ని రాష్ట్రాలు పీకల్లోతు అప్పులో కూరుకుపోతున్నాయి. ఒక పార్టీకి మించి మరొకటి ఇబ్బడిముబ్బడిగా ఉచితాలు తమ తమ రాజకీయ మేనిఫెస్టోలో పొందుపరుస్తూ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తూ గద్దెనెక్కుతున్నారు. ఈ రకమైన పాలన ఆత్మనిర్భర్ భారత్‌కు ఊతం ఇస్తుందా అనే ఆలోచన చేయాలి. దేశ ప్రజలు తమ కాళ్లపై తాము స్వతంత్రంగా బతికే పరిస్థితి కల్పించడానికి ముఖ్యంగా విద్య, వైద్యం అదించేందుకు పార్టీలు తమ మేనిఫెస్టోను సిద్ధం చేసుకోవాలి. నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలి. కనీస అవసరాలైన కూడు, గూడు, నివాసం అందించే దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. అధిక ధరలకు కళ్లెం వేయాలి. అధిక ధరల కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన ఉపాధి లేక పెరిగిన ధరలకు కొనుగోలు చేయలేక సామాన్య, బడుగు వర్గాల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బీదాబిక్కి జనం పెరిగిన తట్టుకోలేక కొన్నిసార్లు పస్తులుండాల్సి వస్తుంది. పర్యావరణ పరిరక్షణకై పాటుపడాలి. పెరుగుతున్న కాలుష్యాలను అరికట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. కాలుష్యాల వల్ల నగరాలను వదిలేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కనుక ముందుగా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే విధంగా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి. అవినీతిరహిత దేశంగా భారత్‌ను నిర్మించాలి. అవినీతి అధికారులపై చర్యలు చేపట్టాలి. అవినీతిని దేశం నుంచి పారద్రోలేందుకు అవసరమైన అన్ని



చట్టాలు చేయాలి. కేవలం చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే సరిపోదు అవి అమలు అయ్యేవిధంగా చర్యలుచేపట్టాలి. రైతులకు వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు కృషి చేయాలి. ముఖ్యంగా పారిశ్రామిక రంగాలు అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలి. ఉత్పత్తి పెంచుట ద్వారానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని గ్రహించాలి. ఎగుమతులు పెరగడం ద్వారా విదేశీ మారకద్రవ్యనిల్వలు పెరుగుతాయి అనిగ్రహించాలి. రెన్యువబుల్ ఎనర్జీవాడకం పెంచాలి. తద్వారా పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ జరుగుతుందని, వాటికి ప్రాధాన్యత ఇవ్వాలి. ముఖ్యంగా 2024లో త్వరలో జరిగే వివిధ రాష్ట్రాల శాసనసభల ఎన్నికల సందర్భంగా దేశంలో పెరుగుతున్న నిరుద్యోగ నిర్మూలనకు, అధిక ధరలు తగ్గించే మార్గాలు ప్రధాన అజెండాగా వివిధ రాజకీయ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించుకోవాలి. భవిష్యత్తులో 500 ట్రిలియన్ డాలర్ల అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, అభివృద్ధి చెందిన దేశంగా భారత్ నిలబడాలంటే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి కృషి చేయాలి. కుల, మత ప్రాంతీయ భాషా లింగ ఆధారంగా ప్రజల మధ్యచిచ్చుపెట్టే సంస్కృతికి స్వస్తిపలకాలి. దేశవ్యాప్తంగా ప్రజల వాస్తవపరిస్థితిని మార్చేవిధంగా ప్రణాళికలు ప్రకటించాలి. పేదరికం, అవిద్య, అనారోగ్యం, అవినీతి వంటి రుగ్మతలపై ఎన్నికల సమర శంఖారావం పూరించాలి. చరిత్ర పాఠాలను తొలగించుట ద్వారా, పేర్లుమార్పు చేయడం ద్వారా దేశ భవిష్యత్తు మారదు అని గ్రహించాలి. ప్రభుత్వరంగ సంస్థలను పరిశ్రమలను కార్పొరేట్లకు ధారాదత్తం చేయడం మానుకోవాలి. లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం మానుకోవాలి. ఈ 21వ శతాబ్దంలో ఆధునీకరణ సమాజంలో మనదేశ ప్రజలు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకుని ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే వారిగా తీర్చిదిద్దాలి. మూఢనమ్మకాలు, అశాస్త్రీయ ఆలోచనలవైపు పయనించేటట్లు చేయరాదు. ముఖ్యంగా యువత, ఓటర్ల విజ్ఞతతో రాబోయే ఎన్నికల్లో తమ భవిష్యత్‌కు భరోసా కల్పించే పార్టీలకు అండగా నిలవాలి. తాత్కాలిక ఉపశమనాలు, ఉద్రేకాలకు లోనుకాకుండా, తమ భవిష్యత్‌ను తీర్చిదిద్దే వారిని అక్కున చేర్చుకోవాలి. దేశ సంపద కొంతమంది పెట్టుబడిదారుల చేతిలో పెట్టే సంస్కృతికి స్వస్తి చెప్పే పార్టీలవైపు చూడాలి. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక కర్షక లోకానికి యువత, మహిళల అభ్యున్నతికి పాటుపడే రాజకీయ పార్టీలవైపు ఓటర్ల దృష్టి సారించి వారి భవిష్యత్తు కోసం పయనించాలి. ●

# దశాబ్ది తెలంగాణ సంబురాలు

మిద్దె సురేష్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకుని జూన్ 2న దశాబ్దిలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అవతరణ దినోత్సవం సంబురాలు 21 రోజుల పాటు రోజుకు ఒక ప్రత్యేకతతో కార్యక్రమాలు చేయనుంది రాష్ట్ర ప్రభుత్వం. దశాబ్ది ఉత్సవాల నిర్వహణకు 105 కోట్లు కేటాయించి ఆ ఉత్సవ వేడుకలలో అందరిని భాగస్వామ్యం చేయాలని నిర్ణయించింది. తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయం ఉట్టిపడేలా సంబురాలు ఘనంగా నిర్వహించాలని ప్రణాళిక తయారు చేసింది. ఆనాడు తెలంగాణ ప్రాంతం ఆంధ్ర పాలనలో రాజకీయ, ఆర్థిక, సామాజికంగా వెనుకబడింది. ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి ప్రత్యేక రాష్ట్రం ద్వారానే సాధ్యం అవుతుందని భావించి తెలంగాణ ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో ముందుకు వెళ్లి, పోరాట అమరులత్యాగ ఫలితంగా రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యమ ఆశయాలను అమలు చేస్తూ వ్యవసాయానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, అతి తక్కువ కాలంలో నిర్మించిన భారీ ప్రాజెక్టు కాళేశ్వరం ద్వారా ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తున్న ఘనత కెసిఆర్‌ది. మిషన్ కాకతీయతో ప్రతిచెరువు, కుంట పునర్ నిర్మాణం చేసి నిండు జలకళల కనబడుతూ ఒకప్పుడు నెర్రలు వారిన భూమిని నేడు కృష్ణా, గోదావరి జలాలతో తడుపుతున్నారు. రైతులు యేడాదికి రెండు పంటలు పండిస్తూ రాజులా జీవిస్తున్నారు. రైతులకు ఉచిత 24 గంటల కరెంట్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ప్రతి గింజ రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. రైతులకు ఉచిత ఎరువులు వ్యవసాయ సామాగ్రిలకు రాయితీలు కల్పిస్తుంది. రైతులు పండించిన పంట దాచుకోవడానికి గోదాములు, గిడ్డంగులు, రైతులు సమావేశాలు నిర్వహించుకోవడానికి రైతు వేదికలు ఏర్పాటు చేసింది. రైతుబంధు, రైతు బీమాతో రైతుకు అండగా నిలబడుతుంది తెలంగాణ సర్కారు. రైతును రాజు చేయాలనే లక్ష్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు క్షేమం గురించి ఆలోచిస్తూ రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను తీసుకువచ్చినప్పుడు రైతులకు మద్దతుగా నిలబడి కేంద్రంతో పోరాడాడు కెసిఆర్. గత పాలనలో రైతుల ఆత్మహత్యలు ఎటు చూసినా బీటలు వారిన నేలతో ఎడారిలా కనబడేది. అప్పటి గొర్లకాపరులు మేపు కోసం పక్క రాష్ట్రాలకు తీసుకువెళ్లిన చరిత్ర ఉంది. అటువంటి పరిస్థితుల నుండి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలో ఇతర రాష్ట్రాల కూలీలు తెలంగాణకు ఉపాధికై వలస వస్తున్నారు. ఒక్కప్పటి కరవుజిల్లా పాలమూరు నేడు పచ్చని మాగనితో కళకళలాడుతున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఇంటికి చుట్టాలు వస్తున్నారు అంటే భయమేసేది.




ఎందుకంటే తాగడానికి నీరు కరవు మైళ్లదూరం నడుచుకుంటు మహిళలు తెచ్చుకునేవారు. ఆ రోజులుపోయి నేడు ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిది. మన పరిపాలన మనకే అని మన ప్రాంత నిధులు సంక్షేమ పథకాల రూపంలో ప్రతిఒక్కరికి చేరాలని భావించి కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నేడు అన్ని కులాల వారికి చేయూత అందిస్తూ కుల వృత్తులను ప్రోత్సహిస్తూ ఛైర్మన్‌లను నియమించి, వివిధ కులాల వారికి కార్పొరేషన్, ఫెడరేషన్‌ల ద్వారా రుణాలు మంజూరు చేస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నారు కెసిఆర్. వివిధ మతాల వారిని ఆదరిస్తూ క్రిస్మస్, రంజాన్, బతుకమ్మలకు దుస్తులు పంపిణీ చేస్తూ బోనాలకు నిధులు మంజూరు చేస్తూ అన్ని మతాలను భిన్నత్వంలో ఏకత్వంగా సర్వమతాలను సమానంగా పరిపాలిస్తున్నారు. అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి సోదరభావంతో తెలంగాణలో జీవిస్తున్నారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రమైన పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారు. అంటే పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్ ముఖ్యచొరవ అని చెప్పవచ్చు. పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక లాభం చేకూరుతుంది. స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి. తెలంగాణ ప్రాంతంలో వాతావరణ, విస్తీర్ణ పరంగా అనుకూలంగా శాంతియుత వాతావరణం ఉంది. కంపెనీ ఏర్పాటుకు కావాల్సిన పూర్తి అనుమతులను నిర్ణీత సమయంలో ఇస్తుంది తెలంగాణ ప్రభుత్వం. నియామకాల విషయంలో ప్రభుత్వం యుత ఆదర్శంగా జీవించాలంటే చిన్ననాటి నుండే విద్యాబుద్ధులు తప్పనిసరి అనిభావించి గురుకులాలు, మండల్ పాఠశాలలు, ప్రభుత్వబడులలో సకలవసతులు కల్పించి వారికి కార్పొరేట్ బడులకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తుంది తెలంగాణ సర్కార్. శిథిల వ్యవస్థలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, డిగ్రీలను పునర్‌నిర్మాణం చేసింది. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఉన్నత చదువును అందిస్తుంది. ఆంధ్రపాలనలో అభివృద్ధికి నోచుకోని యూనివర్సిటీలను బలోపేతం చేసి నూతన హంగులతో తీర్చిదిద్దింది రాష్ట్ర ప్రభుత్వం. ఇతర చదువుల కోసం బయటి దేశాలకు వెళ్లే వారికి ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్‌ల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తుంది. తెలంగాణ ప్రాంత ఇంజినీరింగ్ విద్యార్థులకు టీహబ్ ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కూడా యువత ఆర్థికంగా ఎదిగినప్పుడే వారి కుటుంబాలు బాగుంటాయనిభావించి ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేస్తుంది. కెసిఆర్ పాలనలో సకల జీవరాసులు మనుగడ సాగిస్తున్నాయి. ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయం హరితహారం దీంతో అటవీ ఉత్పత్తులు పెరగడంతోపాటు వాతావరణ సమతుల్యత ఏర్పడింది. సరైన సమయంలో వర్షాలు రావడంతో భూగర్భజలాలు కూడా పెరిగాయి. నేడు గ్రామాలన్నీ సర్వసుందరంగా తీర్చిదిద్ది తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత కెసిఆర్‌ది. మహిళలు రాజకీయ, ఆర్థిక, సామాజికంగా అభివృద్ధి చెందాలని వారికి అనేక సంక్షేమపథకాలు అమలు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్స్ కల్పిస్తుంది. స్థానికసంస్థల ఎన్నికలలో యాభైశాతం రిజర్వేషన్ అమలు చేస్తుంది. మహిళల రక్షణ కోసం షీటీమ్స్‌ను ఏర్పాటు చేసింది. తెలంగాణ ప్రభుత్వం పుట్టిన బిడ్డదగ్గర నుండి వృద్ధులవరకు ఏదోఒకసంక్షేమ పథకం అందుతుంది. బిఆర్‌ఎస్ సంక్షేమం అందని ఇల్లు లేదు, అభివృద్ధిఫలాలు పొందని ఊరులేదంటే అతిశయోక్తికాదు. తెలంగాణ అమరులఆశయాలకై కెసిఆర్ ముందుకు అడుగులువేస్తున్నారు. ●

# రెజ్లర్లకు న్యాయంచేయాలని రాష్ట్రపతిని కలుస్తాం

## సంయుక్తకిసాన్‌మోర్చా సమితి నేత రాకేష్ తికాయత్



**న్యూఢిల్లీ, జూన్ 1:** దేశరాజధానిలో నిరసనలు తెలుపుతున్న రెజ్లర్లకు సంయుక్తకిసాన్‌మోర్చా, ఖాప్ పంచాయిత్ నేతలు సంపూర్ణ మద్దతునుప్రకటించారు. రెజ్లర్లు తమ పతకాలను గంగలో కలిపి వేసే నిర్ణయానికి పోవద్దని, రాజీకీయ పద్ధతిలోనే తాము రెజ్లర్లకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు రైతు నాయకుడు రాకేష్ తికాయత్ వెల్లడించారు. అవసరం అయితే తాము భారత రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం అందచేస్తామని, రాష్ట్రపతి జోక్యం కోరతామని చెప్పారు. ఢిల్లీ సరిహద్దుల్లోనిముజఫర్‌నగర్‌లో జరిగిన మెగా సమావేశంలో ఆయన సభికుల నుద్దేశించి ప్రసంగించారు. మరోవక్క ఢిల్లీ పోలీసులు రైతుసంఘాల నేతలు ఢిల్లీలోని రెజ్లర్ల నిరసనల వద్దకు వస్తున్నారన్న సమాచారంతో ఢిల్లీ నలుమూలలా ఉన్న సరిహద్దులవద్ద ఆంక్షలు విధించారు. సమగ్ర తనిఖీలతోనే వాహనాలను పంపిస్తున్నారు. ఇదిలా ఉంటే ఎన్ని అడ్డంకులు ఎదురైనాసరే రెజ్లర్ల న్యాయమైన డిమాండ్ పరిష్కరించేంతవరకూ తాము వారిని వెన్నంటే ఉంటామని పేర్కొన్నారు. గంగలో నిమజ్జనం కంటే వాటిని వేలం వేయాలని అలాచేస్తే మొత్తంప్రపంచం వేలం లోకి రాకుండా వారిని నిలు వరించి మద్దతిస్తుందని తెలిపారు. మీరు రెజ్లర్లకు ఎందుకు మద్దతి స్తున్నారన్న అంశంపై మాట్లాడుతూ రెజ్లర్ల న్యాయమైన డిమాండ్లను, బీహార్‌లో లాలూ యాదవ్ కుటుంబాన్ని ముక్కలు చేసారని, ములాయంసింగ్ యాదవ్‌కుటుంబం లోను చిచ్చు రేపారని, ఇపుడు రాజస్థాన్‌లోకూడా కొనసాగిస్తు న్నారని రైతు నేతలు వెల్లడించారు. రెజ్లర్ల నిరసనపై ఢిల్లీపోలీసులు ఉక్కుపాదం మోపి అణిచి వేత చర్యలపై రెజ్లర్లు తీవ్ర నిరసన తెలు పుతూ తమ పతకాలను గంగలో కలిపివేస్తా మంటూ హరిద్వార్‌కు బయలుదేరారు. తికాయత్ జోక్యంతోనే వారంతా ఆగిపోయారు. జనవరి నుంచి రెజ్లర్లు యుద్ధంతరహాలో ఆందో ళన చేస్తున్నా బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్‌పై ఇప్పటికీ చర్యలు తీసుకోలేదని అన్నారు. ఏడుగురు అథ్లెట్లను లైంగికంగా వేధించారని, వారిలో ఒక మైనర్‌కూడా ఉందని వారు ఆరోపిస్తున్నారు. బిజెపి ఎంపి కూడా అయిన బ్రిజ్‌భూషణ్ తనపై నమోదుచేసిన ఆరోపణలు రుజువైతే ఎలాంటి శిక్షకైనా తాను సిద్ధమేనని పేర్కొంటున్నారు. ఏ ఒక్క ఆరోపణ రుజువు చేసినా నేనే ఉరి వేసుకుంటానని ప్రకటించారు. ఏ ఆధారం ఉన్నా వాటిని కోర్టులోనే అందచేయండని తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. పోలీసు దర్యాప్తు ముగిసేంత వరకూ వేచి ఉండాలని, ఎలాంటి అవాంఛిత చర్యలకు పాల్పడవద్దని కేంద్రం హెచ్చరించింది. కేంద్ర క్రీడల మంత్రి అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ ఢిల్లీపోలీసు దర్యాప్తు ముగిసేంత వరకూ వేచి ఉండాలని కోరుతున్నట్లు మంత్రి తెలిపారు. ఢిల్లీపోలీసులు ఇప్పటికే సుప్రీంకోర్టుకు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారని, విచారణ పూర్తి అయ్యేంత వరకూ ఎలాంటి అనుచిత చర్యలకులోను కావద్దని, క్రీడలు, క్రీడాకారుల మనోస్థైర్యాన్ని దెబ్బతీస్తాయని చెప్పారు.



# ఇలాంటివి సాధ్యమని నేను ఊహించలేదు: రాహుల్

**వాషింగ్టన్, జూన్ 1:** రాజకీయాల్లోకి వచ్చిన రోజును తాను ఊహించలేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో భారత సంతతి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధానిపై బుధవారం రాహుల్ విమర్శలు చేసిన విషయం విదితమే. తాజాగా కాలిఫోర్నియాలోని స్టాన్‌ఫోర్డ్‌లో మాట్లాడుతూ, 'నేను రాజకీయాల్లోకి అడుగుపెట్టిన సమయంలో వేటిని ఎదుర్కోవాల్సి వస్తుందో అస్సలు ఊహించలేదు. అసలు ఇలా జరుగుతుందని అసలు అనుకోలేదు. కానీ ఆ తర్వాత దీనిని నాకు లభించిన పెద్ద అవకాశంగా భావించా. నాకు లభించిన వాటిల్లో ఇదే పెద్ద అవకాశం. రాజకీయాలంటే అలానే ఉంటాయి' అన్నారు. ఇక భారత్ జోడో యాత్రపై రాహుల్ గాంధీ మాట్లాడుతూ, 'ఈ కథ ఆరు నెలల క్రితం మొదలైంది. అప్పట్లో మేం ఇబ్బందులు పడుతున్నాం. ప్రతిపక్షాలన్నీ చిక్కుల్లో ఉన్నాయి. అధికార పక్ష ఆర్థిక ఆధిపత్యం, సంస్థాగత పెత్తనం నడుస్తున్నాయి. మా దేశంలోనే మేం ప్రజాస్వామ్య పోరాటం చేయడానికి అవస్థలు పడుతున్నాం. ఆ సమయంలో భారత్ జోడో యాత్ర చేయాలని నిర్ణయించుకున్నాం' అని పేర్కొన్నారు. స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో భారత్ నుంచి వచ్చిన విద్యార్థులతో సత్సంబంధాలు కొనసాగించాలని అనుకుంటున్నట్లు వెల్లడించారు. వారితో తాను ముచ్చటించడానికి ఇది మంచి సమయమని అభిప్రాయపడ్డారు. భారత్-చైనా సంబంధాలు అంత సులువుకాదని, కఠినంగా ఉండబోతున్నాయని రాహుల్ అభిప్రాయపడ్డారు. భారత్‌ను వెనక్కి నెట్టడం చైనాకు సాధ్యం కాదని చెప్పారు. దేవుడి కంటే తనకే ఎక్కువ తెలుసని భారత్‌లో కొంతమంది భావిస్తుంటారని, అలాంటి ఓ ప్రత్యేక మనిషిగా ప్రధాని మోదీ నిలుస్తారని రాహుల్ గాంధీ బుధవారం ఎద్దేవా చేసిన విషయం విదితమే.

# కొండచరియలు విరిగిపడి చిక్కుకుపోయిన 300 మంది యాత్రికులు

**డెహ్రాడూన్, జూన్ 1:** ఉత్తరాఖండ్‌లో పర్యటిస్తోన్న వారికి మరోసారి కొండచరియలు తీవ్ర అంతరాయం కలిగించాయి. భారీగా కొండచరియలు విరిగిపడడంతో 300 మంది ప్రయాణికులు చిక్కుకుపోయారు. వాటి వల్ల రాష్ట్రంలోని పితోరాగఢ్ జిల్లాలోని లఖన్‌పుర్ సమీపంలోని లిపులేఖ-తవఘాట్ రహదారి 100 మీటర్ల మేర కొట్టుకుపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ప్రయాణికుల రాకపోకల కోసం రెండు రోజుల తర్వాత ఈ రోడ్డును తెరిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఉత్తరాఖండ్‌లోని చార్‌ధామ్ యాత్రకు ఈసారి భారీ సంఖ్యలో భక్తులు పోటెత్తుతున్నారు. మంచుకొండల్లో ప్రయాణానికి అక్కడక్కడా వీరికి కొంత అసౌకర్యం కలుగుతున్నట్లు తెలుస్తోంది. నవంబరు రెండోవారం వరకూ ఈ యాత్ర ఉంటుంది. ఈ సమయంలో కొండచరియలు విరిగిపడడం ఆందోళనకరగంగా మారింది. ఈ క్రమంలో వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసింది. అల్మోరా, చమోలీ, చంపావత్, డెహ్రాడూన్, హరిద్వార్, గర్వాల్, నైనిటాల్, రుద్రప్రయాగ, తెహ్రీ గర్వాల్, పితోరాగఢ్, ఉద్ధమ్ సింగ్ నగర్, ఉత్తరకాశీ జిల్లాల్లో తుఫాన్, ఉరుములతో కూడిన వర్ష సూచనలు ఉన్నాయని పేర్కొంది. అలాగే యాత్రికులంతా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని పోలీసులు అడ్వైజరీ జారీచేశారు. 'అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండండి. సురక్షిత ప్రాంతాల్లోనే వాహనాలను పార్కింగ్ చేయండి. యమునోత్రి, గంగోత్రి యాత్రకు వచ్చే ప్రయాణికులు వాతావరణ సూచన తర్వాతే తమ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలి. వెంట రెయిన్ కవర్, గొడుగు, వెచ్చని వస్త్రాలు ఉంచుకోవాలి' అని అందులో పేర్కొన్నారు.

# మణిపూర్ డిజిపి బదలీ కొత్త డిజిపిగా రాజీవ్‌సింగ్

## శాంతిభద్రతలకోసం రెండు కమిటీల ఏర్పాటు

## 'వెంటనే ఆయుధాలు అప్పగించండి': అమిత్ షా వార్నింగ్

**ఇంఫాల్, జూన్ 1:** కొన్ని రోజులుగా మండిపోతున్న ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు కేంద్రం చర్యలు ప్రారంభించింది. ఇప్పటికే ఆ రాష్ట్ర పర్యటనలో ఉన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా శాంతిని నెలకొల్పేందుకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మణిపుర్‌లో చెలరేగిన ఘర్షణలను హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలోని కమిటీ విచారణ జరుపుతుందని వెల్లడించారు.ప్రస్తుత డిజిపి పి.డైన్గల్‌ను హోంశాఖకు బదిలీచేసి ఆయన స్థానంలో సిఆర్‌పిఎఫ్ ఐజిగా వ్యవహరించిన త్రిపుర ఐపిఎస్ క్యాడర్‌కు చెందిన రాజీవ్‌సింగ్‌ను కొత్త డిజిపిగా నియమించారు. ఇక్కడ ఉన్న గిరిజన తెగలకు ఎటువంటి సబంధం లేని తటస్థ వర్గానికి చెందినవారిని డిజిపిగా నియమిస్తే శాంతిభద్రతలను సత్వరమే కట్టడిచేయవచ్చన్న లక్ష్యంతోనే డిజిపిని బదిలీచేసారు. అలాగే ఈ హింసకు సంబంధించిన ఆరు కేసులను కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ దర్యాప్తు చేస్తుందని చెప్పారు. మరోపక్క మిలిటెంట్లకు తీవ్ర హెచ్చరికలు జారీచేశారు.



'దాదాపు నెలరోజులుగా మణిపుర్‌లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఘర్షణల్లో తమవారిని కోల్పోయిన కుటుంబాలకు సంతాపం తెలియచేస్తున్నాను. గత మూడు రోజులుగా నేను ఇంఫాల్, మోరె, చురాచాంద్‌పుర్ సహా పలు ప్రాంతాల్లో పర్యటించాను. రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొల్పే దిశగా స్థానిక అధికారులతో మాట్లాడాను. ఈ ఘటనలపై దర్యాప్తు జరిపేందుకు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో ఓ కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దానిపై త్వరగా ప్రకటన చేస్తాం. అలాగే మణిపుర్ గవర్నర్ నేతృత్వంలోని పిస్ కమిటీని ఏర్పాటు చేశాం. ఈ ఘటనల వెనక కుట్రలను గుర్తించేందుకు ఉన్నతస్థాయి సిబిఐ దర్యాప్తునకు ఆదేశించాం. ఈ దర్యాప్తు పూర్తి తటస్థంగా ఉంటుందని హామీ ఇస్తున్నా. అలాగే మృతుల కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రూ.10 లక్షల పరిహారాన్ని అందిస్తాయి. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు హోం శాఖకు చెందిన ఉన్నతస్థాయి అధికారులు రాష్ట్రంలో పర్యటిస్తారు' అని మంత్రి వెల్లడించారు. అలాగే ఎవరి చెంత అయినా ఆయుధాలు ఉన్నట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవని అమిత్ షా హెచ్చరించారు. నకిలీ వార్తల పట్ల అప్రమత్తంగా ఉండాలని పౌరులను అభ్యర్థిస్తున్నాను. ఆయుధాలు కలిగి ఉన్నవారు వెంటనే వాటిని పోలీసులకు అప్పగించాలి. నేటి నుంచి కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభమవుతుంది. ఈ సమయంలో ఎవరి వద్ద అయినా ఆయుధాలు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. మణిపుర్ గత కొన్ని రోజులుగా హింసాత్మకంగా మారిన విషయం విదితమే. ఎస్టీ హోదా కోసం మెయిటీలు చేసిన డిమాండ్‌కు మణిపుర్ వ్యాలీ ప్రాంతానికి చెందిన చట్టసభ్యుల నుంచి మద్దతు లభించింది. దీంతో గిరిజన ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇది ఘర్షణకు దారితీసింది. మణిపుర్ జనాభాలో 53శాతం మంది మెయిటీ వర్గానికి చెందిన వారే.

మణిపుర్ వ్యాలీలో వారి ప్రాబల్యం ఎక్కువ. బంగ్లాదేశ్, మయన్మార్ నుంచి వస్తోన్న అక్రమ వలసదారులతో తాము సమస్యలు ఎదుర్కొంటున్నామని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎస్టీ హోదా విషయంలో మెయిటీలు, గిరిజనులకు మధ్య జరిగిన ఘర్షణల్లో పదుల సంఖ్యలో మరణాలు నమోదయ్యాయి. అలాగే ఆయుధాలతో తిరుగుతున్న పదుల సంఖ్యలో మిలిటెంట్లను భద్రతా బలగాలు కాల్చిచంపినట్లు ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రకటించారు. అలాగే మణిపుర్‌ప్రజల్లో భయాందోళనలను త ఒలగించి శాంతిని నెలకొల్పేందుకు గవర్నర్ అనసూయా ఉయికీ నేతృత్వంలో మరో కమిటీని ఏర్పాటుచేస్తున్నామని చెప్పారు. ఈ కమిటీలో అన్ని రాజకీయ పార్టీలప్రతినిదులు మైతీ, కుకీ వర్గాలప్రతినిధులతోపాటు ప్రజాసంఘాల నాయకులు కూడా ఉంటారని హోంమంత్రి తెలిపారు.

# అత్తాకోడళ్ల మధ్య చిచ్చు పెడుతున్న కర్ణాటక 'గృహలక్ష్మి'



**బెంగళూరు, జూన్ 1:** గృహలక్ష్మి పథకం కింద ప్రతి ఇంటిలోని మహిళా కుటుంబ పెద్దకు నెల నెల రూ.2,000 చొప్పున ఆర్థిక సాయం అందచేసే పథకానికి కర్ణాటక ప్రభుత్వం ప్రతిపాదనలు చేసింది. అయితే ఈ పథకం చాలా ఇళ్లలో అత్తాకోడళ్ల మధ్య చిచ్చురేపుతోంది. ప్రభుత్వం అందచేసే రూ.2,000 ఎవరికి అందుతుందనేది పెద్ద సమస్యగా మారింది. మహిళా కుటుంబ పెద్దకు నెలవారి ఆర్థిక సాయం అందచేస్తామని హామి ఇచ్చిన కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో స్పష్టమైన అర్హత ప్రమాణాలు లేకపోవడం వల్ల కుటుంబాల్లో గందరగోళం మరింత పెరిగింది. ఈ విషయమై మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి లక్ష్మీ హెబ్బాల్కర్‌ను ప్రశ్నించగా ఆర్థిక సాయం ఎవరికి చెందుతుందనేది కుటుంబం తీసుకునే నిర్ణయం అని చెప్పారు. అయితే భారతీయ సంప్రదాయం మహిళా కుటుంబ పెద్దగా అత్తను పరిగణిస్తున్నందున ఆమె అర్హురాలని మంత్రి స్పష్టం చేశారు. ఒకవేళ ఆమె అంగీకరిస్తే కోడలికి ఇవ్వవచ్చిని హెబ్బాల్కర్ అన్నారు. పిడబ్ల్యుడి మంత్రి సతీశ్ జార్ఖిహోళి కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. మహిళా, శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ మంత్రి అభిప్రాయంతో ఏకీభవించారు. కుటుంబపెద్ద ఎవరు అనే విషయంలో ఏకాభిప్రాయం లేకపోతే సాయాన్ని అత్త, కోడలు సమానంగా పంచుకోవాలని మహిళా హక్కుల కార్యకర్తలు చెబుతున్నారు. ఇలా చేస్తే కుటుంబంలో సమస్యలు ఉండవని మహిళా హక్కుల కార్యకర్త సి నాగరత్న అన్నారు. ఈ విషయంలో ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం చాలా కష్టమని, అత్త, కోడలు ఇద్దరికీ ప్రభుత్వం సొమ్ము ఇవ్వాలని మరో కార్యకర్త తెలిపారు. మరో వైపు శిశు అభివృద్ధి శాఖ ఇంకా విధివిధానాలపై చర్చించనందున పథకం అమలులో నిబంధనలు షరతుల గురించి మాట్లాడటం చాలా తొందరపాటు అవుతుందని హెబ్బాల్కర్ అన్నారు. కేబినెట్ సమావేశం తర్వాత కొంత స్పష్టత వస్తుందన్నారు. ఇదిలా ఉండగా ఎన్నికల సమయంలో ప్రకటించిన గ్యారెంటీహామీలపై మేధోమధనం మొదలైంది.


# ప్రపంచదేశాల్లో 68.97కోట్లకుపెరిగిన బాధితులు

## 68.85 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, జూన్ 1:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. రోజురోజుకూ కొత్తకేసులు పెరుగుతుండటంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తం అఈవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా గురువారం నాటికి 68.97 కోట్లమందికి వైరస్‌సోకి 68.85 లక్షలమంది చనిపోయారు. మరో 38,055 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే ఉన్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.94 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.61 లక్షలమందిచనిపోయారు. మరో 5734 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.54 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.40 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.33 లక్షలమంది చనిపోయారు. మరో 6208 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.70 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోసతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.76 కోట్లకుపైగా నమోదుకాగా మరో 15.46 లక్షలమందిచనిపోయారు. మరో 15,350 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.12కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.48 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే 13.56 లక్షలమందిచనిపోయారు. మరో 9.07 లక్షలమంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9.07 లక్షలమంది ఇప్పటికీ విషమపరిస్థితుల్లో ఉన్నట్లు ఆదేశాలు పేర్కొంటున్నాయి. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,777 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,79,508 మంది పరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక 19 ద్వీపకల్ప దేశాలపరంగా చూస్తే మొత్తం 1.43 కోట్లకుపైగా బాధితులు ఉన్నట్లు తేలింది.

# డెట్‌సీలింగ్ ఎత్తివేతకు షరతులతో ఆమోదం

## రిపబ్లికన్ల మద్దతుతర్వాత సెనేట్‌కు వెళుతున్న బిల్లు





**వాషింగ్టన్, జూన్ 1:** అగ్రరాజ్యం అమెరికా ఎట్టకేలకు చెల్లింపులు బకాయి సంక్షోభం నుంచి బయటపడింది. షరతులతో కూడిన డెట్‌సీలింగ్‌ను ఎత్తివేతకు రిపబ్లికన్లు సభలో ఆమోదం తెలిపారు. ప్రతినిధుల సభ స్పీకర్ కెవిన్ మెక్‌కార్తీ డెమొక్రాట్ల తరఫున బైడెన్ ఎంపిలమధ్య కుదిరిన సయోధ్య యత్నాలు, కొన్ని కీలక అంశాలపై కోతలు ఉండాల్సిందేనన్న రిపబ్లికన్ల షరతులకు బైడెన్ సర్కారు అంగీకారానికి రావడంతో డెట్‌సీలింగ్ సడలింపులకు ఆమోదం తెలుపుతూ సెనేట్ ఆమోదంకోసం పంపించింది. తొలినుంచీ కూడా ప్రతినిధులసభలో రిపబ్లికన్లు పూర్తి అతివాదంతో వ్యవహరిస్తుండటంవల్ల ఈ సంక్షోభం పరిష్కరించకపోతే అమెరికా మొత్తం రుణసంక్షోభం ఎదుర్కొంటుందని ఆర్థికమంత్రి జన్నెట్ ఎల్లెన్ కూడా హెచ్చరించారు. ప్రతినిధులసభలో 314:117 ఓట్లతో ఈ బిల్లు ఇపుడు సెనేట్‌కు ఆమోదంకోసం ఈ వారంతాంలోనే పంపిస్తారు. మెక్‌కార్తీ తన పార్టీప్రతినిదులను అమెరికాకు కొత్త ఆశలు కల్పించాలని ఒత్తిడి తెస్తూ వచ్చారు. బడ్జెట్‌కోతలు ఉండాలని రిపబ్లికన్లు ఎక్కువ డిమాండ్‌చేస్తున్నారు. ప్రతినిధులసభ స్పీకర్ మెక్‌కార్తీ ఈ సంక్షోభం తెరదించేందుకు కృషిచేస్తారని ముందునుంచీ బైడెన్ ఆశతో ఉన్నారు. అందుకోసమే బైడెన్ శ్వేతసౌధంలోని ఉన్నతస్థాయి అధికారులను అమెరికా పార్లమెంట్ యుఎస్ క్యాపిటల్‌కు పంపించారు. మెక్‌కార్తీ కృషికూడా రిపబ్లికన్లను ఎక్కువశాతం ఒప్పించేందుకే శాయశక్తులా ప్రయత్నాలుచేయడంతో వృద్ధులు ఇతరులకు కల్పించే సామాజిక భద్రత పథకాలను కొనసాగించాలని నిర్ణయించారు. వచ్చే సోమవారంనుంచి బిల్లుకు ఆమోదం లభించకపోతే అమెరికా రుణాల చెల్లింపులకుసైతం నగదు కొరత ఎదుర్కొంటుందని ట్రెజరీశాఖ హెచ్చరించింది. 99 పేజీల బిల్లు రెండేళ్లపాటు వ్యయాన్ని నియంత్రిస్తోంది. 2025 జనవరి 25 వరకూ డెట్‌సీలింగ్‌ను తొలగించింది. అయితే కొన్ని విధానాల్లో మార్పులుసూచించింది. అమెరికాలోని వయోవృద్ధులకోసం పరిహారం పెంచాలని, గ్రీన్‌లైటింగ్ అపల్పఆచియాన్ సహజవాయులైన్‌ప్రాజెక్టు వంటి వాటిని డెమొక్రాట్లు వ్యతిరేకిస్తుంటే రిపబ్లికన్లు కొనసాగించాలన ఇపట్టుబట్టారు. ఇప్పటికిప్పుడు అమెరికా రుణపరపతి పరిమితి 31 లక్షలకోట్ల డాలర్లుగా ఉంది. ఇప్పటికే అమెరికా బకాయి ఉన్న చెల్లింపులను షురూచేస్తోంది. ఇదిలా ఉంటేప్రతినిధుల సభలోని డెమొక్రాట్ నేత హకీమ్ జెఫ్రీస్ మాట్లాడుతూ స్పీకర్ మెక్‌కార్తీ కనీసం 150 రిపబ్లికన్ల ఓట్లను సాధించాల్సి ఉంటుందని, మొత్తం 435 మంది సభ్యులున్న సభలో 218 ఓట్లు ఈ బిల్లు ఆమోదంకోసం అవసరం అవుతాయని పేర్కొన్నారు. అయితే రిపబ్లికన్లు సూచించిన కోతలవల్ల బడ్జెట్‌లో 1.5 లక్షలకోట్లువరకూ దశాబ్ద కాలంలో ఆదా అవుతాయని, దీనివల్ల లోటుభర్తీకి అవకాశం ఉంటుందని ఆర్థిక రంగ నిపుణులు చెపుతున్నారు. ప్రత్యేకించి వృద్ధులకు ఇచ్చే పరిహారంలోనే మార్పులు చేసి మోడల్ ప్యాకేజిగా తీర్చిదిద్దాలని రిపబ్లికన్‌ప్రతినిధులు చెపుతున్నారు.

# ప్రపంచాన్ని భయపెడుతున్న చైనా సీక్రెట్ పోలీస్‌స్టేషన్లు!



**బీజింగ్, జూన్1:** రహస్య పోలీస్‌స్టేషన్లలను మూసివేయాలని ప్రపంచదేశాలు మళ్లీ చైనాని కోరాయి. యూరప్, ఉత్తర అమెరికాలోని అనేక దేశాల ప్రభుత్వాలు చైనా రహస్య పోలీస్ స్టేషన్లు తమ దేశాల్లో నిర్వహిస్తున్న కార్యకలాపాలపై ఫోకస్ పెట్టాయి. చైనా మాత్రం వాటిని సర్వీస్ స్టేషన్లు అంటోంది. స్కాములు, అక్రమాలు చేసి తమదేశం నుంచి విదేశాలకు పారిపోయే వ్యక్తుల్ని పట్టుకునేందుకు చైనా చాలా దేశాల్లో సీక్రెట్ పోలీస్ స్టేషన్లను నిర్వహిస్తోంది. కానీ వీటిని సర్వీస్ స్టేషన్లు అని మాత్రమే పిలుస్తోంది. ప్రపంచదేశాల ఆలోచన మరోలా ఉంది. విదేశాల్లో ఉన్నవారు చైనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినా, వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తున్నా, అలాంటి వాళ్లను బ్లాక్‌మెయిల్ చేసేందుకే చైనా ఈ పోలీస్‌స్టేషన్లను కలిగిఉందని ప్రపంచ దేశాలు భావిస్తున్నాయి. వీటి ద్వారా చైనా తమ దేశస్తులను బెదిరిస్తోందని, వారి కుటుంబ సభ్యులను బ్లాక్‌మెయిల్ చేస్తోందని ఆరోపిస్తున్నాయి. ఈ రహస్యపోలీస్‌స్టేషన్లను చైనా వెంటనే మూసివేయాలని అమెరికా, కెనడా, జర్మనీ సహా చాలా దేశాలు తాజాగా డిమాండ్ చేశాయి. ఈ స్టేషన్లను అడ్డం పెట్టుకుని డ్రాగన్ దేశం అంతర్జాతీయ నిబంధనలను ఉల్లంఘిస్తోందని ప్రపంచదేశాలు ఆరోపిస్తున్నాయి. ఇటీవల కెనడా, మాంట్రియల్‌లోని రెండు చైనా రహస్య కేంద్రాలపై కెనడా ప్రభుత్వం పరిశోధనలు చేసింది. దాంతో చైనా దేశవ్యాప్తంగా ఇలాంటి రహస్య పోలీస్‌స్టేషన్లను కలిగి ఉండవచ్చని అభ్యంతరం వ్యక్తం చేసింది. మాంట్రియల్‌ఘటనకు నెల ముందు మరొకటి జరిగింది. న్యూయార్క్ మాన్‌హట్టన్‌లోని చైనా టౌన్‌లో ఓ కమర్షియల్ కాంప్లెక్స్ వెనుక రహస్య పోలీస్ స్టేషన్‌ని నడుపుతున్నారనే ఉద్దేశంతో అమెరికా పోలీసులు ఇద్దరు న్యూయార్క్ వ్యక్తుల్ని అరెస్టు చేశారు. వారికి చైనా మూలాలున్నాయని గుర్తించింది. సర్వీస్ స్టేషన్లు అక్రమాలకు పాల్పడుతున్నాయని వస్తున్న ఆరోపణలను చైనా ఖండించింది. మూసివేసేందుకు ఆసక్తి చేపడం లేదు. ఈ స్టేషన్ల అంశం ఆశ్చర్యం కలిగిస్తోందని కొందరు విశ్లేషకులు అంటున్నారు. మానవహక్కుల సంస్థ సేఫ్‌గార్డ్ డిఫెండర్స్ ఒక రిపోర్టును విడుదల చేసింది.

# కీవ్‌పై రష్యా క్షిపణుల వర్షం - ముగ్గురి మృతి

**మాస్కో, జూన్ 1:** మాస్కోపై డ్రోన్ దాడులు జరిగిన మర్నాడే రష్యా తీవ్రంగా స్పందించింది. కీవ్‌పై గురువారం ఉదయం భారీ ఎత్తున క్షిపణి దాడులను చేసింది. దాదాపు 10కిపైగా క్షిపణులను గురువారం తెల్లవారుజామున ప్రయోగించింది. ఈ దాడుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో తొమ్మిదేళ్ల చిన్నారి కూడా ఉన్నారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. గత నెల కీవ్‌పై రష్యా 17 దాడులు చేసింది. వీటిల్లో చాలావరకు రాత్రి వేళల్లో చోటు చేసుకొన్నవే. తాజా దాడులకు సంబంధించిన చిత్రాలను ఉక్రెయిన్ అధికారులు విడుదల చేశారు.



యుద్ధం మొదలైన తర్వాత ఇటీవల కాలంలో రష్యా ఆత్మాహుతి డ్రోన్లు, క్రూజ్ క్షిపణులను ఎక్కువగా వాడుతోంది. ముఖ్యంగా ఉక్రెయిన్ ఎదురు దాడి చేస్తోందని అంచనా వేయడంతో ఆ దేశ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ దాడులను చేస్తోంది. మరోవైపు బుధవారం ఉక్రెయిన్ జరిపిన షెల్లింగ్ కారణంగా లుహాన్స్క్ ప్రాంతంలో ఓ కోళ్లఫారం వద్ద ఐదుగురు చనిపోగా, 19 మంది గాయపడినట్లు రష్యా పేర్కొంది. ఇక గురువారం తెల్లవారుజామున బెల్గొరోడ్ సమీపంలోని షెబ్‌కిబినో వద్ద ఉక్రెయిన్ జరిపిన దాడిలో ఇద్దరు గాయపడ్డారని ఆ ప్రాంత గవర్నర్ టెలిగ్రామ్ ఛానెల్‌లో పేర్కొన్నారు. రాత్రి వేళ దాదాపు గంటన్నర పాటు ఉక్రెయిన్ దళాలు షెల్లింగ్ చేసినట్లు పేర్కొనా్నరు. అమెరికా నుంచి మరో 300 మిలియన్ డాలర్ల ప్యాకేజీ ఉక్రెయిన్‌కు అందనుండడంపై రష్యా మండిపడింది. తమను వ్యూహాత్మకంగా ఓడించాలనే లక్ష్యంతో ఇలా చేస్తోందని పేర్కొన్నారు. ఇదే సమయంలో వారి మిత్రదేశాలకు ఆయుధాలు సరఫరా చేసి, అనవసరమైన పనులను అమెరికా ప్రోత్సహిస్తోందన్నారు. ఈ మేరకు అమెరికాలోని రష్యా రాయబారి ఆంటోనీ ఆంటనోవ్ వెల్లడించారు. బుధవారం బైడెన్ ప్రకటన వెలువడిన తర్వాత రష్యా ఈ విధంగా స్పందించింది.

# అమెరికా అధ్యక్ష రేసులోకి మైక్‌పెన్స్ ట్రంప్‌కు పోటీగా మాజీ ఉపాధ్యక్షుడు



**వాషింగ్టన్,జూన్ 1:** రిపబ్లికన్‌పార్టీనాయకుడు డొనాల్డ్‌ట్రంప్ హయాంలో ఉపాధ్యక్షుడుగా పనిచేసిన మైక్‌పెన్స్ అధ్యక్ష పదవి పోటీలోకి వచ్చారు. అంతేకాకుండా రిపబ్లికిన్ నామినేషన్‌కోసం తన ప్రచారాన్ని వచ్చేవారం లోవానుంచి ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే ఫ్లోరిడా గవర్నర్ పోటీలోకి రాగా మూడో వ్యక్తిగా మాజీ ఉపాధ్యక్షుడు రంగంలోకి రావడంతో మాజీ అధ్యక్షుడుడొనాల్డ్‌ట్రంప్‌కు పోటీ పెరుగుతోంది. గ్రాండ్ ఓల్డ్‌పార్టీ(.జిఒపి)లో ట్రంప్‌కు పోటీ అభ్యర్థులు మరింతగాపెరుగుతున్నారు. ఈనెల ఏడవ తేదీ తన 64వ పుట్టినరోజు సందర్భంగా మైక్‌పెన్స్ తన ప్రచారాన్ని డెస్ మోయినెస్‌నుంచి ప్రారంభించనున్నారు. ప్రచారం ప్రారంభం సందర్భంగా ఆయన ఒక విడియో సందేశం విడుదలచేస్తారని తేలింది. ఇప్పటికే రాన్‌డిసాంటిస్, న్యూజెర్సి మాజీ గవర్నర్ క్రిస్ క్రిస్టీకూడా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలోకి వస్తున్నారు. ఇక నిక్కీ హేలి కూడా 2024లో అధ్యక్ష పదవికి పోటీచేసే లక్ష్యంతో ఉన్నారు. ఇపుడు మాజీ ఉపాధ్యక్షుడు మైక్‌పెన్స్ తన స్వరాష్ట్రం ఇండియానాకు బదులుగా లోవా ప్రాంతంలోప్రచారం ప్రారంబించడానికి కారణం అక్కడ ఆయనకు అభిమానులు, మద్దతు దారులు ఎక్కువ ఉండటమేనని తెలుస్తోంది. ఈప్రాంతంలో ఉన్న ఇవాంజలికల్ క్రిస్టియన్ ఓటర్లు మెజార్టీ ఓటుబ్యాంకుగా మారవచ్చన్న ధీమాతోనే పెన్స్ ఇక్కడనుంచే ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు వినికిడి. ఈ ఓటర్లే రిపబ్లికన్ ఓటర్ల జాబితాలో మెజార్టీ భాగం ఉన్నట్లుఆపార్టీనేతలు ఇప్పటికీ విశ్వసిస్తారు. ప్రచారం ఎక్కువగా టౌన్‌హాల్స్, రిటైల్‌షాప్స్‌లవద్ద జరుగుతాయని చెపుతున్నారు. లోవాలో ఉన్న పిజ్జారాంచ్‌చైన్ వంటి షాపింగ్ మాల్స్‌కూడా సందర్శిస్తూ ఓటర్లను కలుస్తారని అంచనా. రిపబ్లికన్ ఓటర్లకు పెన్స్ కొత్తేమీ కాదు. ట్రంప్‌కు రెండవ కమాండర్‌గా వ్యవహరించినపెన్స్ రిపబ్లికన్ కాంగ్రెస్‌లో దశాబ్దాకాలానికిపైగా పనిచేసారు. 2020 ఎన్నికలపరంగా ట్రంప్‌తో వచ్చిన విభేదాలతో ఆయన స్వతంత్ర్య వ్యక్తిత్వంతో ముందుకు సాగారు. రెండున్నరేళ్లపాటు ట్రంప్ నిర్ణయాలకు ఆయన దూరంగానే ఉన్నారు. ఇపుడు రిపబ్లికన్ల అభ్యర్థిగా మెజార్టీ ఓట్లు సాధించుకుంటే పెన్స్ అభ్యర్థిత్వానికే రిపబ్లికన్లు ఓటువేయక తప్పదన్న నమ్మకంతో ఆయన అధ్యక్షపదవి రేసులోకి వచ్చారు.

# ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా ఆప్‌కు మద్దతిస్తాం తమిళనాడుసిఎం స్టాలిన్‌తో ఆప్ సిఎం కేజ్రీవాల్ భేటీ



**చెన్నై:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా బలాన్ని కూడగట్టేపనిలో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ విస్తృత పర్యటనలు చేసి వివిద పార్టీల అదినేతలను కలుస్తున్నారు. ఈక్రమంలోనే తమిళనాడు సిఎం స్టాలిన్‌ను కలిసి మద్దతు కోరగా ఆయన అందుకు సానుకూలంగా స్పందించారు. ఢిల్లీలో ఆధిపత్యంకోసం ప్రయత్నించిన కేంద్రానికి సుప్రీంకోర్టులో చుక్కెదురవడంతో ఈ తీర్పునకు వ్యతిరేకంగా ఆర్డినెన్స్‌ను తెచ్చింది. ఈ బిల్లును ఉభయసభల్లోప్రవేశపెట్టి ఆమోదం పొందాలనిచూస్తున్న కేంద్రానికి లోక్‌సభలో బిల్లు ఆమోదింపచేయడం పెద్దకష్టం కాదు. కానీ రాజ్యసభలో ఈ బిల్లు ఆమోదించాలంటేమాత్రం 93గా ఉన్న వారి బలం సరిపోదు. ప్రతిపక్షాలమద్దతుకూడా కావాలి. కానీ ఢిల్లీసిఎం అరవింద్‌కేజ్రీవాల్ ఎలాగైనాసరే కేంద్రానికి అడ్డుకట్ట వేయాలని కృతనిశ్చయంతో ఉన్నారు. ఇప్పటికే బీహార్‌సిఎం నితీష్, డిప్యూటిసిఎం తేజస్వియాదవ్, శివసేన అధినేత ఉద్ధవ్‌ఠాక్రే, బెంగాల్‌సిఎం మమతా బెనర్జీల మద్దతును కూడగట్టిన కేంజ్రీవాల్ పంజాబ్‌సిఎం భగవంత్‌మాన్‌తోకలిసి తమిళనాడు సిఎం స్టాలిన్‌తో భేటీ అయ్యారు. అందుకు స్టాలిన్‌సైతం సుముఖంగా స్పందించడంతో కేజ్రీవాల్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. తర్వాత ప్రయత్నంలో ఢిల్లీ సిఎం జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్‌ను కూడా కలిసి మద్దతు కోరనున్నారు.

# కార్పెట్ రోడ్డును చేతితో ఎత్తిచూపించిన గ్రామస్తులు కాంట్రాక్టర్ నిర్వాకంపై అధికారులకు ఫిర్యాదులు



**జల్నా,(మహారాష్ట్ర), జూన్ 1:** రాష్ట్రంలోని జల్నాల జిల్లా అంబాద్ తాలూకాలోని కర్జాత్ హస్త పోఖరీలో నిర్మించిన రోడ్డును గ్రామస్తులు ఉత్తచేతులతో కార్పెట్‌లాగా అమాంతం లేపేసి రోడ్డు నాణ్యత ఏపాటితో కళ్లకు కట్టినట్లు అందరికీ చూపించారు. ప్రధానమంత్రి గ్రామ్‌సడక్ యోజన కింద ఈరోడ్డునునిర్మించారు. స్థానిక కాంట్రాక్టర్ రాణా ఠాకూర్ ఈరోడ్డును వేసారు. రోడ్డు నిర్మాణానికి జర్మన్ సాంకేతికతను ఉపయోగించినటున లకాంట్రాక్టర్ రాణా ఠాకూర్ పేర్కొన్నారు. అయితే రోడ్డును ఒంటిచేత్తో అమాంతం లేపేసిన గ్రామస్తులు ఈనాసిరకం రోడ్డుకు ఆమోదం తెలిపిన ఇంజనీర్‌పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేసారు. రోడ్డువేసి నాలుగురోజులే అవుతున్నదని, ఈ విధంగా లేచిపోయే రోడ్లను గతంలో ఎప్పుడూ చూడలేదంటున్నారు. రాత్రికి రాత్రి ఇలాంటిరోడ్లువేసి చేతులు దులుపుకుంటున్నానరని విమర్శలు గుప్పించారు.

దీనిని ఆమోదించిన ఇంజనీర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. జర్మన్ టెక్నాలజీని ఉపయోగించామని, రోడ్డుపై కార్పెట్‌వేసి దానిపై తారురోడ్డు నిర్మాణంచేసినట్లు వెల్లడించాడు. మొత్తానికిఈరోడ్డు విడియో నెట్టింట వైరల్ అయింది. 63.32 లక్షల కిలోమీటర్ల రోడ్డు నెట్‌వర్క్‌తో భారత్‌ప్రపంచంలోనే రెండో అతిపెద్ద రోడ్‌నెట్‌వర్క్ ఉన్న దేశంగా నిలిచింది. అయినా ఇప్పటికీ కూడా గ్రామాల్లో సరైన రోడ్లు లేకపోవడం గమనార్హం.

# డబుల్ ఇంజిన్ కాదు.. ఆయిల్ ఇంజిన్ సర్కార్



డబుల్‌బెడ్ ఇళ్లను ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు

- యుపిలో 20 లక్షల ఆయిల్ ఇంజిన్లు నడుస్తున్నాయి
- తెలంగాణలో ఉచితంగా 24 గంటలు కరెంటు ఇస్తున్నాం: మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** డబుల్ ఇంజిన్ సర్కారు కాదు ఆయిల్ ఇంజన్ సర్కారని ఉత్తరప్రదేశ్ యోగి ఆదిత్యనాథ్ రాష్ట్రంలో కరెంటు దిక్కులేక వ్యవ సాయం సాగు చేయడానికి 20 లక్షల ఆయిల్ ఇంజిన్లు నడుస్తున్నాయని ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం జక్కాపూర్, శేఖర్‌రావుపేట, బంజేరుపల్లి, మాటిండ్ల గ్రామాల్లో మంత్రి హరీశ్‌రావు గురువారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ ఇంజిన్ సర్కారు ఉన్న మహా రాష్ట్రలోని ఔరంగాబాద్, నాందేడ్ ప్రాంతాలోని ప్రజలకు ఆరు రోజులకోమారు నల్లాలు వస్తాయని చెప్పారని అదే మన రాష్ట్రంలో సిఎం కెసిఆర్ పుణ్యమాని మిషన్ భగీరథ ద్వారా ప్రతిరోజు తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. పక్క రాష్ట్రాలైన ఎపి, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కర్ణాటకలో 7 గంటల కరెంటు ఇస్తే తెలంగాణలో 24 గంటలు కరెంటు ఉచితంగా ఇస్తున్నామన్నారు.

**మీరు నా బలం..మీరే నా బలగం: మంత్రి హరీశ్‌రావు**

మీరే నా బలం..మీరు నా బలగం మీ కోసం ఇంకా కష్టపడుతా.. మరింత సేవ చేస్తా..మీ ఆశీస్సులు, దీవెనలు..మీరిచ్చే బలం ఉన్నంతకాలం మీ సేవ చేస్తూనే ఉంటానని మంత్రి హరీశ్క్షరావు అన్నారు. నారాయణరావుపేట మండల పరిధిలోని మల్యాలలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి మాట్లాడారు. వారం రోజుల్లో గర్భిణులకు కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ అందించడం జరుగుతుందన్నారు. గ్రామంలో మొదటి విడతలో 40 నుంచి 50 డబుల్ బెడ్ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని గ్రంథాలయానికి ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పిస్తానని తెలిపారు. పార్టీ జెండా, తెలంగాణ తల్లివిగ్రహాన్ని ఆవిష్కరించారు.



యంనంపేట్‌లో పోచారం ఐటీ కారిడార్ నూతన పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న హోంమంత్రి మహమూద్‌అలీ. చిత్రంలో మంత్రి మల్లారెడ్డి, డిజిపి అంజనీకుమార్

## శాంతి భద్రతలతోనే తెలంగాణ అభివృద్ధి

హోంమంత్రి మహమూద్ అలీ

పోలీస్‌స్టేషన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రులు మహమూద్‌అలీ, మల్లారెడ్డి, డిజిపి

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 1, ప్రభాతవార్త:** శాంతిభద్రతల విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో ఉందని, దీనికి కారణం సిఎం కెసిఆర్ అని హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని పోచారం మున్సిపల్ యంనంపేట్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్‌ను గురువారం మంత్రులు మహమూద్ అలీ, మల్లారెడ్డి, డిజిపి అంజనీకుమార్, రాచకొండ సిపి చౌహాన్‌లు పాల్గొనగా హోంమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మహమూద్ అలీ మాట్లాడుతూ దేశంలో నేడు అన్ని రంగాల్లో తెలంగాణ నంబర్‌వన్ స్థానంలో ఉందన్నారు. తెలంగాణలో పోలీస్ వ్యవస్థ, పనితీరు దేశంలో ఎక్కడ లేనివిధంగా శాంతి భద్రతలు నెలకొల్పడంలో నెంబర్‌వన్ స్థానంలో ఉందని అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ పోలీసులకు అన్ని విధాలుగా సహాయసహకారాలు అందించి గతంలో పది కమిషనరేట్‌లు ఉన్న తెలంగాణను 29 కమిషనరేట్‌లుగా చేసి శాంతి భద్రతలను పటిష్టం చేశారన్నారు. మంత్రి కేటీఆర్ చొరవతో రాష్ట్రంలోకి పలు ఐటీ పరిశ్రమలు వస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో 24 గంటల కరెంటు సరఫరా, రైతులకు రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు తెచ్చినట్లు తెలిపారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అమెరికా, లండన్, సింగపూర్ తర్వాత కమాండ్ కంట్రోల్ సెంటర్ మన హైదరాబాద్‌లో నెలకొల్పిన ఘనత మన సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. సమావేశంలో రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్, రాచకొండ కమిషనర్ డీఎస్. చౌహాన్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పిజి ఇసెట్-2023 పరీక్షలు

89 శాతం హాజరు నమోదు

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో పీజీ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీఈసెట్-2023 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 4 రోజుల పాటు సాగిన పరీక్షలకు 89.85 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు పీజీఈసెట్-2023 కన్వీనర్ రవీంద్రా రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు మే 29 నుంచి జూన్ 1 వరకు జరిగిన విషయం తెలిసిందే. ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్, గ్రాడ్యుయేట్ లెవల్ ఫార్మా డి(పీబీ) వంటి కోర్సుల్లో ప్రవేశాల కోసం పీజీఈసెట్-2023 పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే.

పరీక్షను ప్రతి రోజు రెండు సెషన్‌లలో నిర్వహించారు. ఉదయం సెషన్ 10 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్ 2 గంటల నుంచి 4 గంటల వరకు కొనసాగాయి. పరీక్షలు మే 30, 31, జూన్ 1 వరకు కొనసాగాయి. మొత్తం హైదరాబాద్ జోన్‌లో 13,109 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 11,711 మంది హాజరయ్యారు. అలాగే వరంగలన జోన్‌లో 3454 మంది దరఖాస్తు చేసుకుంటే వారిలో 3171 మంది హాజరయ్యారు. మొత్తంగా 16,563 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 14,882 మంది (89.85 శాతం) మంది పరీక్షలకు హాజరైనట్టు కన్వీనర్ రవీంద్రారెడ్డి తెలిపారు.

## బిజెపిలో చేరిన పారిశ్రామికవేత్త రాకేష్‌రెడ్డి

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తరుణ్‌చుగ్

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** ప్రముఖ పారిశ్రామిక వేత్త పైడి రాకేష్‌రెడ్డి బిజెపిలో చేరారు. గురువారం బిజెపి రాష్ట్ర ఇంచార్జ్ తరుణ్‌చుగ్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా రాకేష్‌రెడ్డికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తరుణ్‌చుగ్ మాట్లాడుతూ తెలంగాణలో సిఎం కెసిఆర్ పాలపై ప్రజలు విసుగుచెంది ఉన్నారన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒక్కటేనన్నారు. కాంగ్రెస్‌తో కెసిఆర్ పొత్తు పెట్టుకుంటున్నారన్నారు. కెసిఆర్‌కు లోపాయికారిగా రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నా రన్నారు. కెసిఆర్ అవినీతి పాలనను మోడీ నేతత్వంలో అంతమెందిస్తామన్నారు. ఎంపి అరవింద్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత నిజామాబాద్ నుంచి పోటీ చేయాలన్నారు.

# అవినీతిరహిత పాలన బిజెపితోనే సాధ్యం

**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్**

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** అవినీతి రహిత, పారదర్శక ప్రభుత్వానికే ప్రజలు పట్టం గడతారని, అది బిజెపితోనే సాధ్యం అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్ అన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే స్ఫూర్తికి అనుగుణంగా కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుంది అంటున్న కెటిఆర్ మాటలు కెటిఆర్ చూస్తుంటే నవ్వొస్తుందన్నారు. కెసిఆర్ చెబుతున్న నీళ్లు, నిధులు, నియామకాలు అన్ని కూడా కెసిఆర్ కుటుంబానికి వెళ్లాయన్నారు.

కెటిఆర్ అంటున్న సమగ్ర, సమతుల్య, సమ్మిళిత అభివృద్ధి పేరు మీద కోట్ల రూపాయలు దండుకుంటున్నారన్నారు. తెలంగాణ ప్రజల సొమ్ముతో విదేశాలలో పెట్టుబడులు పెట్టుకున్నారన్నారు. ధరణి పోర్టల్ పేరుతో వేల ఎకరాల భూములను కొల్లగొట్టారన్నారు. దేశ ప్రజలకు చేసిన మంచి ఏమిటో దమ్ముంటే చెప్పాలని బిజెపికి కెటిఆర్ విసిరన సవాలును స్వీకరిస్తున్నానని, ఎక్కడికి రమ్మంటారో టైం, డేట్ కెసిఆర్ చెప్పాలన్నారు. కెసిఆర్ కుటుంబం, అవినీతి, నియంతృత్వం పాలనపై కూడా ఎక్కడైనా చర్చకు సిద్ధం, దమ్ముంటే కెటిఆర్ చర్చలకు రావాలన్నారు. కెటిఆర్ పొర్లు దండాలు పెట్టినా, కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం లేదన్నారు. ఈ సారి తెలంగాణలో వచ్చేది బిజెపినే అన్నారు. తెలంగాణలో దోచుకున్న అవినీతి సొమ్ముతో దేశ వ్యాప్తంగా రాజకీయాలు చేస్తున్న బిఆర్ఎస్‌ను ప్రజలే బొందపెడతారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మోడికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే కెటిఆర్ బిజెపిపై, మోడిపై చిల్లర మల్లర ఆరోపణలు చేస్తున్నారన్నారు. బిజెపి ఏక్ నిరంజన్ పార్టీ కాదని, సమిష్టి నిర్ణయంతోనే తెలంగాణ ముఖ్యమంత్రి అభ్యర్థిని కేంద్ర బిజెపి నాయకత్వం ప్రకటిస్తుందన్నారు. కెసిఆర్ కమిషన్ల సర్కార్‌ను సాగనంపాలని తెలంగాణ ప్రజలు డిసైడ్ అయ్యారన్నారు. అవినీతి రహిత, పారదర్శక ప్రభుత్వాలకే ప్రజలు పట్టగడతారన్నారు.

# ఉదయం 8.30 గంటల్లోపే పతాకావిష్కరణ చేయాలి

22 వరకు కార్యక్రమాల నిర్వహణపై మార్గదర్శకాలు జారీ

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 21 రోజులపాటు దశాబ్ది ఉత్సవాలను నిర్వహించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఈ నెల 20న విద్య శాఖకు సంబంధించి తెలంగాణ విద్యా దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. జూన్ 2 నుంచి 22 వరకు ఏ రోజు ఏయే కార్యక్రమాలు చేపట్టాలి.. వాటిని ఎలా నిర్వహించాలనే దానిపై విద్యా శాఖ మార్గదర్శకాలు జారీ చేసింది. అందులో భాగంగా జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో ఉదయం 8.30 గంటల లోపు ప్రధానోపాధ్యాయులు పతాకావిష్కరణ చేయాలని పేర్కొన్నారు. తరువాత జూన్ 3 నుంచి 9 వరకు ఉపాధ్యాయుల ఇంటింటి కార్యక్రమం నిర్వహిస్తారు. జూన్ 11న తెలంగాణ సాహిత్య దినోత్సవాన్ని జిల్లాస్థాయిలో నిర్వహించే కవి సమ్మేళనంలో ఉపాధ్యాయులు పాల్గొనాలని సూచించారు. జూన్ 12న నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే తెలంగాణ రన్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు విద్యా శాఖ కార్యక్రమాలకు సంబంధించిన ప్లకార్డ్స్‌ను ప్రదర్శించాలి. జూన్ 13న నిర్వహించే మహిళా సదస్సులో మహిళా ఉపాధ్యాయులు పాల్గొనాలి.. ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను సన్మానించాలని పేర్కొన్నారు.

జూన్ 18న నిర్వహించే తెలంగాణ మంచినీళ్ల పండుగలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఫిల్లర్ బెడ్స్, వాటరన ట్రీట్‌మెంట్ ప్లాంట్ల ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొనాలి. జూన్ 19న నిర్వహించే తెలంగాణ హరితోత్సవంలో అన్ని పాఠశాలల్లో మొక్కలు నాటాలి. జూన్ 20న తెలంగాణ దినోత్సవం నిర్వహించాలి. 22న అమరుల సంస్మరణలో భాగంగా పాఠశాల ప్రార్థనా సమయంలో అమరుల స్మృతిలో 2 నిమిషాలు మౌనం పాటించి.. వారి త్యాగాలను ప్రస్తుతించాలని పేర్కొంటూ మార్గదర్శకాలను జారీ చేశారు.

## SINGAM KUIL VIOLET THURSDAY

DrawDate on:01/06/23

DAY - SINGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 553417
2nd Prize Rs.7000/- 38110
3rd Prize Rs.3500/-
01829 18085 49546 50245 51902
52568 55693 60772 95351 97213
4th Prize Rs.200/-
0203 0352 1325 1424 3324 4062 4552
7128 7657 7894
5th Prize Rs.100/-
1620 2033 2528 6987 7105 7106 7241
8456 8787 8809
6th Prize Rs.50/-
0042 2145 3257 5001 6363 7837 8786
0267 2147 3346 5008 6588 7888 8864
0306 2173 3396 5087 6675 7941 8884
0313 2331 3557 5105 6732 7951 8933
0526 2524 3624 5174 6742 7985 9041
0564 2536 3671 5207 6877 8043 9561
0888 2777 3845 5222 7042 8156 9675
0949 2799 3974 5361 7046 8241 9809
1075 2933 3985 5437 7175 8355 9830
1204 3053 4102 5625 7228 8429 9874
1476 3054 4151 5771 7395 8457
1888 3082 4166 6063 7421 8483
1969 3103 4200 6178 7423 8503
1979 3110 4505 6206 7568 8518
2098 3202 4538 6326 7607 8726

DAY - KUIL SERIES Dr No:189
1st Prize Rs.100000/- 946782
2nd Prize Rs.7000/- 63177
3rd Prize Rs.3500/-
03356 06319 12071 13791 27167
32508 48408 86640 87315 87612
4th Prize Rs.200/-
1050 1167 4015 4826 5974 7107 7998
8092 9030 9244
5th Prize Rs.100/-
0165 0254 0707 0876 2184 3703 6309
8763 9011 9229
6th Prize Rs.50/-
0166 1307 2244 3638 5481 7468 9243
0196 1345 2409 3659 5699 7600 9245
0386 1369 2420 3681 5824 7626 9291
0391 1518 2482 3875 5859 7659 9380
0446 1554 2513 4418 6033 7924 9421
0538 1585 2530 4463 6105 7993 9868
0561 1727 2541 4659 6174 8027 9895
0715 1812 3024 4783 6208 8371 9903
0769 1857 3082 4787 6355 8474 9926
0821 1885 3301 4878 6388 8656 9962
0910 1942 3369 4896 6513 8690
0989 1957 3400 5100 6686 8777
1176 2015 3494 5190 6762 8854
1203 2175 3516 5371 6964 8937
1206 2208 3603 5455 7137 9156

## ROSA DEAR PLATINUM THURSDAY

DrawDate on:01/06/23

DAY - ROSA SERIES Dr No:189
1st Prize Rs.100000/- 625361
2nd Prize Rs.7000/- 87660
3rd Prize Rs.3500/-
20060 36643 41375 59018 65595
70944 85920 90263 94136 98983
4th Prize Rs.200/-
0149 1366 1573 2781 2792 3713 4098
5249 7659 9972
5th Prize Rs.100/-
0928 0932 1712 3494 4038 4132 5618
6326 7613 8052
6th Prize Rs.50/-
0032 1724 2814 4690 5830 7385 8857
0156 1808 2857 4713 6044 7465 9044
0245 1893 2977 4820 6087 7552 9216
0348 1971 3248 4911 6103 7777 9232
0434 2064 3345 4912 6168 7827 9395
0458 2123 3565 5024 6215 7852 9458
0488 2197 3869 5037 6256 7858 9463
0520 2254 3882 5097 6342 7929 9613
0606 2294 3969 5146 6346 7948 9642
0751 2422 3975 5221 6414 8170 9762
0906 2431 4118 5257 6630 8190
1148 2459 4160 5415 6638 8222
1585 2546 4215 5497 6725 8495
1592 2743 4470 5609 6826 8697
1719 2808 4497 5736 6985 8850

DAY - DEAR SERIES Dr No:189
1st Prize Rs.100000/- 867246
2nd Prize Rs.7000/- 60431
3rd Prize Rs.3500/-
49284 53752 56776 63505 64829
78662 81963 85260 91798 97547
4th Prize Rs.200/-
0172 2135 3182 3460 5107 5746 5848
6228 6482 8699
5th Prize Rs.100/-
0209 0991 2643 3819 4026 6521 7739
7819 8047 8178
6th Prize Rs.50/-
0321 1813 3122 5109 6026 7696 9147
0334 1884 3159 5171 6362 7821 9179
0397 2087 3189 5231 6479 7879 9204
0605 2092 3270 5340 6544 8022 9364
0625 2095 3311 5346 6664 8179 9367
0735 2161 3333 5546 6697 8292 9368
0738 2281 3461 5614 6829 8322 9562
0752 2308 3753 5616 7042 8509 9646
0776 2496 3841 5625 7094 8617 9815
0866 2573 4005 5662 7337 8623 9823
1267 2622 4021 5781 7395 8678
1411 2809 4182 5811 7453 8797
1645 2855 4480 5818 7462 8898
1753 2868 4585 5961 7653 8953
1757 2956 4925 5976 7681 8998

## THANGAM VAIRAM GAME THURSDAY

DrawDate on:01/06/23

DAY - THANGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 324370
2nd Prize Rs.7000/- 38599
3rd Prize Rs.3500/-
15847 28859 31621 40451 57554
69044 71452 76875 94191 99959
4th Prize Rs.200/-
0282 0709 0761 1813 2494 2818 2923
2988 4577 5822
5th Prize Rs.100/-
0700 2451 3067 3388 4134 4537 5512
8233 9466 9669
6th Prize Rs.50/-
0065 0920 2080 3217 4785 6799 8962
0091 0999 2163 3368 4797 7091 9085
0097 1058 2292 3671 4841 7486 9142
0241 1061 2390 3726 4899 7549 9287
0318 1146 2437 3735 5181 7606 9307
0327 1207 2492 3825 5350 7848 9361
0550 1375 2549 3893 5574 8155 9515
0558 1385 2572 3925 5604 8391 9542
0602 1437 2689 4011 5681 8535 9684
0669 1524 2814 4021 5820 8669 9902
0782 1555 3004 4396 5928 8716
0860 1633 3019 4461 6073 8741
0892 1803 3047 4635 6343 8760
0896 1854 3191 4654 6421 8765
0913 2007 3192 4700 6501 8771

DAY - VAIRAM SERIES Dr No:48
1st Prize Rs.50000/- 176215
2nd Prize Rs.7000/- 31797
3rd Prize Rs.3500/-
14590 18587 19248 43052 53218
62069 63448 65054 66085 74171
4th Prize Rs.200/-
0610 1033 1465 5070 5855 6670 7072
7676 7777 8905
5th Prize Rs.100/-
4019 5093 5660 5961 6298 6894 7942
8118 9032 9704
6th Prize Rs.50/-
0031 2254 3571 4855 6400 7767 9271
0269 2420 3589 5212 6414 7877 9316
0381 2528 3616 5301 6527 7896 9321
0420 2553 3690 5485 6551 7918 9341
0671 2613 3702 5636 6578 8020 9401
0758 2646 4107 5645 6833 8310 9663
0787 2660 4257 5747 6869 8371 9725
1070 2827 4271 5801 6963 8647 9876
1286 2851 4356 5841 6991 8657 9942
1341 3014 4453 5969 7018 8693 9951
1355 3100 4585 6010 7163 8751
1454 3488 4637 6029 7201 8787
1579 3496 4789 6105 7443 8791
2140 3534 4815 6291 7579 8981
2234 3537 4824 6380 7760 8989

## NALLANERAM MANI GAME THURSDAY

DrawDate on:01/06/23

DAY - NALLANERAM SERIES Dr No:189
1st Prize Rs.50000/- 526151
2nd Prize Rs.7000/- 56868
3rd Prize Rs.3500/-
00820 01473 05887 09883 11544
40395 56503 58226 77134 81859
4th Prize Rs.200/-
0414 2577 3084 4289 4789 5476 6144
6888 8757 8814
5th Prize Rs.100/-
0180 0978 1288 3970 5566 7294 7802
7955 8003 9866
6th Prize Rs.50/-
0150 2424 3802 5005 6178 7634 9261
0318 2442 3861 5129 6193 7650 9324
0636 2640 3964 5143 6304 7740 9340
0999 2823 4048 5262 6319 7870 9344
1132 2934 4219 5306 6609 8089 9357
1287 3123 4223 5328 6745 8104 9434
1311 3143 4251 5468 6834 8289 9796
1350 3157 4266 5505 6930 8290 9816
1721 3209 4327 5518 6950 8733 9856
1785 3418 4337 5536 7058 8751 9935
1970 3527 4343 5755 7088 8831
2072 3543 4362 5820 7120 8846
2098 3600 4448 5898 7518 9055
2154 3720 4490 5900 7528 9146
2175 3748 4517 5975 7578 9227

DAY - MANI SERIES Dr No:48
1st Prize Rs.50000/- 479486
2nd Prize Rs.7000/- 95183
3rd Prize Rs.3500/-
04989 16947 22449 29636 32893
37217 53392 74142 90247 97779
4th Prize Rs.200/-
0241 1796 1842 4085 5747 5784 6810
7124 7206 8586
5th Prize Rs.100/-
0016 1604 2746 3859 4126 5969 6922
7348 8422 8854
6th Prize Rs.50/-
0094 1657 2878 4136 5342 7523 9059
0158 1778 2904 4145 5364 7544 9141
0196 1792 2920 4214 5793 7639 9223
0276 1933 2946 4229 5815 7706 9245
0328 1947 2998 4273 5828 7897 9371
0375 2097 3086 4379 5908 7973 9507
0397 2182 3152 4390 6064 8027 9638
0496 2187 3251 4511 6194 8184 9760
0617 2253 3278 4517 6314 8199 9800
0647 2416 3332 4573 6446 8207 9865
0770 2450 3378 4698 6629 8517
0851 2461 3833 5149 6921 8688
0874 2483 3931 5205 7053 8843
1104 2660 3998 5216 7163 9003
1562 2865 4132 5324 7473 9058

## KUMARAN VISHNU FIRE THURSDAY

DrawDate on:01/06/23

DAY - KUMARAN SERIES Dr No:189
1st Prize Rs.50000/- 975238
2nd Prize Rs.7000/- 83365
3rd Prize Rs.3500/-
03875 11232 24972 39636 40922
58273 64528 70556 77878 91759
4th Prize Rs.200/-
2896 3543 5498 6189 6562 6769 7126
8089 9885 9917
5th Prize Rs.100/-
0498 0725 1025 2697 2764 4534 5320
6939 8888 9894
6th Prize Rs.50/-
0197 1851 3773 5208 6509 7950 9062
0201 1977 3966 5211 6577 7967 9074
0595 1998 4011 5255 6771 8033 9278
0774 2167 4066 5472 6791 8139 9344
0880 2369 4085 5526 6822 8199 9351
0885 2488 4090 5714 7089 8253 9380
0909 2573 4199 5719 7230 8255 9450
1170 2655 4433 5793 7478 8343 9522
1277 2668 4507 5823 7526 8399 9686
1392 2954 4732 5833 7625 8465 9991
1524 3011 4799 6090 7684 8519
1652 3039 4885 6265 7708 8696
1679 3419 4913 6294 7820 8740
1727 3459 5095 6323 7854 8841
1824 3709 5116 6502 7862 8959

DAY - VISHNU SERIES Dr No:189
1st Prize Rs.50000/- 737508
2nd Prize Rs.7000/- 63843
3rd Prize Rs.3500/-
01722 09956 10870 13462 29736
45180 64840 68750 71544 72161
4th Prize Rs.200/-
0752 0755 3060 3180 4207 4439 5517
7437 8923 9972
5th Prize Rs.100/-
0199 0551 1206 1407 1824 4644 5796
6267 8230 9036
6th Prize Rs.50/-
0051 0843 2427 4855 6276 7904 9251
0062 0847 2823 5311 6296 8034 9493
0128 1057 3324 5319 6327 8143 9563
0129 1081 3470 5350 6376 8190 9597
0215 1321 3534 5391 6409 8328 9628
0261 1405 3580 5393 6523 8347 9686
0357 1573 3615 5444 6581 8368 9691
0419 1588 3772 5557 6742 8450 9730
0556 1735 4284 5677 7315 8489 9787
0580 1778 4288 5729 7384 8631 9949
0583 1985 4374 5862 7474 8931
0660 2077 4387 5897 7547 8945
0689 2098 4572 6147 7562 9065
0728 2156 4621 6179 7634 9176
0829 2272 4800 6208 7779 9232

## SWARNALAXMI LION SILVER THURSDAY

DrawDate on:01/06/23

SWARNALAXMI SERIES Dr No:189
1st Prize Rs.50000/- 347107
2nd Prize Rs.7000/- 71841
3rd Prize Rs.3500/-
14334 25198 47613 58418 58857
67736 71223 82201 82590 93734
4th Prize Rs.200/-
0469 0777 4235 5967 6103 6118 6769
6987 8005 9097
5th Prize Rs.100/-
1481 1926 3577 3668 4497 4760 5794
6920 7514 9566
6th Prize Rs.50/-
0061 1842 2945 4716 5725 7141 8505
0107 1957 3027 4719 5800 7158 8873
0141 2016 3070 4976 5914 7260 8916
0319 2035 3169 5078 6026 7285 9224
0349 2120 3376 5192 6119 7493 9321
0466 2165 3421 5243 6128 7550 9375
0606 2247 3553 5249 6412 7559 9780
0617 2289 3788 5260 6447 7933 9804
0757 2376 3988 5277 6545 7939 9937
0821 2447 4343 5426 6606 8049 9991
0923 2463 4352 5456 6672 8121
1036 2603 4388 5482 6924 8209
1131 2676 4395 5627 6986 8302
1443 2742 4553 5664 7026 8321
1748 2756 4564 5705 7135 8404

DAY - LION SERIES Dr No:48
1st Prize Rs.50000/- 357173
2nd Prize Rs.7000/- 68751
3rd Prize Rs.3500/-
13574 24162 35918 46256 57565
68367 79106 81126 81859 92316
4th Prize Rs.200/-
0652 1910 2127 3536 4807 6407 6596
7550 8733 9663
5th Prize Rs.100/-
0803 1968 2135 4196 4894 5056 6678
7180 8642 9809
6th Prize Rs.50/-
0002 0805 2709 4122 5952 7343 8860
0005 0837 2949 4291 6124 7372 8882
0022 0847 3182 4313 6140 7431 8924
0118 0948 3267 4382 6219 7829 9045
0131 0981 3313 4434 6261 8051 9306
0232 1399 3506 4665 6394 8061 9328
0303 1475 3522 4697 6421 8083 9651
0507 1883 3531 5111 6469 8118 9730
0555 1941 3631 5184 6497 8137 9825
0573 1947 3660 5305 6500 8258 9860
0579 2073 3768 5526 6580 8430
0612 2133 3789 5585 6604 8432
0670 2450 3936 5855 6906 8484
0736 2616 3995 5859 6939 8519
0797 2647 4067 5919 7198 8536

## బయటకు వెళ్లాలంటే భయపడుతోన్న మహిళలు

బ్రిజ్‌భూషణ్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి: సునీతారావు

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** బిజెపి ప్రభుత్వ పాలనలో మహిళలు భయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నారని టిపిసిసి మహిళా అధ్యక్షురాలు సునీతరావు అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో మాట్లాడారు. గత మూడు నెలల నుంచి మహిళా రెజర్లు వారి హక్కుల కోసం జంతర్‌మంతర్ వద్ద నిరసనలు చేస్తున్నా, కేంద్ర ప్రభుత్వానికి కళ్లు కనిపించడం లేదన్నారు. బ్రిజ్ భూషణ్ మహిళా రెజర్లను సెక్సువల్‌గా అబ్యూస్ చేశారని, అతనిపై చర్యలు తీసుకోవాలని పోరాటం చేస్తున్నా, మోడి సర్కార్ ఎందుకు స్పందించడం లేదన్నారు. బేటి పడావో బేటి బచావో అని గొప్పలు చెప్పుకుంటున్న మోడి సర్కారు దేశంలో మహిళలకు జరుగుతున్నది ఏమిటలన్నారు. పార్లమెంటు నూతన భవన రోజున మహిళా రెజర్లరు న్యాయం పోరాటం చేస్తుంటే మీ దురుసు చర్యలో నేషనల్ ఫ్లాగ్ సైతం కింద పడిందని, అది ఒక బ్లాక్ డే అన్నారు. బిజెపికి పోయే కాలం వచ్చిందన్నారు. మా మహిళలే 50శాతం ఓటు బ్యాంకు కలిగి ఉన్నామన్నారు. దేశం గర్వించేలా చేసిన ఒక మహిళా రెజ్లర్లు ఏడుస్తుంటే మీ ప్రభుత్వం బాగుపడుతుందా అంటూ ప్రశ్నించారు. మహిళా రెజ్లర్లపై లైంగికంగా వేధింపులు జరుగుతున్నాయని చెప్తుంటే ఎందుకు మోడి, అమిత్ షాలు మాట్లాడటం లేదన్నారు. మేము కష్టపడి ఆడపిల్లలను పెంచి పోటీలకు పంపిస్తుంటే గోల్డ్ మెడల్స్ వస్తున్నాయన్నారు. బ్రిజ్ భూషణ్ ఎవిడెన్స్‌ని మాయం చేశాడని, ఆధారాలుంటే చెప్పండి, నేను ఉరివేసుకుంటా అంటున్నాడు. ఈ విధంగా గోల్డ్‌మెడల్ తీసుకువచ్చిన మహిళాపై అనుచితంగా ప్రవర్తిస్తే ఏ కన్న తల్లిదండ్రులకు బయటకు పంపిస్తారన్నారు. వెంటనే బ్రిజ్ భూషన్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన డిఇసెట్-2023 పరీక్ష

10 రోజుల్లో ఫలితాలు విడుదల

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఈ)లో ప్రవేశాల కోసం నిర్వహించే డీఈఈసెట్-2023 పరీక్ష గురువారం పశ్రాంతంగా ముగిసింది. పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 79.40 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు డీఈఈసెట్-2023 కన్వీనర్ శ్రీనివాసా చారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5న ప్రాథమిక కీని విడుదల చేయనున్నట్టు కన్వీనర్ ప్రకటించారు. అలాగే 10 రోజుల్లో ఫలితాలను విడుదల చేయనున్నట్టు కన్వీనర్ శ్రీనివాసా చారి తెలిపారు. డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఐఈడీ) మరియు డిప్లమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్(డీపీఎస్ఈ) కోర్సుల్లో 2023-25 విద్యా సంవత్సరానికి గల ప్రవేశాల కోసం కోసం డీఈఈసెట్-2023ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. డీఈఈసెట్ పరీక్షను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియంలో పరీక్షను నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డైట్ కాలేజీల్లో ప్రవేశాలను చేపట్టనున్నారు. తెలుగు మీడియంకు 2575 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 2043 మంది (79.34 శాతం), ఇంగ్లీష్ మీడియంకు 3213, ఉర్దూ మీడియంకు 697 మంది దరఖాస్తు చేసుకోగా రెండింటికి కలిపి 3107 మంది(79.46 శాతం) హాజరయ్యారు. మొత్తం మూడు మీడియంలకు కలిపి 6485 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 5144 మంది (79.40 శాతం) పరీక్షకు హాజరైనట్టు కన్వీనర్ శ్రీనివాసా చారి తెలిపారు.

## అరబిందో ఫార్మాలో సాల్వెంట్ లీక్..

అపస్మారకంలో కార్మికులు, ముగ్గురి పరిస్థితి విషమం

**హైదరాబాద్ (నిజాంపేట్), జూన్ 1 ప్రభాతవార్త:** బాచుపల్లి అరబిందో ఫార్మా కంపెనీలో సాల్వెంట్ లీకై కార్మికులు అపస్మారకస్థితిలోకి వెళ్లారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అరబిందో ఫార్మా కంపెనీ ప్రాసెసింగ్ యూనిట్-1లో సాల్వెంట్ ప్రాసెసింగ్ చేస్తున్న సమయంలో సాల్వెంట్ లీకై ముగ్గురు కార్మికులు అపస్మారకస్థితిలోకి చేరుకున్నారు. వారిని కాపాడడానికి వెళ్లిన మరో నలుగురు కార్మికులు కూడా తీవ్రఅస్వస్థతకు లోనై స్పృహతప్పి ప్రాసెసింగ్ యూనిట్‌లోనే పడిపోయారు. అపస్మారకస్థితిలో ఉన్న ప్రేమ్‌కుమార్, గౌరీనాథ్, ప్రసాద్‌రాజు, విమల, గౌరీ, యాసిన్ అలీ, శ్రీనివాస్ రావును కంపెనీ సిబ్బంది హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో తీవ్రంగా గాయ పడిన ముగ్గురి కార్మికుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై బాచుపల్లి పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు.

# 111 జిఒను యథావిధిగా కొనసాగించాలి

ప్రతిపక్షాలు పట్టించుకోకుంటే సుప్రీంను ఆశ్రయిస్తాం: సత్యాగ్రహ దీక్షలో ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం 111 జీవోను యధాతథంగా కొనసాగించాలని అందుకు ప్రతిపక్ష పార్టీలన్నీ పోరాటం తీవ్రతరంచేయాలని వివిధ పక్షాల నేతలు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యానగర్‌లోని బిసి భవన్‌లో సత్యాగ్రహదీక్ష నిర్వహించారు. దీనికి ఎంపి. ఆర్.కృష్ణయ్యతో పాటు కాంగ్రెస్ కిషాన్‌సెల్ అధ్యక్షులు కోదండరెడ్డి తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ 111 జీవో పరిరక్షణ ప్రధాన ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బిజెపిలో మరింత ధీటుగా పోరాడాలన్నారు. ఆపార్టీలు న్యాయం కోసం సుప్రీంకోర్టుకు వరకు వెళ్లకపోతే తామే సుప్రీంకు వెళ్ళి ఈ జిఒలను రక్షిస్తామని ప్రభుత్వ అవినీతిపై ప్రధాని ఫిర్యాదు చేస్తామన్నారు. కోదండరెడ్డి మాట్లాడుతూ ఈ జివోద్వారా హైదరాబాద్ పరిరక్షించబడ్డ వైనాన్ని తెలియజేస్తూ ఎన్నికలకు నాలుగు నెలల ముందే ఈప్రభుత్వం ఎత్తివేత నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం కేవలం అవినీతి కొరకు లక్షల కోట్ల దోపిడీకి నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్రభుత్వాధినేతలు, మంత్రులు, చెరుల పరిధిలో సొంత ఇళ్లు, ఫాంఫౌజ్‌లు కట్టుకుని వరదనీరు వస్తే అధికారులను బెది రించి తూములు వదులుతున్నారని మండి పడ్డారు. అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ మాట్లాడుతూ పర్యావరణాన్ని జీవశాస్త్రానికి విరుద్ధంగా 5నుంచి 50 లక్షల విలువైన దాదాపు లక్ష ఎకరాల భూములను కొని 10నుంచి 15కోట్లకు ఎకరా చొప్పున అమ్ముకోవడానికి వీలుగా ఈఅశాస్త్రీయ, ప్రమాదకర చర్యలకు ప్రభుత్వం పూనుకుందన్నారు. 1995లో జంటజలాశయాలు పర్యావరణ సమతుల్యత దెబ్బతినే నిర్మాణాలను ఉపక్రమిస్తున్న తరుణంలో సుప్రీం కోర్టులో వచ్చిన వ్యాజ్యంతో నాటి ప్రభుత్వానికి ఆదేశాలు రావడంతో పర్యావరణ, నీటిపారుదల నిపుణులు హైదరాబాద్ పరిరక్షణ కోణంలో నివేదక అమలు చేసి 111 జిఒ తెచ్చారన్నారు. కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నీల వెంకటేష్, లాల్ కృష్ణ, వేముల రామకృష్ణ, నందగోపాల్, మల్లేష్, అంజి, సుధాకర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న ఎంపి ఆర్.కృష్ణయ్య, కోదండరెడ్డి, ఎర్ర సత్యనారాయణ, గుజ్జ కృష్ణ తదితరులు

# గాంధీభవన్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలు

**టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్**

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గాంధీభవన్‌లో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఉదయం 10.30గంటలకు గాంధీభవన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నట్లు, 11 గంటలకు గన్‌పార్కు వద్ద ఉన్న అమరవీరులకు లోకసభ మాజీ స్పీకర్ మీరాకుమారి, కాంగ్రెస్ సీనియన్ నేతలు నివాళులు అర్పిస్తారన్నారు. 11.15గంటలకు నిజాం కళాశాల వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రాం విగ్రహం వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభం అవుతుందని, ఈ యాత్రను మీరాకుమారి ప్రారంభిస్తారన్నారు. ఈ పాదయాత్ర గన్‌ఫౌండ్రీ, ఆబిడ్స్ నెహ్రూ విగ్రహం నుంచి మొజాంజాహీ మార్కెట్ మీదుగా గాంధీభవన్‌కు చేరుకుంటుందన్నారు. అనంతరం గాంధీభవన్ ఆవిర్భావసభ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ముఖ్యులకు సన్మానం ఉంటుందన్నారు. ఈ కారనక్రమంలో రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రేతో పాటు సీనియర్ నాయకులు పాల్గొంటారన్నారు.

# పిడుగుపడి ఇద్దరు మృతి, ఇద్దరికి గాయాలు

## విరుపాపురంలో అలముకున్న విషాధఛాయలు

**హాలహర్వి,జూన్ 1,ప్రభాతవార్త :** పెళ్లికి వచ్చి మృత్యుఒడిలోకి చేరుకున్న సంఘటన కర్నూలు జిల్లా పర్యటన లోని హాలహర్వి మండలంలోని విరుపాపురం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు విరుపాపురం గ్రామానికి చెందిన కీర్తనగౌడ్ కుమారుడు పెళ్లికి కర్ణాటక రాష్ట్రం



శేఖర్‌గౌడ్,బసవరాజుగౌడ్‌ల మృతదేహాలను తీసుకెళ్తున్న గ్రామస్తులు

బళ్లారి జిల్లాకు చెందిన శేఖర్‌గౌడ్(31),శిరుగుప్ప తాలుక బొమ్మలాపురం గ్రామానికి చెందిన బసవరాజుగౌడ్(30),బళ్లారికి చెందిన తిమా మ్మరెడ్డి,హోస్పేటకు చెందిన బసవన్నగౌడ్‌లు నలుగురు గురువారం విరుపాపురం గ్రామంలో జరిగే కీర్తనగౌడ్ కుమారుడి పెళ్లికి వచ్చారు. పెళ్లి వేడుకలు ముగించుకుని భోజనాలు చేసి గ్రామశివారంలో ఉండే శ్రీ బలుగోట బసవేశ్వర స్వామి దేవాలయం దగ్గర ఉన్న చెట్టు కింద ఈ నలుగురు సేద తీర్చుకోవడానికి వెళ్లారు. అక్కడ చెట్టు కింద నిద్రిస్తూ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆ సమయంలో భారీగా ఉరుములు,మెరుపులు వచ్చాయి. ఈదురుగాలులు,భారీ వర్షం కురిసింది. భారీ ఉరుములు,మెరుపులకు నలుగురు వ్యక్తులు విశ్రాంతి తీసుకుంటున్న చెట్టుకు ఒక్కసారిగా పిడుగుపడింది. పిడుగు పడడంతో చుట్టుపక్కన ఉన్న ప్రజలు భయభ్రాంతులకు గురై కేకలు వేసుకుంటూ పరుగులు తీశారు. ఆ చెట్టు కింద విశ్రాంతి తీసుకుంటున్న ఉత్తనూరు గ్రామానికి చెందిన శేఖర్‌గౌడ్,బొమ్మలాపురం గ్రామానికి బసవరాజుగౌడ్‌లపై పిడుగు పడడంతో వారు అక్కడికక్కడే మృతిచెందారు. వారి పక్కనున్న తిమ్మారెడ్డి,బసవన్నగౌడ్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు సంఘటన స్థలానికి చేరుకుని హాలహర్వి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును అందుకున్న హాలహర్వి పోలీసులు హెడ్‌కానిస్టేబుల్ గిడ్డయ్యగౌడ్,పోలీస్ కానిస్టేబుల్ గోవర్ధన్,పంచాయతీ కార్యదర్శి నిరంజన్ కుమార్,విరుపాపురం సర్పంచ్ మోక మల్లిలు సంఘటన స్థలానికి చేరుకుని పిడుగుపాటుకు గల కారణాలు తెలుసుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన తిమ్మారెడ్డి,బసవన్నగౌడ్‌లను కూడా చికిత్స కోసం ఆదోని ఆసుపత్రికి తరలించారు. పిడుగుపాటుకు ఇద్దరు మృతిచెందడంతో విరుపాపురం గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి.

స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. అలాగే విరుపాపురం గ్రామంలో పిడుగుపాటుకు గురై శేఖర్‌గౌడ్, బసవరాజుగౌడ్‌లు మృతిచెందిన సంఘటన తెలుసుకున్న పత్తికొండ ఆర్డీఓ మోహన్‌దాస్,హాలహర్వి తహశీల్దార్ మల్లికార్జునస్వామిలు విరుపాపురం గ్రామానికి వెళ్లారు. పిడుగుపడిన స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను ప్రజలతో సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం రోజుల నుండి మండలంలో భారీగా ఉరుములు,మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయని కావున ఉరుములు,మెరుపులు భారీ వర్షాలు వచ్చినప్పుడు ప్రజలు చెట్టు కిందకు వెళ్లకూడదని తెలిపారు. చెట్టు కింద తలదాచుకుంటూ పిడుగుపడే అవకాశం ఉందని వారు తెలిపారు. ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు.

# ముత్యాలమ్మ కళ్యాణ మండపం ఆధునీకరణ

## నిరుపేదల సేవలకు ప్రాధాన్యత: తారక శ్రీనివాసులు



ముత్యాలమ్మ కళ్యాణమండపంను ఆకస్మికంగా తనిఖీ చేసిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,జూన్ 1 ప్రభాతవార్త**

శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద పీట వేస్తున్నామని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మ ఆలయ పరిసరాలను ఆయన ఆకస్మికంగా తనికీ చేసారు. మంగళ,శుక్రవారాల్లో ఇక్కడ అమ్మవారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహిస్తారు. పట్టణంలోని పలు ప్రాంతాలకు చెందిన మహిళలు విశేష సంఖ్యలో హాజరౌతారు. ఇక్కడ ధర్మకర్తల మండలిగా చైర్మెన్ బాధ్యతలు చేపట్టిన తరువాత పలు అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో నిరుపేదలకు ఎంతో ఉపయోగపడే 'కళ్యాణ మండపాన్ని' రూ.34లక్షలతో ఆధునీకరణ పనులు చేపట్టుటకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారు. ఈ పనులను గురువారం చైర్మెన్ ఆకస్మికంగా తనిఖీ చేసారు.

**అభివృద్ధికి పెద్ద పీట:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. గురువారం ముత్యాలమ్మ కళ్యాణమండపం పనులను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ గతంలో వరదరాజస్వామి ఆలయ ప్రాంగణంలో నిరుపేదలకు తక్కువ బాడుగతో అందిస్తున్న కళ్యాణ మండపం పడగొట్టారని అయితే నేడు నిరుపేదలకు దేవస్థానం అతి తక్కువ బాడుగకు అందిస్తున్న ముత్యాలమ్మ కళ్యాణ మండపంలో సకల సదుపాయాలు కల్పించుటకు నిర్ణయించి రూ.34లక్షలు కేటాయించి పనులు చేపడుతున్నామన్నారు. ఈ కళ్యాణ మండపాన్ని 2003లో నిర్మించారన్నారు. తరువాత పాలకులుకానీ, అధికారులు పట్టించుకోలేదన్నారు. ఈ నేపధ్యంలో తాను పరిశీలించిన తరువాత ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి పనులు చేపట్టామన్నారు. ఇక్కడ చూపరులను ఆకట్టుకునే రీతిలో గ్రైనేట్స్,స్టేయిన్ లెస్ స్టీల్‌తోపాటు నేడు భక్తులు కోరుకుంటున్నట్లు ఏసిలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఈ పనులు 45 రోజుల్లో పూర్తి చేయాలనే నిబంధనలతో కాంట్రాక్టర్‌కు అప్పగించినట్లు వివరించారు. ఈ పరిశీలనలో చైర్మెన్‌తో పాటు ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఎఇఇ పవన్ కుమార్, పసుపులేటి కామేశ్వరరావు, కాంట్రాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, పట్టణ ప్రముఖులు పి ఎం చంద్ర, వేలూరు రమేష్, ఆలయ పూజారి పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్‌కు నీలం సంజీవరెడ్డి పేరు పెట్టాలి - నేతల విజ్ఞప్తి

**అనంతపురం, జూన్ 1 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం నగరంలోని టవర్‌క్లాక్ వద్ద నూతనంగా 315 కోట్లతో నిర్మించిన నాలుగు లైన్ల ఫ్లైఓవర్ బ్రిడ్జికి మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి పేరు పెట్టాలని ఏడిసిసి బ్యాంకు మాజీ అధ్యక్షులు తరిమెల కోనారెడ్డి, బెస్త కార్పోరేషన్‌డైరెక్టర్ కెవి.రమణ, వైసీపీ నాయకుడు వెన్నపూస రామచంద్రారెడ్డిలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హోదాల్లో రాష్ట్రస్థాయిలో దేశ స్థాయిలో పని చేసి అనంతపురం జిల్లా పేరు జిల్లాకే గుర్తింపు తెచ్చిన నీలం సంజీవరెడ్డి చేసిన సేవలు గుర్తింపుగా క్లాక్ టవర్ వద్దబ్రిడ్జికు ఆయన పేరు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మాజీరాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి 27వ వర్ధంతి సందర్భంగా



అనంతపుంర నగరంలోని శ్రీకంఠం సర్కిల్‌లో ఉన్న నీలం సంజీవరెడ్డి విగ్రహానికి నాయకులు అభిమానులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా ఇల్లూరు గ్రామానికి చెందిన నీలం సంజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, లోక్ సభ స్పీకర్‌గా, భారత రాష్ట్రపతిగా పని చేసి ప్రజల మన్ననలు పొందిన వ్యక్తిగా గుర్తింపు పొందారని గుర్తు చేశారు. ఆ మహానీయుని గుర్తు చేసుకునే విధంగా భావితరాలకు స్పూర్తిదాయకంగా నిలిచేలా క్లాక్ టవర్ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జికి ఆయన పేరు పె ట్టడం సమంజసమని వారు అభిప్రాయ పడ్డారు. జిల్లా వాసులు కోరుకున్నట్టుగా ఆయన పేరు పెట్టడం వల్ల చిరస్థాయిగా నిలిచిపోతాడని ఆశాభావం వ్యక్తం చేశారు. నీలం సంజీవరెడ్డి జిల్లా, రాష్ట్రం, దేశానికి చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ తరిమెల కోనారెడ్డి, వైకాపా నేతలు కెవి.రమణ, వెన్నపూస రామచంద్రారెడ్డి, నీలం అభిమానులు నీలకంఠేశ్వర, గురుమూర్తి, గొల్లారెడ్డి, తిరుపతయ్య, ఆదిరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, దస్తగిరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్కేయూ ప్రొఫెసర్ సుధాకర్‌బాబుకు తానా సభలకు ఆహ్వానం



**అనంతపురం, జూన్ 1 ప్రభాతవార్త బ్యూరో** అమెరికా దేంలో జులై 7, 8, 9 తేదీల్లో జరిగే తానా సభలకు అనంతపురం ఎస్కేయూ యూనివర్సిటీ ప్రొఫెసర్ సుధాకర్ బాబుకు ఆహ్వానం అందింది. తెలుగు అసోషియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా పేరుతో తన సభలను నిర్వహిస్తున్నారు. అమెరికాలోని పిలదిలిపియాలో జరుగు 23వ తానా సభలకు ప్రొఫెసర్ సుధాకర్‌బాబుకు స్పెషల్ గెస్ట్‌గా హాజరు కావాలని ఆహ్వానం అందింది. తానా అధ్యక్షులు ఆంజనేయ చౌదరి, 23వ తానా సభల కోఆర్డినేటర్ రవి పొట్లూరు నుంచి ఈ మేరకు సుధాకర్‌బాబుకు ఆహ్వానం అందింది.

## రాజేష్‌ది ఆత్మహత్య అయిఉండొచ్చు

### అనూనం వ్యక్తంచేసిన రాచకొండ సిపి చౌహాన్

**హైదరాబాద్ (మన్సూరాబాద్), జూన్ 1, ప్రభాతవార్త:** హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన రాజేష్ ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ అనుమానం వ్యక్తం చేశా రు. ఎల్‌బినగర్ సిపి క్యాంపు కార్యాలయంలో సిపి మీడియాతో మాట్లాడుతూ యేడాది క్రితం ఒక మిస్డ్ కాల్ వలన రాజేష్, హయత్‌నగర్‌కు చెందిన ప్రభుత్వ టీచర్ సుజాత మధ్య పరిచయం పెరిగి వివాహేతర సంబంధానికి దారితీసిందన్నారు. కొంతకాలంగా సుజాత ప్రవర్తనపై కుటుంబసభ్యులకు అనుమానం వచ్చింది. ఐతే గత నెల 24వ తేదీ రాత్రి సుజాత ఆత్మహత్యకు యత్నించగా తొలుత ఆమెను దగ్గరలోని ఆసుపత్రిలో చేర్పించి తర్వాత అవేర్ గ్లోబల్ ఆసుపత్రిలో చేర్పిం చారు. సుజాతకు ఫోన్‌చేసినా సమాధానం రాకపోవ డంతో మరుసటి రోజు సాయంత్రం సుజాత ఇంటి సమీపంలో ఏమి జరిగిందని చుట్టుపక్కల వారితోపాటు సుజాత కుమార్తెను రాజేష్ వాకబుచేసి తిరిగి వెళ్లి పోయాడు. మళ్లీ 26న సుజాత ఇంటి సమీపంలో తచ్చాడడంతో అనుమానంతో సుజాత కూతురు తన స్నేహితుడైన వంశీతో పాటు సోదరుడు జయచంద్రకు విషయం తెలిపింది. జయచంద్ర అతని స్నేహితుడు జస్వంత్ బైక్‌పై వెళ్లారు. తమ ఇంటి సమీపంలోని కుంట్లూర్ రోడ్‌లోని చాయ్ దుకాణంలో ఉన్న రాజేష్‌ను గుర్తించి ముగ్గురు ప్రశ్నించి, అతని వద్ద ఉన్న ఫోన్‌ను తీసుకుని పరిశీలించారు. ఆ వెంటనే కోపంతో జయ చంద్ర రాజేష్ చెంపపై కొట్టాడు. ద్విచక్రవానంపై రాజేష్‌ను ఎక్కించుకుని సూర్యనగర్ కాలనీకి తీసుకెళ్లి హెచ్చరించి వెళ్లిపోయారు. గత నెల 29న అదే ప్రాంతంలోని సిఎస్ఆర్ కాలనీలో నివసించే వెంకటేశ్వర్లు కుంట్లూర్‌లో వాకింగ్ చేస్తుండగా దుర్వాసన రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన హయత్‌నగర్ పోలీసులు విచారించారు.

**ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చు: సిపి**

ఫోరెన్సిక్ నివేదిక ఆధారంగా రాజేష్ ఒంటిపై ఎలాంటి గాయాలు లేవని, ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడనే అనుమానం తమకు ఉందని సిపి చౌహాన్ తెలిపారు. రాజేష్ మృతి చెంది 48 గంటలు అయినం దున ఆత్మహత్య అనేది ఇంకా నిర్ధారణకు రాలేదన్నారు. పూర్తిగా అన్ని నివేదకలు వచ్చిన తర్వాత హత్యా లేక ఆత్మహత్య అనేది తెలు స్తుందన్నారు. హయత్‌నగర్‌కు చెందిన సజాత, రాజేష్‌ల మృతి చెందిన క్రమంలో సిసి టీవి ఫుటేజ్‌లే కీలకంగా మారాయి, దీంతో ఇరువురు ఒక అభిప్రాయంతోనే ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని పోలీసులు నిర్ధారణకు వచ్చారు.

## కెసిఆర్‌ను గద్దె దించాల్సిన సమయం ఆసన్నమైంది

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ పేరు చెప్పి సిఎం కెసిఆర్ ప్రజలను మోసం చేసారని, మోసపు మాటలతో మభ్యపెట్టే పథకాలతో మోసం చేసి గద్దెను ఎక్కారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. పదేళ్లలో ప్రజలు కెసిఆర్ మోసాలను గమనించారని, కెసిఆర్‌ను గద్దె దించాల్సి న సమయం ఆసన్నమైందన్నారు. ఈమేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ, ఆరు దశాబ్దాల ప్రత్యేక రాష్ట్ర కాంక్షను కాంగ్రెస్ పార్టీ, సోనియాగాంధీ నెరవేర్చారన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేయబోతున్న కార్యక్రమాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. తెలంగాణ పేరుతో మోసం చేశారన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ ఇల్లు, ఇంటికో ఉద్యోగం అంటూ అనేక పథకాల హామి ఇచ్చి మోసం చేశారన్నారు.

## కెసిఆర్ కాగితం పులి.. ఆయన కథ ముగిసింది : గద్దర్

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** కెసిఆర్ ఎక్కడ పోటీ చేసినా .అక్కడికి వెళ్లి ఆయనకు వ్యతిరేకంగా పాటపాడతానని ..ఆయన ఒక కాగితపు పులి అని ..ఆయన ఎరా ముగిసిందంటూ ప్రజా గాయకుడు గద్దర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజా సంఘాలు, పార్టీలన్నీ పార్టీలకు అతీతంగా కలిసి కెసిఆర్‌ను కూలుద్దాం అని పిలుపునిచ్చారు. ఈమేరకు గురువారం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'పదేండ్ల తెలంగాణను దండుకున్నది ఎవరు ? దగాపడ్డది ఎవరు ? అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి గద్దర్‌తోపాటు మాజీ ఎంపి బూరనర్సయ్యగౌడ్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ ,ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, తదితరులు హాజరై ప్రసంగించారు. ప్రజల కోసం తాను ఏమీ చేయలేకపోయానని ..ప్రజలంతా తనను క్షమించాలని గద్దర్ కోరారు. తెలంగాణను బాగు చేసుకోవాలంటే ..అన్నివర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే అందరం కలిసి కెసిఆర్‌ను గద్దె దించాలన్నారు. కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ మాట్లాడుతూ తన రాజకీయం కోసం కెటిఆర్ నటిస్తూ రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నాడన్నారు.

## దిక్కులేని పశు వైద్యశాలలు - పట్టిపీడిస్తున్న మందుల కొరత

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త** రాష్ట్రంలోని పశువుల ఆసుపత్రుల పరిస్థితి దయనీయంగా తయారైంది. వివిధ జిల్లాల్లో పశువులకు వైద్య సేవలు అంతంత మాత్రంగానే అందుతున్నాయనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. నిధులు చాలిననినవిడుదల చేయకపోవడంతో ఆసుపత్రులు మొక్కుబడిగా పనిచేస్తున్నాయి. చాలా ఆసుపత్రుల్లో మందుల కొరత తీవ్రంగా ఉంది. ప్రధానంగా వైద్యులు, సిబ్బంది, మందుల కొరత కారణంగా పూర్తి స్థాయిలో చికిత్స అందడం లేదు. ఆవులు, బర్రెలు, మేకలు, గొర్రెలు, ఎద్దులు, గేదెలు తదితర వాటికి ఏదైనా సమస్య వచ్చి వెటర్నరీ ఆసుపత్రులకు తీసుకెళితే అక్కడ మందులు ఉండడం లేదు. హాస్పిటళ్లకు జీవాలను తీసుకెళితే మందులు రాసి బయట కొనుక్కోమని సిబ్బంది చెబుతుండటంతో రైతులపై ఆర్థిక భారం పడుతోంది. అత్యవసర సమయాల్లో సైతం అందచేయాల్సి న మందులు కూడా లేకపోవడంత ప్రైవేటు మెడికల్ షాపులలో కొనుగోలు చేయాల్సి న పరిస్థితులు ఉన్నాయి. కేవలం నట్టల నివారణ మందులు మినహా ఇతర వైద్య సేవలు దాదాపుగా అందుబాటులో లేవని రైతులు చెబుతున్నారు. వివిధ జిల్లాల్లో వెటర్నరీ డాక్టర్లు, ఇతర సిబ్బంది, అటెండర్లు తగినంత మంది లేకపోవడంతో ముఖ్యంగా ఇంటర్నల్ ఏరియాలు, తండాలకు సరైన పశు వైద్యం అందడం లేదని వాపోతున్నారు. రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి, గోదావరిఖని, మంథనిలో ఏరియా, 10 ప్రైవమరీ, 7 సబ్ సెంటర్లు ఉండగా, 5గురు డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ జిల్లాల్లో 39 వెటర్నరీ హాస్పిటల్స్, సబ్ సెంటర్లు ఉండగా 24 మందే డాక్టర్లు ఉన్నారు. 44 అటెండెంట్ పోస్టులకు 16 మంది మాత్రమే ఉన్నారు. జిల్లాకు ఏటా అరకొరకగా 17 నుండి 25 లక్షల రూపాయల వరకూ గ్రాంటును ఇస్తున్నా అవి ఏ మూలకూ సరిపోవడం లేదని వైద్యులు అంటున్నారు. జిల్లాలోని చాలా ఆసుపత్రుల్లో యాంటీ బయోటిక్, లివర్ టానిక్‌లు, ఫీడ్ సప్లిమెంట్‌లు, నట్టల నివారణ మందులు దొరకడం లేదని ఆందోళన చెందుతునా్రు. అదేవిధంగా ఆదిలాబాద్ జిల్లాలో 44 పశువుల ఆసుపత్రులు ఉండగా, అందులో 10 వరకూ అసౌకర్యాలతోనే కొట్టుమిట్టాడుతున్నాయి. చాలా చోట్ల ఆసుపత్రులు అద్దె, తాత్కాలిక భవనాల్లో కొనసాగుతున్నాయి. జిల్లా కేంద్రంలోని పశు వైద్యశాల భవనం శిధిలావస్తకు చేరుకుని కూలిపోయే పరిస్థితి నెలకొందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది సొంత భవనం అయినా స్లాబు మూడేళ్ల క్రితం కూలిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఐదారు సంవత్సరాల క్రితమే భవనం శిధిలావస్థకు చేరుకున్నా నూతన భవన నిర్మాణం గూర్చి పట్టించుకోవడం లేదు. జిల్లా కేంద్రంలోనే ఈ పరిస్థితి ఉంటే ఇక మండలాలు, ఇతర మారుమూల గ్రామాల్లో ఉన్న పశు వైద్య శాలలు మరింత దయనీయంగా ఉన్నాయి.

## నీలంకు ఘనంగా నివాళులు



**అనంతపురం, జూన్ 1 ప్రభాతవార్త బ్యూరో** దివంగత నేత భారత మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి 27వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం అనంతపురం నగరంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు డాక్టర్ శైలజానాథ్ ప్రత్యేకంగా నీలం సంజీవరెడ్డికి నివాళులు అర్పించారు. స్థానిక శ్రీకాంత్‌సర్కిల్‌లోని నీలం సంజీవరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వైనార్టీ సెల్ అధ్యక్షులు దాదాగాంధీ, అనంతపురం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, ఇతర వివిధ హోదాల్లో నీలం సంజీవరెడ్డి, పనిచేసి జిల్లాకి ఎంతో గుర్తుకు తెచ్చారని, సింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం ఇల్లూరులో పుట్టిన నీలం సంజీవరెడ్డి దేశ స్థాయిలో రాణించడం విశేషమని నేతలు కొనియాడారు.

## 11న లక్ష మందితో కొత్తగూడెంలో ప్రజాగర్జన బహిరంగ సభ

### సిపిఐ నేత కూనంనేని

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11న లక్ష మందితో ప్రజాగర్జన పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్టు సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ప్రజలెదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీర్చాలని డిమాండన చేశారు. అలాగే పార్లమెంటు ఎన్నికల నాటికి బీజేపీని ఓడించడానికి రాష్ట్రంలోని లౌకిక పార్టీలన్నీ ఒకేతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్యపద్మ, శ్రీనివాస్, శంకర్‌తో కలిసి కూనంనేని గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో మీడి యాతో మాట్లాడారు. తెలంగాణ దశిబ్ధి ఉత్సవాల సందర్భంగా జూన్ 5న తాము బహిరంగ సభను నిర్వహించ తలపెట్టిన ప్రాంతంలోనే సింగరేణి విద్యుత్ డేను నిర్వ హిస్తుండటంతో .. తమకు జూన్ 4న గ్రౌండ్ ఇవ్వడానికి సింగరేణి అంగీక రించకపోవడంతో .. తప్పని సరి పరిస్థితుల్లో ప్రజాగర్జన బహిరంగ సభను జూన్ 4 నుంచి వాయిదా వేసుకొని 11న నిర్వహిస్తు న్నట్టు తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ అవతరణ దినోత్సవాలను నిర్వహించ నున్నట్టు కూనంనేని సాంబశివరావు మీడియాకు తెలిపారు.

# తెలంగాణ ఆచరిస్తుంది... దేశం అనుసరిస్తుంది

## పదేళ్లకు చేరిన తెలంగాణ ప్రగతి ప్రస్థానం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 1:** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావంతో పాటు స్వయం పాలన కూడా అదే రోజు ప్రారంభం కావడం చారిత్రక సందర్భం. స్వరాష్ట్రంలో మొట్టమొదటి ముఖ్యమంత్రిగా ఉద్యమ సారధి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పదవీ ప్రమాణం చేశారు. 2 జూన్ 2014 నాటి నుంచి స్వయం పాలనలో మొదటి అడుగు పడింది. ఉద్యమ ఆకాంక్షలకు తెలంగాణ 2 జూన్,2023 వరకు తొమ్మిదేండ్లు పూర్తి చేసుకుని పదేండ్లలో అడుగిడనున్నది. ఈ మేరకు సిఎం కెసిఆర్ డాక్యుమెంట్‌ను విడుదల చేసింది. సిఎం కెసిఆర్ దార్శినిక పాలన,ప్రగతి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజా జీవితాల్లో గుణాత్మక మార్పు వచ్చింది.

నేడు తెలంగాణ అభివృద్ధి,సంక్షేమాల్లో ఒక మోడల్‌గా దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. బంగారు తెలంగాణ నిర్మాణం దిశగా ప్రారంభమైన ఈ పయనం దేశానికే కాదు మానవ సమాజానికి ఎన్నో పాఠాలను నేర్పింది. ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాజనీతిని కనబరుస్తూ పనిచేస్తే ఎలాంటి ఫలితాలు సాధించవచ్చో తెలిపేందుకు తెలంగాణ ప్రగతి ఒక కొలమానం. నేడు తెలంగాణలో సబ్బండ వర్గాలు జీవితాల్లో వెల్లివిరిస్తున్న సుఖసంతోషాలే అందుకు నిదర్శనం. కెసిఆర్ సారధ్యంలో మొదట తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆర్థిక అస్థిరత,అభద్రతను ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాల్లోని వారికి ఆసరా పథకంతో సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. 3.5 కోట్ల జనాభా ఉన్న రాష్ట్రంలో 44,12,882 మందికి ప్రతి నెల ఆసరా పెన్షన్లు అందుతున్నాయంటే మామూలు విషయం కాదు. నాటి నుంచి 10 వసంతంలోకి అడుగిడే వరకు అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా దేశమే అచ్చెరువొందే రీతిలో పలు పథకాలను అమలు చేస్తూ కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ సంక్షేమ రంగంలో స్వర్ణయుగాన్ని లఃంచింది. కళ్యాణలక్ష్మీ,షాదీముబారక్, రైతుబంధు,రైతు భీమా, వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్,కెసిఆర్ కిట్, కెసిఆర్ న్యూట్రీషన్ కిట్, బర్రెల పంపిణీ,గొర్రెల పంపిణీ, చేప పిల్లల పంపిణీ,ఆత్మగౌరవ భవనాలు,ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు, సెలూన్లకు ఉచిత విద్యుత్ సరఫరా, గిరిజన తండాలకు గ్రామ పంచాయతీ హోదా, గురుకులు,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీలు,బ్రాహ్మణులకు ఉన్నత విద్యార్జనకై ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు,మిషన్ కాకతీయ,మిషన్ భగీరథ వంటి ప్రతిష్ఠాత్మక పథకాలతో ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పే లక్ష్యంగా ప్రభుత్వం ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నది. తెలంగాణ మోడల్‌గా నిలిచిన తెలంగాణ ఆచరిస్తున్న పలు కార్యక్రమాలను,పథకాలను దేశంలోని అనేక రాష్ట్రాలతో పాటు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నది. సిఎం కెసిఆర్ సారథ్యంలో స్వరాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం సాధించిన వ్యవసాయరంగ ప్రగతి నేడు దేశానికే దిక్సూచీగా నిలిచింది. తెలంగాణ వ్యవసాయ రంగం వ్యవసాయాధారిత భారత దేశానికి ఒక నమూనా మార్పును తెచ్చింది. సిఎం కెసిఆర్ రైతుల గుండెల్లో రైతుబంధావుడిగా కొలువై వుండటం వెనక 60 ఏండ్ల తన్లాటకు సమాధానంగా ఉంది. నేడు తెలంగాణలో దళితులు,గిరిజనులు సంక్షేమ శిఖరాన నిలిచి ప్రగతి ఫలాలను అనుభవిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో వెనుకబడిన తరగతులు ఒకోక అడుగు ముందుకు వేస్తూ ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు. గంగాజమున తెహజీబ్‌కు నిలయమైన తెలంగాణలో మైనారిటీలు దేశంలో మరెక్కడా లేని విధంగా భరోసాతో ప్రగతి పథంలో దూసుకుపోతున్నారు. తెలంగాణ వస్తే ఏమొచ్చిందని అడిగినోళ్లకు... నేడు తెలంగాణ రాష్ట్ర అవిష్కరిస్తున్న అద్భుత విజయాలే సాక్ష్యంగా నిలుస్తున్నాయి.

దేశంలో మరే రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా రూ.50వేల కోట్లకు పైగా నిధులతో పలు రకాల ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నది. పదేళ్లకు చేరుకున్న స్వరాష్ట్ర పాలనాకాలంలో దాదాపు 5లక్షల కోట్ల రూపాయలను ఆసరా పించన్లు, సహా పలు రకాల ఇతర సంక్షేమ పథకాల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఇది పేదల్లో అర్థిక భరోసాను ఆత్మగౌరవాన్ని నింపాయి.

దళితబంధు రూ.10లక్షల గ్రాంటును ఉచితంగా అందిస్తున్నది. దేశంలోనే అతిపెద్దదైన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు. తెలంగాణ సచివాలయానికి అంబేద్కర్ పేరును సిఎం కెసిఆర్ పెట్టి, ఏప్రిల్ 30న నూతన సచివాలయాన్ని ప్రారంభించారు.

గిరిజనులకు ప్రత్యేకంగా ఆత్మగౌరవ భవనాలు నిర్మించారు. ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. సెలూన్లకు ఉచిత విద్యుత్, నాయీ బ్రాహ్మణులకు చేయూత నిచ్చారు. అగ్రవర్ణాలలో పేదల సంక్షేమంపై సర్కార్ దృష్టి సారించింది.

## గడిచిన 9 యేళ్లలో మద్యం విక్రయాలపై రూ.2 లక్షల కోట్ల రాబడి

### ఏటా భారీగా ఖజానాకు పెరుగుతున్న ఆదాయం

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త** బి తెలంగాణ రాష్ట్ర ఖజానాకు ప్రధాన ఆదాయ వనరుగా మద్యం విక్రయాలు మారాయి. రాష్ట్రంలో వాణిజ్య పన్నుల శాఖ ద్వారా అత్యధికంగా ఆదాయం వస్తుండగా, ఆ తర్వాత స్థానంలో ఎక్సైజ్ శాఖ నిలిచింది. ఏటా మద్యం విక్రయాల ద్వారా లభించే ఆదాయం భారీగా పెరుగుతూ వస్తోంది. ప్రతీ ఏడాది 3 వేల కోట్ల రూపాయల నుండి 5 వేల కోట్ల రూపాయల వరకూ మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పెరుగుతూ వస్తోంది. రాష్ట్రంలో గడిచిన తొమ్మిదేళ్లలో మద్యం అమ్మకాల ద్వారా తెలంగాణ సర్కార్‌కు దాదాపు 2 లక్షల కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరింది. 2014-15 ఆర్థిక సంవత్సరంలో 10,833 కోట్ల రూపాయలుగా ఉన్న ఎక్సైజ్ శాఖ ఆదాయం 2022-23 సంవత్సరానికి దాదాపు 35 వేల కోట్ల రూపాయకు చేరింది. మద్యం విక్రయాల ద్వారా 2014-15 ఆర్థిక సంవత్సరంలో 10,833 కోట్ల రూపాయలు చొపుప్న రాష్ట్ర ఖజానాకు రాబడి రాగా, తదుపరి సంవత్సరం 2015-16లో 12,760 కోట్ల రూపాయలు, 2016-17లో 14,184 క్టోల రూపాయలు, 2017-18లో 17,597 కోట్ల రూపాయలు, 2018-19లో 20,959 కోట్ల రూపాయలు, 2019-20లో 22,605 కోట్ల రూపాయలు, 2020-21లో 27,888 కోట్ల రూపాయలు, 2021-22 ఆర్థిక సంవత్సరంలో 32,859 కోట్ల రూపాయలు మేర తెలంగాణ ప్రభుత్వానికి ఆదాయం లభించింది. రాష్ట్ర వ్యాప్తంగా రోజుకు దాదాపు 90 నుండి 100 కోట్ల రూపాయల వరకూ విలువైన మద్యం విక్రయాలు జరుగుతున్నాయి.

ఈ నేపధ్యంలో 2022-23 ఆర్థిఖ సంవత్సరంలో 35,145.10 కోట్ల రూపాయల విలువైన 3.52 కోట్ల లిక్కర్ కేసులు, 4.79 కోట్ల బీరు కేసులు అమ్మకాలు జరిగాయి. మద్యంపై రాష్ట్ర ప్రభుత్వం విధించే వ్యాట్, ఎక్సైజ్ సుంకంతో పాటు, లైసెన్స్‌ల ఫీజు, సిట్టింగ్ రూమ్‌ల అనుమతులు, ప్రత్యేక వేడుకలకు ఇచ్చే అనుమతుల ఫీజులు తదితర వాటి ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతోంది.

# 'నేను స్టూడెంట్ సర్'తో ఆడియెన్స్ థ్రిల్ ఫీలవుతారు: బెల్లంకొండ గణేష్

స్వాతిముత్యం సినిమాతో సక్సెస్‌ఫుల్‌గా అరంగేట్రం చేసిన యంగ్ హీరో బెల్లంకొండ గణేష్, నేను స్టూడెంట్‌సర్ తో థ్రిల్ ఇవ్వటానికి సిద్ధమవుతూన్నరు. రాకేష్ ఉప్పలపాటి ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్స్ నాంది సతీష్‌వర్మ ఈచిత్రాన్ని నిర్మించారు.. అవంతిక దస్సాని ఈచిత్రంలోహీరోయిన్‌గా నటిస్తోంది. జూన్ 2న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. హీరో బెల్లంకొండ గణేష్ మాట్లాడుతూ, ఈచిత్రం మంచి సినిమా అన్నారు చాలా మంచి టెక్నీషియన్లు, నటీనటులు




కలసి చాలా ప్యాషన్‌తో ఈసినిమా చేశామన్నారు.. ప్యాషన్‌తో వర్క్‌చేసిన టీంకు మంచి సక్సెస్ వస్తే మరిన్ని ఇలాంటి మంచి సినిమాలు వస్తాయని భావిస్తానని అన్నారు.. ఈసినిమాను థియేటర్‌లోకి వచ్చి చూస్తే థ్రిల్‌ఫీలవుతారని అన్నారు.. మంచి థియేటర్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందన్నారు.. దర్శకుడు రాకేష్ మాట్లాడుతూ, నేను దర్శకుడిగా ఇక్కడ ఉండటానికి కారణం పిఆర్వో వంశీ అన్న శేఖర్ అన్న నిర్మాత బెల్లంకొండ సురేష్‌గారే అన్నారు.. ముందుగా వారికి ధన్యవాదాలు అన్నారు. నిర్మాత నాంది సతీష్ వర్మ మాట్లాడుతూ, ఈచిత్రానికి పనిచేసిన నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎంతో గొప్పగా సహకరించారన్నారు.. ఎంటర్‌టైన్‌మెంట్, థ్రిల్ ఉంటుందన్నారు.. అందరికీ నచ్చుతుందన్నారు. కార్యక్రమంలో కృష్ణచైతన్య తదితరులు మాట్లాడారు.

# ప్రేమ చరిత్ర కృష్ణ విజయం' ట్రైలర్

నటశేఖరుడు సూపర్‌స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా ఆయన నటించిన ఆఖరి చిత్రం ప్రేమచరిత్ర కృష్ణ విజయం చిత్రం ట్రైలర్‌ను గురువారం ప్రసాద్ ల్యాబ్స్‌లో ఆవిష్కరించారు.. అంబ మూవీ పతాకంపై కన్నడలో పలు చిత్రాలకు దర్శకత్వం వహించి ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్న హెచ్.మధుసూదన్ ఈచిత్రానికి దర్శకత్వం వహించారు.. శ్రీపాద్ హంచాటే నిర్మాత. ఈచిత్రం అన్ని





కార్యక్రమాలు పూర్తిచేసుకుని జూన్‌లో విడుదల కానుంది.. ఈసందర్భంగా ట్రైలర్ రిలీజ్ వేడుకలో కృష్ణ పర్సనల్ మేకర్‌మ్యాన్ మాధవరావు, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, లయన్ సాయి వెంకట్, సీనియర్ జర్నలిస్టు వినాయకరావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. మాధవ రావు మాట్లాడుతూ, గత నాలుగు రోజులుగా కృష్ణగారి జయంతి వేడుకలు బ్రహ్మాండగా జరుగుతున్నా యన్నారు. ఈచిత్రం ట్రైలర్ చూశానని, కృష్ణగారు చాలా గ్లామర్‌గా ఉన్నారని అన్నారు.. ఎనర్జిటిక్‌గా నటించారన్నారు.. కచ్చితంగా ఈచిత్రం మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. కృష్ణగారి అభిమానులు ఈచిత్రాన్ని ఆదరి ంచాల్సిందిగా కోరుతున్నానని అన్నారు. యశ్వంత్ సుహాసిని జంటగా నటించిన ఈచిత్రంలో మెగా బ్రదర్ నాగబాబు, ఆలీ, ఎమ్మెస్ నారాయణ నటించారు.

# 'సాక్షి' టీజర్ రిలీజ్



సూపర్‌స్టార్ కృష్ణ ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ నుంచి వచ్చిన హీరో శరణ్ కుమార్ నటిస్తున్న సినిమా సాక్షి... శివ కేశనకుర్తి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈసినిమాను ఆర్‌యు రెడ్డి అండ్ బేబీ లాలిత్య సమర్పణలో రూపొందిస్తున్నారు.. శ్రీ వెన్నెల క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం3గా మునగాలసుధాకర్‌రెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఓవైపు షూటింగ్ చేస్తూనే మరోవైపు ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు.. తాజాగా సూపర్ స్టార్‌కృష్ణ జయంతి సందర్భంగా ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు.. ఆసక్తికర సన్నివేశాలతో పాటు యాక్షన్ పార్ట్‌ను చూపించారు. గంజాయి స్మగ్లింగ్ నేపథ్యం తో తెరకెక్కిన ఈచిత్రంలో కొత్త హీరో శరణ్‌కుమార్ ఫైట్స్‌ను ఇరగదీశాడని టీజర్ స్పష్టం చేస్తోంది.. గతంలో విడుదలైన ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింది.. హీరోయిన్‌గా జాన్వీర్ కౌర్‌నటిస్తోంది.. నాగబాబు మెయిన్ విలన్‌గా ముఖ్యపాత్రలో కన్పించనున్నారు.. అజయ్, ఇంద్రజ, ఆమని, భారీ కాస్టింగ్‌తో ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. బీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. రిలీజ్ డేట్ వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.



# భోళా.. మానియా రాబోతోంది

వాల్తేరు వీరయ్య విజయంతో దూసుకుపోతున్న మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం మెహర్ రమేష్ దర్శకత్వంలో భోళాశంకర్ చిత్రంలో నటిస్తున్నారు.. రామబ్రహ్మం సుంకర భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.. భోళా మానియా జూన్ 4న విడుదలయ్యే మొదటి సింగిల్‌తో ప్రారంభం అవుతుంది.. మెగాస్టార్ చిరంజీవి అల్ట్రాస్టైలిష్ అవతార్‌లో కన్పించనున్నారు.. చిరు స్పోర్ట్స్ షేడ్స్‌తో స్టార్ చిహ్నాలు ఉన్న ఆకుపచ్చ చొక్కా ధరించి, త్రిశూల్ ఆకారంలో చైన్‌ని తిప్పుతూ కన్పించారు.. అనిల్ సుంర ఎకేఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఈ కమర్షియల్ ఎంటర్‌టైనర్ భావోద్వేగాలు, ఇతర అంశాలు సమపాళ్లలో ఉంటాయి.. ఈచిత్రంలో తమన్నాహీరోయిన్‌గా నటిస్తోంది. కీర్తిసురేష్ చిరంజీవి సోదరిగానటిస్తోంది.. సుశాంత్ లవర్‌బాయ్‌గా కన్పించనున్నారు. ఈచిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# శ్రీనివాస్ బెల్లంకొండ కొత్త చిత్రం ప్రారంభం

మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్‌లతో ప్రేక్షకులను మెప్పించి తనకుంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న ప్రామిసింగ్ యంగ్ హీరో శ్రీనివాస్ బెల్లంకొండ, పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ బ్లాక్ బస్టర్ భీమానాయక్‌కు దర్శతక్వం వహించిన దర్శకుడు సాగర్ చంద్రతో చేతులు కలిపారు.. ఈచిత్రం యూనిక్ సబ్జెక్టుతో కూడిన యాక్షన్ ఎంటర్‌టైనర్, దర్శకుడు, శ్రీనివాస్ బెల్లంకొండ కొత్తలుక్, క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేయనున్నారు.. ప్రముఖ నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్‌పై రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో భారీ బడ్జెట్‌తో రూపొందనుంది.. రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.



హరీష్ కట్టా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.. గురువారం ప్రత్యేక అతిథులతో బిఎస్ఎస్ 10 మూవీ ఆఫీసులో పూజకార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది.. దర్శకుడు హరీష్ శంకర్ తొలిసన్ని వేశానికి క్లాప్ ఇచ్చారు.. దర్శకుడు పరశురామ్‌తో కలిసి మేకర్స్‌కు స్క్రిప్టును అందజేశారు.. దర్శకు డు పరశురామ్ కెమెరా స్విచ్చాన్ చేశారు.. ఈకార్యక్రమంలో అనిల్ రావిపూడి కూడ పాల్గొన్నారు. ఈచిత్రంలోకొంత మంది ప్రముఖ నటీనటులు కీలకపాత్రల్లో నటించనున్నారు.. భీమ్స్ సిసిరోలియా సంగీతం అందిస్తున్నారు.. జూన్ 2వ వారం నుంచి సినిమా రెగ్యులర్‌షూటింగ్ ప్రారంభం కానుంది.

# 'విమానం' ట్రైలర్ రిలీజ్



బస్తీలో ఉండే తండ్రీ కొడుకులు, పూటగడిస్తే చాలనుకునే చాలీచాలని సంపాదన, అలాంటి ఓ పేద కుటుంబంలోని ఉండే పిల్లాడుకి విమానం ఎక్కాలనే కోరిక పుడుతుంది..తండ్రి అవిటితనంతోబాధపడుతున్నప్పటికీ కొడుకు కోరికను తీర్చాలనుకుని రాత్రి పగలుకష్టపడతాడు. ఇది తండ్రీకొడుకుల మధ్య ఉండే ఎమోషన్.. దర్శకుడు శివప్రసాద్ యానాల మాట్లాడుతూ, అనుపమ పరమేశ్వరన్‌గారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.. ప్రతి ఒక్కరి జీవితాల్లో బలమైన భావోద్వేగాలు ఉంటాయని, అలాంటి ఎమోషన్స్‌ను బేస్‌చేసుకుని విమానం సినిమాను రూపొందించామన్నారు. జూన్ 9న ఈచిత్రం తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ అవుతుందన్నారు. నిర్మాతలు జీస్టూడియోస్, కిరణ్ కొర్రపాటి మాట్లాడుతూ, ట్రైలర్‌ను విడుదల చేసిన అనుపమ గారికి థాంక్స్ అన్నారు.. జూన్ 9న రిలీజ్ అవుతుందన్నారు.. సముద్రఖని, మాస్టర్ ధ్రువన్ నటిస్తున్నారు.

# నిఖిల్ 20 ఫస్ట్‌లుక్ రిలీజ్

హీరో నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా నిఖిల్ 20వ చిత్రం ఫస్ట్‌లుక్‌ను గురువారం విడుదల చేశారు.. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రాన్ని ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి స్వయంభూ అనే టైటిల్ పెట్టారు.. స్వయంభూ అంటే స్వయంగా ఉద్భవించిందని అర్థం... ఫస్ట్‌లుక్ పోస్టర్‌లోనిఖిల్



యుద్ధభూమిలో ఫెరోషియస్ వారియర్‌గా కన్పించారు.. పొడవాటి జట్టు, ఒకచేతిలో ఆయుధం, మరొక చేతిలో షీల్డ్‌తో పోరాటయోధుడిగా కన్పించారు.. నిఖిల్ గెటప్, మేకోవర్ అద్భుతంగా ఉంది.. ఈ ఏడాది ఆగస్టు నుంచి ప్రారంభం కానున్న ప్రాజెక్టు ఫస్ట్‌లుక్‌తో క్యూరియాసిటీని క్రియేట్ చేసింది.. నిఖిల్ కెరీర్‌లోనే అత్యంత భారీ సినిమాగా స్వయంభూ నిలవనుంది.. రవి బస్రూర్‌సంగీతం అందిస్తున్నారు..

# సైన్స్‌ఫిక్షన్ యాక్షన్‌గా 7:11 పిఎం

బలమైన కంటెంట్‌తో కూడిన విలక్షణమైన సినిమాలను చూడటానికి ప్రేక్షకులు ఆసక్తి చూపుతున్నారు. యంగ్ ఫిల్మ్ మేకర్స్ కథనంలోకొత్తదనంతో కూడిన యూనిక్ సినిమాలను ప్రయత్నిస్తున్నారు. సాహస్, దీపిక నటించిన చిత్రం 7:11 పిఎం.. చైతు మాదాల దర్శకత్వం వహించారు. ఆర్కస్‌ఫిల్మ్స్ పతాకంపై నరేన్ యనమదల, మాధురి రావిపాటి, వాణి కన్నెగంటి నిర్మించారు. ఈచిత్రం హైలీ స్క్రీన్‌ప్లేతో నడిచే కమర్షియల్ చిత్రం.. ఇది టైమ్ ట్రావెల్, ఇంటర్‌స్టెల్లార్ ట్రావెల్‌తో



డబ్బు, టైం బౌండ్ సంఘటనలు కూడిన క్రైమ్ డ్రామా. ఇండియా, ఆస్ట్రేలియాలోని వివిధ లొకేషన్లలో ఈసినిమా షూటింగ్ జరిగింది.. సినిమా కథ విషయానికొస్తే.. 1999లో ఒక ముఖ్యమైన రోజున, భవిష్యత్‌లో 400 సంవత్సరాల్లో వేరేగ్రహం నుంచి భవిష్యత్‌లో మానవుల మనుగడకు కీలమైన సమాధానాల కోసం హంసలదీవి అనే చిన్న ఇండియఫ్ టౌన్‌కి చేరుకుంటారు అదే రోజున ఆ టౌన్‌ని నాశనం చేయటానికి కొన్ని సంఘటనలు జరుగుతాయి.. ఇవన్నీ పాస్ట్ ఫేస్డ్ థ్రిల్లర్‌గా సీట్‌ఎడ్జ్ అనుభూతిని పంచుతాయి.. మేకర్స్ విడుదల చేసిన టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు మంచి ఆదరణ లభించింది.. ఈచిత్రం మొదటి సింగిల్ నీలా నన్నిలా పాట విడుదల చేసి మ్యూజికల్ జర్నీని ప్రారంభించారు. అనురాగ్ కులకర్ణి అద్భుతంగా పాడారు.. సాహస్, దీపిక మధ్య లవ్లీ కెమిస్ట్రీతో విజువల్స్ ఆకర్షణీయంగా ఉన్నాయి..

# 2018 మూవీ కలెక్షన్లు ఎవరూ ఊహించలేదు



ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై సెన్సేషనల్ హిట్ కొట్టి సూపర్ కలెక్షన్లు సాధిస్తున్న సినిమా 2018. తాజాగా మే 5న మలయాళంలోవిడుదలై అక్కడ రూ.150 కోట్ల మార్క్ టచ్ చేసి ఇండ్రస్ట్రీ హిట్‌గా నిలిచింది.. గతవారం తెలుగులో విడుదలై ఇక్కడ కూడ భారీ కలెక్షన్లు సాధిస్తోది.. సుమారుగా రూ.6కోట్ల మార్క్ టచ్ చేసింది... ఈసినిమా ప్రస్తుతం లాభాల్లో ఉంది. 2018లో కేరళను ముంచెత్తిన భీకర వరదలను ఆ వరదల్లో బాధితులు ప్రాణాలు కోసం వాళ్లుచేసిన పోరాటాల ఆధారంగా ఈచిత్రాన్నిరూపొందించారు.. దర్శకుడు జూడ్ అంథనీ జోసెఫ్ హృద్యమైన కథను తీసుకున్నారు.. ఈసందర్భంగా తెలుగు ఆడియెన్స్‌కు ధన్యవాదాలు తెలుపుతూ థాంక్స్‌మీట్ నిర్వహించారు.. కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ, నేను ఈసినిమా చూస్తున్నంత సేపు ఒక తుఫాన్‌లో ఉన్నట్టు అన్పించిందన్నారు. ఈసినిమాలో ఓన్లీ ఉద్వేగం ఉందన్నారు.. చందు మొండేటి మాట్లాడుతూ, ఈసినిమా చూశాక చాలా కాలం తర్వాత చప్పట్లు కొట్టానని అన్నారు.. ఫస్ట్‌టైం వర్షం మీద కోపం వచ్చిందన్నారు.. ఈసినిమా అంతా ఒక ఉద్వేగంతో నడుస్తుందన్నారు.. ఈసినిమాను ఈసినిమా ఇంత పెద్ద విజయం చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్ అన్నారు.. బన్నీవాసు మాట్లాడుతూ, నేను ఇలాంటి సినిమాలు తీసుకురావటానికి కారణం అరవింద్‌గారు అన్నారు .ఈసినిమా రిలీజ్ అయ్యాక ఎక్కడా లేని గౌరవం పెరిగిందన్నారు..




# కథను నమ్మి చేసిన చిత్రం



దీపక్ సరోజ్, వి యేశస్వి , శ్రీరాధా దామోదర్ స్టూడియోస్, విహాన్ అండ్ విహెచ్ క్రియేషన్స్ సిద్ధార్థ్ రాయ్ టీజర్‌ను విడుదల చేశారు.. టాలీవుడ్‌లోని దాదాపు అందరూ స్టార్ హీరోలతో పనిచేసిన పాపులర్ చైల్డ్ ఆర్టిస్టు యంగ్ హీరో దీపక్ సరోజ్ హీరోగా అరంగేట్రం చేస్తున్నారు. శ్రీరాధా దామోదర్ స్టూడియోస్, విహాన్‌అండ్ విహిన్ క్రియేషన్స్ పతాంకపై ప్రొడక్షన్ నెం1గా జయ అడపాక, ప్రదీప్‌పూడి, సుధాకర్ బోయిన సంయుక్తగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. హరీశ్ శంకర్, వంశీపైడిపల్లి వంటి పెద్ద దర్శకుల వద్ద పనిచేసిన వి.యేశస్వి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. తాజాగా టీజర్‌ను విడుదలచేశారు.. టీజర్ భగవద్గీత శ్లోకంతో ప్రారంభమై హీరో పాత్రను చాలా ఆసక్తికరంగా ప్రజెంట్ చేసింది.. హీరో పుట్టుకతో మేధావి, లాజిక్స్‌తో బతుకుతాడు.. లాజిక్స్‌తో తనకి ఎవరూ సాటిలేరు.. హీరోయిన్ తన్వి నేగి ద్వారా అతనికి నిజమైన ప్రేమ ఎదురవుతుంది.. ఈచిత్రం టీజర్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది.. దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య కార్తిక్ వర్మ దండు, నిర్మాత వంశీ, రైటర్ లక్ష్మీభూపాల తదితరులు పాల్గొన్నారు. శ్రీరామ్ ఆదిత్య మాట్లాడుతూ, సిద్ధార్థ్‌రాయ్ టీజర్ చాలా బాగుందన్నారు. దీపక్ సరోజ్ అద్భుతంగా చేశాడన్నారు.. తన్వి కూడ చక్కగా చేసిందన్నారు. కార్యక్రమంలో హీరో దీపక్ సరోజ్, దర్శకుడు యేశస్వి, లక్ష్మీభూపాల, తన్వినేగి, ప్రదీప్ పూడి మాట్లాడారు. త్వరలో చిత్రం విడుదల తేదీని ప్రకటిస్తామన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



# ఘనంగా వేంకటేశ్వరస్వామి వారి సంబరం





అత్తిలి - ప్రభాత వార్త : అత్తిలి మండలం ఈడూరు లో గల వరాల వేంకటేశ్వరస్వామి వారి కల్యాణోత్సవాలు సందర్భంగా వేంకటేశ్వరస్వామి వారి సంబరంను ఘనంగా నిర్వహించారు .స్వామి వారిని సింహ వాహనంపై ఉంచి ఊరేగింపు ఉత్సవాన్ని నిర్వహించారు .ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో భక్తులకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు .

## జిల్లా ఆర్ అండ్ బి సర్కిల్ ఎస్ఇ గా జి. జాన్ మోషే



ఏలూరు అర్బన్ ప్రభాతవార్త : ఏలూరు జిల్లా ఆర్ అండ్ బి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీరు గా జి. జాన్ మోషే గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు గురువారం ఆర్ అండ్ బి సర్కిల్ ఎస్ఇ జాన్ మోషే తొలుత జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆర్ అండ్ బి సర్కిల్ ఎస్ఇ జాన్ మోషే కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఇ జాన్ మోషే విజయవాడ నుండి బదిలీపై ఏలూరు రావడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు ఏలూరు జిల్లాకు ఆర్ అండ్ బి సర్కిల్ ఎస్ఇ గా పనిచేస్తున్న జి.వి. భాస్కరరావు క్వాలిటీ కంట్రోల్ సర్కిల్ విజయవాడకు బదిలీపై వెళ్లడం జరిగిందని చెప్పారు

## మహానాడు వేదికగా ప్రకటించిన ముందస్తు మ్యానుఫ్యాక్టో కు అపూర్వ ఆదరణ

## మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి




నిడదవోలు జూన్ 1 (ప్రభాతవార్త) : రాజమండ్రిలో జరిగిన మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పార్టీ తరపున ముందస్తుగా ప్రకటించిన మ్యానుఫ్యాక్టో అత్యంత ప్రజాదరణ పొందుతుందని మాజీ ఎమ్మెల్యే నిడదవోలు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బూరుగుపల్లి శేషారావు అన్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక కిలో రెండు రూపాయల బియ్యం పథకం, ప్రజల వద్దకే పాలన, మెట్ట ప్రాంతంలో ఉచితంగా బోర్లు తదితర సంక్షేమ పథకాలకు చిరునామాగా మారిందని ప్రజలందరి భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ చంద్రబాబు నాయకత్వంలో ప్రకటించిన మ్యానుఫ్యాక్టో ఎంతో ప్రజాదరణ పొందుతుందని అన్నారు. 18 నుండి 60 ఏళ్ల వయస్సు ఉన్న మహిళలకు నెలకు 1500 రూపాయలు ఆర్థిక సహాయం జిల్లా పరిధిలో ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం తల్లికి వందనం కింద బిడ్డలకు సంవత్సరానికి ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం, దీపం పథకం కింద ఏడాదికి మూడు ఉచిత సిలిండర్ ల పంపిణీ, ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయిల కనెక్షన్, బీసీలకు రక్షణ చట్టం ద్వారా అండగా నిలబడతామని తెలుపుతూ ప్రకటించిన మ్యానుఫ్యాక్టోపట్ల ప్రజలు అపూర్వ ఆదరణ చూపుతున్నారని ఆయన అన్నారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి అఖండ విజయాన్ని అందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.

# ఎన్టీఆర్ పేరు ఉంచాలి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ కార్యాలయ భవనానికి నందమూరి తారక రామారావు పేరును ఉంచాలని, దీనికి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పురపాలక సంఘ భవనంగా పేరు పెట్టడానికి కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేయడం సమంజసం కాదని చింతలపూడి మాజీ ఎ మ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ తీవ్రంగా విమర్శించారు. జంగారెడ్డిగూడెంలోని పట్టణ టీడీపీ కార్యాలయంలో గురువారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీరామకృష్ణ మాట్లాడుతూ టీడీపీ పాలనలో ఎన్టీఆర్ పేరుతో 2016 ఆగస్టు 27న ఆనాటి రాష్ట్ర మంత్రి పీతల సుజాత శంకుస్థాపన చేశారని, భవన నిర్మాణం పూర్తయిన తర్వాత 2019 ఫిబ్రవరి 13న ఎమ్మెల్యే పీతల సుజాత ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ రెండు కార్యక్రమాలను ఆనాటి మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలోనే జరిగాయని తెలిపారు. సీఎం జగన్ ప్రభుత్వం వచ్చి నాలుగేళ్ళయిందని, ప్రస్తుత మున్సిపల్ పాలకవర్గం వచ్చి రెండేళ్లు అవుతుందన్నారు. చెడు సంప్రదాయంతో ఉన్న సీఎం జగన్ వలె ఈ మున్సిపల్ పాలకవర్గం కూడా నడుచుకుంటుందని ఆరోపించారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును సీఎం జగన్ తొలగించడం దారుణమన్నారు. ఈ యూనివర్సిటీకి ఎన్టీరామారావు పేరుంటే ఆనాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి ఈ పేరుకు ముందు డాక్టర్ అని ఏర్పాటు చేయించారన్నారు. రాజశేఖర్‌రెడ్డి ఉచిత విద్యుత్ అందజేస్తే...జగన్ విద్యుత్‌కు మోటార్లు పెట్టిస్తున్నారని అవహేళన చేశారు. పురపాలక సంఘ భవనానికి ఎన్టీఆర్ పేరే ఉండే విధంగా తాము పార్టీ శ్రేణులతో ఆందోళన చేపడతామన్నారు. జిల్లా కలెక్టర్‌ను జిల్లా అధ్యక్షుడితో కలిసి ఇక్కడ జరిగిన అన్యాయాన్ని వివరిస్తామని తెలిపారు. జగన్ పాలనలో జ ంగారెడ్డిగూడెంలో సారా మృతులు 28మంది వరకు ఉంటే చంద్రబాబు వచ్చి వారిని పరామర్శించి ఆదుకున్నారన్నారు. ఏ ఒక్క మరణమైనా జరిగిందా ? అని ప్రశ్నించారు. మండల టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ, టీడీపీ నాయకులు బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, పరిమి సత్తిపండు, కౌన్సిలర్లు నంబూరి రామచంద్రరాజు, కరుటూరి రమాదేవిలు ప్రసంగించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు అల్లూరి రామకృష్ణ, తూటిగుంట రాము తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ భవనానికి రాజశేఖర్‌రెడ్డి నామకరణం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం నూతన పురపాలక సంఘ కార్యాలయ భవనానికి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పురపాలక సంఘ కార్యాలయంగా నామకరణం చేస్తూ బుధవారం జరిగిన పురపాలక సంఘ సాధారణ సమావేశంలో వైసీపీ కౌన్సిలర్ల హర్షధ్వానాల మధ్య తీర్మానించారు. సమావేశానికి చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అధ్యక్షత వహించారు. అజెండాలో 52వ అంశంగా ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టడంతో టీడీపీ కౌన్సిలర్లు నంబూరి రామచంద్రరాజు, కరుటూరి రమాదేవిలు తీవ్ర అభ్యంతరం తెలిపారు. రామచంద్రరాజు మాట్లాడుతూ గత టీడీపీ పాలకవర్గంలోనే ఈ నూతన భవనానికి డాక్టర్ నందూమరి తారక రామారావు పురపాలక సంఘ కార్యాలయంగా శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు జరిగాయన్నారు. గతంలో ఎన్టీఆర్ పేరు ఉంచాలని తీర్మానం జరిగిందని వివరించారు. నేడు ఆయన పేరు తీసివేసి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పేరు పెట్టడం సమంజసంగా లేదన్నారు. దీనిపై తాము టీడీపీ కౌన్సిలర్లు ముగ్గురు తెలగారపు జ్యోతి, కరుటూరి రమాదేవిలతో సహా సంతకాలు చేసి డిసెంట్ ఇస్తున్నామని ప్రకటించి, డిసెంట్‌ను చైర్‌పర్సన్ నాగలక్ష్మికి అందజేశారు. దీనిపై తాము త్వరలోనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని, అవసరమైతే ఆందోళన కార్యక్రమాలు టీడీపీ చేపడుతుందని హెచ్చరించారు. దీంతో మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి రామాంజనేయులు (అంజి), కౌన్సిలర్ పిపిఎన్.చంద్రరావులు తీవ్ర స్థాయిలో టీడీపీ కౌన్సిలర్లపై ధ్వజమెత్తారు. చంద్రరావు మాట్లాడుతూ గత పాలకవర్గంలో ఎన్టీఆర్ పేరును శిలాఫలకాలపై, భవనంపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి సరిపెట్టుకున్నారని అవహేళన చేశారు. కనీసం తీర్మానం కూడా చేయించుకోలేకపోయారని ఎద్దేవా చేశారు. తాము గత పాలకవర్గ తీర్మానాలన్నీ పరిశీలించామన్నారు. పురపాలక సంఘ భవనానికి పేరు లేకపోవడంతో ప్రజలు ఏ పేరుతో పిలవాలనే మీమాంస రావడంతో వైసీపీ కౌన్సిలర్లందరూ చైర్‌పర్సన్ రాజశేఖర్‌రెడ్డి పేరు పురపాలక సంఘ భవనానికి పేరు పెట్టాలని కోరామని, దీనికి ప్రజలు కూడా మద్దతు ప్రకటించారన్నారు. భవనంపై ఫ్లెక్స్ పెట్టి సంతోషించారని, ఆ ఫ్లెక్స్ ఎండకు ఎండుతూ వానకు తడస్తూ పడిపోయిందన్నారు. టీడీపీ వారు ఎన్టీఆర్ పేరు చెప్పుకొని బతుకుతున్నారని, ఆయనపై అభిమానం లేదని ఆరోపించారు. వైస్‌చైర్మన్ ముప్పిడి అంజి మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ఆనాటి ఎం.పీ కావూరి సాంబశివరావు విజ్ఞప్తి మేరకు రూ.50లక్షలు భవన నిర్మాణానికి గ్రాంటు మంజూరు చేసిన విసక్మ్మం మీకు గుర్తు లేదా ? అని నంబూరిని నిలదీశారు. ఒకానొక దశలో వైస్‌చైర్మన్ ముప్పిడి అంజి, కౌన్సిలర్ రామచంద్రరాజు మధ్య వాగ్వాగం జరిగింది. ఏక వచనంతో కూడా వారిరువురు మాట్లాడుకోవడం జరిగింది.


# ఐదో ఏట అన్నదాతకు అండగా ఆర్థిక సాయం




భీమవరం: కలెక్టరేట్.... ప్రభాతవార్త : రైతుల కష్టాలకు శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అన్నారు. గురువారం 2023-24 సం.కు వై యస్ ఆర్ రైతు భరోసా - పి యం కిసాన్ కింద వరుసగా ఐదో సంవత్సరం మొదటి విడత ఆర్థిక సాయం నగదు బదిలీ చేయు కార్యక్రమమును ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పత్తికొండ, కర్నూలు జిల్లా నుండి ప్రారంభించి బటన్ నొక్కి నేరుగా అర్హులైన రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరిగింది. స్థానిక విష్ణు కాలేజీ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన రైతు భరోసా - సీఎం కిసాన్ పథకం జిల్లాస్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రశాంతి పాల్గొని ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వర్చువల్ గా వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏ మాత్రం రైతుకు ఒత్తిడి లేకుండా రైతు భరోసా మొత్తం రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుచున్నదన్నారు. గతంలో జాబితాలో నా పేరు ఉందో లేదో అనే ఆందోళనలో రైతులు ఉండేవారని, నేడు ఆ పరిస్థితి లేదన్నారు. ప్రతి సంక్షేమాన్ని నిర్ణీత షెడ్యూల్ ద్వారా సమయానికి జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులందరికి సాగు ఖర్చు క్రింద పెట్టుబడి సహాయము అందించాలనే ఉద్దేశ్యముతో అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.13,500/- చొప్పున 2019 సంవత్సరం నుండి వై.యస్. ఆర్. రైతు భరోసా పి.యం కిసాన్ పథకము క్రింద రైతుల ఖాతాలలో ఆర్థిక సాయం నగదును నేరుగా ప్రభుత్వం జమ చేస్తున్నదని తెలిపారు. మూడు విడతలుగా రైతులకు పెట్టుబడి సాయంను విత్తు సమయంలో మే లో రూ. 7500, అక్టోబర్ లో రూ. 4000, కోత సమయంలో జనవరి నెలలో రూ.2000 అందిస్తున్నదని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రైతుల సంక్షేమం కోసం ఆర్ బి కే లు ఏర్పాటు చేసి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, నియోజక వర్గానికి ఒక అగ్రి లాబ్స్ ఏర్పాటు చేసి నిపుణులతో సాగు కొరకు సలహాలు ఇస్తూ, వారికి విత్తు నుండి పంట కోత వరకు అన్నీ విధాలా సహాయం అందజేస్తున్నదన్నారు. ఈ క్రాప్ బుకింగ్, ఇన్సూరెన్స్, వై యస్ ఆర్ సున్న వడ్డీ తదితరాలను అందజేయడంతో పాటు, వై యస్ ఆర్ యంత్ర సేవ ద్వారా రైతు గ్రూపులకు వ్యవసాయ పనిముట్లను, యంత్రాలను, ట్రాక్టర్లను అందుబాటులో ఉంచి త్వరలో పంపిణీకి సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఆర్బీకే ల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ప్రజల కోసం ఖర్చు చేయాలన్న మొత్తం పూర్తిగా మీ ఖాతాలోనే జమవుతుందన్నారు. ప్రభుత్వం ఒక రూపాయి ఖర్చు చేస్తే వివిధ మార్గాల ద్వారా పోయి చివరకు అసలైన లబ్ధిదారుడికి 16 పైసలు మాత్రమే దక్కుతుంది అనే నానుడి ఉండేదన్నారు. డిబిటి విధానం వల్ల నేడు ఇటువంటి పరిస్థితి లేదన్నారు. రెండు లక్షల 20 వేల కోట్లు రూపాయలు వివిధ సంక్షేమ పథకాల ద్వారా నేటి వరకు లబ్ధిదారుల ఖాతాల్లో జమ కావడం జరిగిందన్నారు. విద్య ఆరోగ్యం వ్యవసాయంకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆర్బికేలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా వ్యవసాయ అధికారులకు రైతులకు మధ్య ఉన్న దూరాన్ని ప్రభుత్వం తగ్గించి, ఆర్ బి కే లో వ్యవసాయ సలహా కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలోని 1,18,113 లక్షల మంది రైతులకు వైయస్సార్ రైతు భరోసా పీఎం కిసాన్ పథకం ద్వారా 5వ సంవత్సరం మొదటి విడత కింద రూ.88,58,47,500 ల నమూన చెక్ ను అందజేయడం జరిగింది. అలాగే 2023 రబి పంట కాలంలో అధిక వర్షాల వలన పంట నష్టపోయిన 304 మంది రైతులకు 23.54 లక్షల రూపాయల నమూన చెక్ ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు కైగాల శ్రీనివాసరావు, సభ్యులు కొట్టి కుటుంబరావు, జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఏ దుర్గేష్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.కె.మురళీకృష్ణ , ఏపీఎంఐపి పిడి వీరభద్రరావు, పలువురు రైతులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# కైకలూరులో ఫ్లెక్సీల వార్



కైకలూరు జూన్ 1 (ప్రభాతవార్త) : నియోజకవర్గ కేంద్రమైన కైకలూరు పట్టణంలో ఫ్లెక్సీల వార్ మొదలైంది. పది తలలు ఉన్న జగన్ ఫోటో పెట్టి కింద జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ బాణంతో జగన్ని గురిపెట్టిన ఫోటో పెట్టి రాక్షస పాలన అంతం. ప్రజా పాలన ఆరంభం , అనే ఫ్లెక్సీ తయారుచేసి ఆ ఫ్లెక్సీ ని కైకలూరు ప్రధాన సెంటర్లో నెలకొల్పటంతో వివాదం చెలరేగింది. సంఘటనా స్థలానికి వచ్చిన కైకలూరు టౌన్ పోలీసులు విషయాన్ని పరిశీలించి ఫ్లెక్సీ తొలగించాలని అన్నారు. దీనితో జనసేన నాయకుడు బి వి రావు. రోడ్డుమీద బేటాయించి ఆందోళన చేశారు. ఇక్కడ ఉన్నటువంటి వైసీపీ ఫ్లెక్సీలతో పాటుగా మాది కూడా తొలగించండి లేని పక్షంలో మేము ఆందోళన కొనసాగిస్తాం అనడంతో వివాదం చెలరేగడంతో పోలీసులు జనసేన నాయకుడు బీవీ రావుని కార్యకర్తలను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యాపారవేత్త మృతి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని తల్లాడ - దేవరపల్లి జాతీయ రహదారి బయనేరు బ్రిడ్జిపై నుంచి కారు బోల్తా పడిన సంఘటనలో కామవరపుకోటకు చెందిన వ్యాపారవేత్త డోకల ప్రసాద్ కుమారుడు హరి సూర్యనారాయణమూర్తి (46) అక్కడికక్కడే దుర్మరణం చెందారు. గురువారం ఉదయం మృతుడు హరి జంగారెడ్డిగూడెం నుంచి రాజమహేంద్రవరం వైపు జాతీయ రహదారిలో వెళుతుండగా బయనేరు బ్రిడ్జి వద్ద ప్రమాదవశాత్తు కారు అదుపు తప్పి పల్టీలు కొట్టుకుంటూ బైనేరు వాగులో పడిపోయింది. దీంతో కారు నుజ్జు నుజ్జయింది. కారులో మృతుడు హరి డ్రైవింగ్ సీటులోనే మృతి చెందారు. మృతుడు జంగారెడ్డిగూడెం పట్టణంలోనిపేరంపేట రోడ్డులోని అల్లూరి కాంప్లెక్స్‌లో మోటార్లు, స్టారర్లు వ్యాపారం చేస్తూ భార్యాపిల్లలతో జంగారెడ్డిగూడెంలోనే కాపురం ఉంటున్నాడు. జంగారెడ్డిగూడెం ఎస్సై సాగరన్‌బాబు ధ్వంసమైన కారును జేసీబీతో తీయించి మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బ్రిడ్జి సమీపంలో నూతన వంతెన నిర్మాణ పనులు జరుగుతున్నా కనీసం హెచ్చరిక సంకేతాలతో ఉన్న బోర్డులను ఏర్పాటు చేయకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## లక్ష్మీ నరసింహస్వామి కి జన్మ నక్షత్ర పూజలు

.అత్తిలి –ప్రభాత వార్త: అత్తిలి మండలం గుమ్మంపాడు శ్రీహరి ప్రహ్లాదపురం లో గల సుబ్రహ్మణ్యేశ్వర గోమహాలక్ష్మి సమేత నారికేళ వరహా లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో స్వామివారి జన్మ నక్షత్రం జన స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపారు .ఆలయ నిర్వాహకులు పూలపర్తి రవీంద్ర ఫణిగోపాల్ శ్రీహరిగోపాల్ ఆధ్వర్యంలో పూజలు జరిపారు .దూర ప్రాంతాలనుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు . అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిపారు

## క్షయవ్యాధి నివారణలో ఏలూరు జిల్లాకు బంగారు పతకం...

### జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్



ఏలూరు అర్బన్ ప్రభాతవార్త: క్షయవ్యాధి రహిత దిశగా ఏలూరు జిల్లా పురోగతి సాధించినందుకు గాను జిల్లాకు జాతీయ స్థాయిలో బంగారు పతకం పొందడం సంతోషదాయకమని జిల్లా కలెక్టర్ వై . ప్రసన్న వెంకటేష్ అన్నారు. క్షయ(టిబి) వ్యాధి నియంత్రణలో ఏలూరు జిల్లాకు బంగారు పతకం పొందిన సందర్భంగా గురువారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. డి. ఆశ కు మరియు అదనపు డియంహెచ్ఓ మరియు జిల్లా టిబి కంట్రోల్ అధికారి జి. రత్నకుమారి లకు బంగారు పతకం, ప్రశంసా పత్రాన్ని, కలెక్టర్ అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ సమాజంలో క్షయవ్యాధి(టిబి) విస్తరించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ విషయంలో ప్రజలు మరింత అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందుకు వైద్యశాఖ కృషి ఒక్కటే సరిపోదని స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సంయుక్తంగా పోరాడినప్పుడే 2025 నాటికి ఈ వ్యాధిని ప్రపంచ ప్రణాళిక ప్రకారంగా అంతం చేయవచ్చని అన్నారు. ప్రపంచ క్షయ నివారణ సదస్సులో ప్రధాని మోదీ చేతుల మీదుగా పురస్కారాలు అందిన వాటిలో ఆంధ్రప్రదేశ్ ఒకటని వీటిలో ఏలూరు జిల్లాకు స్వర్ణం రావడం ఆనందదాయకమన్నారు. 2015–22 మధ్య క్షయ నివారణ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం పనితీరుకు ఈ పురస్కారం దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ జి. రఘు, డిపిఎస్ సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ పవన్, తదితరులు

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి హుండీ లెక్కింపు ..



పెనుగొండ జూన్ 1 ప్రభాతవార్త: శ్రీ నగరేశ్వర మహిషాసుర మర్దిని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం పెనుగొండ నందు జూన్ 1వ తేదీ గురువారం మార్టేరు వెంకటేశ్వర స్వామి ఈవో కర్రి బ్రంహనరెడ్డి తనిఖీదారు వారి పర్యవేక్షణలో భక్తులు స్వామివారికి అమ్మవార్లకు సమర్పించుకున్న కానుకలు 72 రోజులకు గాను హుండీల ద్వారా 435370 రూపాయలు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ కోట వెంకట సుబ్రహ్మణ్యం, కోట్ల రామకృష్ణ మోహనరావుగారు చైర్మన్, చలువాది అప్పారావు,లింగోలు భాస్కరరావు, తాతోలు వరలక్ష్మి నిమ్మల సరోజిని,ట్రస్ట్ బోర్డ్ మెంబెర్స్ భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.దేవస్థానం కార్యనిర్వహణాధికారి. జి ఎస్ ఎన్ ఎస్ శ్రీనివాస్ తెలియపరిచారు..

## మలేరియా జ్వరాల పట్ల అవగాహన

ఏలూరు అర్బన్ ప్రభాతవార్త : మలేరియా జ్వరాలు పట్ల ప్రజలందరికీ విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ డి.ఆశ జిల్లా మలేరియా అధికారి ప్రసాద్ సూచించారు మలేరియా నివారణ మాసోత్సవ బ్యానర్ ఆవిష్కరణ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ మలేరియా జ్వరాలు ప్రపంచంలో అన్ని దేశంలో ఈ న్యాయని ముఖ్యంగా ఆఫ్రికా, ఆసియా ఖండాల్లో ఎక్కువమంది మలేరియా జ్వరాలతో బాధపడుతూ అశ్రద్ధ చేసినట్లయితే మరణాలు కూడా సంభవిస్తాయని మలేరియా జ్వరాన్ని చలి జ్వరం అంటారని ఈ జ్వరాలు అన్ని కాలాల్లో సంభవిస్తాయని ముఖ్యంగా వర్షాకాలంలో ఎక్కువగా ప్రభావం ఉండని ఎవరైనా తీవ్రమైన జ్వరము చలి వణుకు చెమటలు పట్టినట్లయితే మలేరియా జ్వరమని అనుమానించి స్థానిక వైద్య సిబ్బందిని సంప్రదించాలని, మలేరియా కారక దోమ ఆడ అనాఫిలాస్ ఇంటి లోపల ఇంటి బయట ఉండే మంచినీటి నిలువ ప్రాంతాల్లో ఎక్కువగా పెరుగుతాయని కాబట్టి ప్రజలు వారానికి ఒకసారి నీటి నిల్వ ప్రాంతాలైన నీళ్ల తొట్టు కడిగి మూతలు పెట్టాలని ఎయిర్ కూలర్స్ రుబ్బరోలు, ఫ్రిడ్జ్ వెనుక బాక్స్ ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని ఇంటి పరిసరాల్లో నీటి నిల్వ ప్రాంతాలలోనీరు నిల్వ లేకుండ చూసుకోవాలని , సాయంత్రం సమయంలో కిటికీలు వేసుకోవడం దోమ తెరలు వాడడం వల్ల దోమ కాటు నుండి సంరక్షించుకోవచ్చు అని సూచించారు ఈ జూన్ నెల అంతా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ విస్తృతస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు జిల్లా మలేరియా అధికారి పిఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో మలేరియా చాలావరకు తగ్గుముఖం పట్టిందని మలేరియా నిర్మూలించిన మందులు, పరీక్షలు ఉచితంగా అందజేయబడునని సూచించారు ఈ కార్యక్రమంలోఅదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రత్న కుమారి,ఎ వో మురళీకృష్ణ, మనోరమ, నాగరత్నం, విజయ్,అసిస్టెంట్ మలేరియా అధికారి జె. గోవిందరావు, సిబ్బంది పాల్గొన్నారు

## ట్రాఫిక్ లైట్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి..



పెనుగొండ జూన్ 1 ప్రభాతవార్త: పెనుగొండ పట్టణంలోని నరసాపురం నిడదవోలు కెనాల్ రోడ్డు నుండి సిద్ధాంతం వెళ్లే మలుపు వద్ద తరచూ ట్రాఫిక్ జామ్ అవుతుందని, పోలీసు అధికారులు తక్షణం స్పందించి ట్రాఫిక్ లైట్లు ఏర్పాటు చేయాలని వాహనదారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ రోడ్డు నేషనల్ హైవేకి లింక్ అయ్యే రోడ్డు కావడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని భయాందోళనగురవుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్త చేశారు.

## అలుపుఎరుగని ఉద్యమ కారుడు కవురు

### సుబ్బారావు సంస్మరణ సభ

ప్రభాతవార్త నరసాపురం : మల్లవరంలంక లో జరిగింది ఈ సభకు మండల కమిటి సభ్యులు జల్లి రామమోహన్ రావు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కవురు పెద్దిరాజు హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ప్రగతిశీల కమ్యూనిస్ట్ నాయకుడు, అలుపెరుగని యోధుడు అని అలాగే నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటం చేశారు అని కొనియాడారు . పట్టణ కార్యదర్శి ముచర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ కవురు సుబ్బారావు నిరంతరం పార్టీ అభివృద్ధి కోసం అలాగే ఆయన తో పాటు కుటుంబ సభ్యులు అందరినీ పార్టీ అభివృద్ధి కోసం పనిచేసేలా చేశారు అని ఆయన అన్నారు . జిల్లా కమిటి సభ్యురాలు పొగాకు పూర్ణ మాట్లాడుతూ మహిళా సమస్యల పరిష్కారం కోసం పనిచేసేలా



వారి కుటుంసభ్యులను తయారు చేశారు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ మండల కార్యదర్శి పూరిల్ల శ్రీనివాస్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నాయకులు మామిడిశెట్టి రామాంజనేయులు , పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నాయకులు పొన్నాడ రాము, మంచిలి నీలకంటం , పొగాకు నారాయణరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు

## కొవ్వలి ఆధ్వర్యంలో ఉచిత ఆక్యుపంక్చర్ వైద్యం

నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం 7 వార్డులో కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఆక్యు పంక్చర్ వైద్య శిబిరం ప్రతి నెల మొదటి శనివారం జరుగుతుంది. తల, మెడ, మడమ, మోకాళ్ళు తదితర దీర్ఘకాలిక నొప్పులు, వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రముఖ ఆక్యుపంక్చర్ వైద్యులు, కొవ్వలి ఫౌండేషన్ నిర్వాహకులు కొండా శ్రీధర్ ఆక్యుపంక్చర్ ఉచిత వైద్యం ద్వారా ఉపశమనం కల్పిస్తున్నారు. ఈ నెల 3 వ తేది శనివారం ఉదయం 10 గంటల నుంచి జరిగే ఈ వైద్య శిబిరాన్ని నరసాపురం పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొవ్వలి రామ్మోహన్ నాయుడు కోరారు. మరిన్ని వివరాలకు శ్రీధర్ ఫోన్ నెంబర్ 8523841111 సంప్రదించాలని సూచించారు.

## రామాలయం పై శంఖు చక్ర తిరునామాల ప్రతిష్ట.

అత్తిలి – ప్రభాత వార్త : అత్తిలి సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద ఉన్న కోదండ రామస్వామి ఆలయం పై శంఖు చక్ర తిరునామం తదితర దేవతా మూర్తుల విగ్రహాల ప్రతిష్టాపన మహెూత్సవం ఘనంగా నిర్వహించారు .పోతుల శ్రీనివాసు శ్రీమతి సృజిని దంపతులు శంకు చక్రం. నామ విగ్రహం పాటూరి సూర్యనారాయణ , కృష్ణవేణి దంపతులు . లింగం వెంకటేశ్వరరావు , విజయలక్ష్మి దంపతులు దత్తాత్రేయ స్వామి విగ్రహం .మద్దూరి వెంకట అచ్యుత రామరాజు శ్రీమతి అరుణ కుమారి దంపతులు విష్ణుమూర్తి విగ్రహం .పాటూరి సూర్యనారాయణ శ్రీమతి కృష్ణవేణి దంపతులు గోవుతో ఉన్న కృష్ణుడు విగ్రహం అందజేశారు. నమ్మి అప్పారావు శ్రీమతి రామలక్ష్మి దంపతులచే ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హెూమ ప్రసాద వినియోగ కార్యక్రమాలు ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు వాడపల్లి రామాచార్యులు (రాము) ఆధ్వర్యంలో నిర్వహించారు.

## వేసవి శిక్షణ శిబిరాలకు నిధులు విడుదల

భీమవరం కలెక్టరేట్.....ప్రభాతవార్త : వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ద్వారా విద్యార్థులు వివిధ క్రీడలలో ప్రావీణ్యత పొందాలని జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి తెలిపారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టరు ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చేతుల మీదగా వేసవి శిక్షణ శిబిరాలకు అవసరమైన రూ. 2.75 లక్షల విలువైన క్రీడా సామాగ్రిని సంబంధిత ఇన్చార్జిలకు అందజేయడం జరిగింది. పశ్చిమగోదావరి జిల్లా క్రీడా ప్రాధి కారిక సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని 50 ప్రాంతాల్లో మే 1 నుండి జూన్ 10 వరకు వేసవి క్రీడా శిక్షణ శిబిరములకు నిర్వహించడం జరుగుచున్నది. ఒకొక్క శిబిరానికి 5,500 రూపాయలు విలువ కలిగిన క్రీడా సామాగ్రిని ఈరోజు గురువారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఇన్చార్జిలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు శ్రీమతి పి. ప్రశాంతి మాట్లా డుతూ వివిధ క్రీడాంశములలో ఇచ్చే వేసవి శిక్షణ శిబిరాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టరు కోరారు. ఎంతోమంది



నైపుణ్యం గల క్రీడాకారులు ప్రతిభ ఉండి పేదరికంతో ముందుకు రాలేకపోతున్నారని అటువంటి వారిని గుర్తించి మంచి క్రీడాకారులుగా తయారు చేయాలని శిక్షణ శిబిరాల ఇన్చార్జిలకు కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి సూచించారు. ఈ సందర్భంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ శ్రీరామ్ రమేష్ బాబు, ఫిజికల్ డైరెక్టర్లు ఎం.శివ, జివిఎస్ శేఖర్ రాజు, రాజేంద్ర రామభద్రరాజు, శిక్షణ పొందుతున్న విద్యార్థులు, తది తరులు

## 98 శాతం హామీల అమలు



నిడమర్రు, జూన్ 1 , ప్రభాతవార్త : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల కాలంలో 98 శాతం పైగా హామీలను అమలుచేసిందని, ఈ ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. గురువారం మండల కేంద్రమైన నిడమర్రు గ్రామంలోని శ్రీబాల వేంకటేశ్వరస్వామివారిని ఆయన దర్శించుకున్నారు. అనంతరం గత నాలుగేళ్ళ కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి వైసీపీని ఎన్నుకోవాలని ప్రజల్ని ఎమ్మెల్యే వాసుబాబు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొట్నూరి ఉమామహేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షుడు పోలిశెట్టి రమేష్, వైసీపీ నాయకులు మండ పోలయ్య, సత్యనారాయణ, పెద్దిరెడ్డి సత్యనారాయణ, వెలిశెట్టి మురళీ, వలంటీర్లు, అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు బిస్కెట్లు శీతలపనియాలు అందజేత



ద్వారక తిరుమల ప్రభాతవార్త : పేదలకు ఆర్థిక సహాయం చేయాలన్న దృక్పథకంతో తన చేసే పనిలో కొంత ధనాన్ని వ్యత్యాసించి ప్రతి సంవత్సరము తన పుట్టినరోజు నాడు అనాధలకు వికలాంగులకు తోచిన సాయం చేస్తూ ఉంటారు. రామాయణం కేశవాచారి కార్పెంటర్ వృత్తితో తన పిల్లలను ఉన్నత స్థాయి చదువులు చదివించారు. ఉన్నదానిలో పేదలకు సహాయం చేయాలన్న సేవాభావంతో ప్రతి సంవత్సరము అనాధలకు వికలాంగులకు కొంత నగదును వ్యత్యాసిస్తారు.దానిలో భాగముగా భారతీయ వికలాంగుల సేవా సమితి దివ్యాంగులకు గురువారం సాయంత్రం స్నాక్స్ సీతలపండి పానీయాలను అందించారు. మరియు వారి నివాసానికి కావలసిన 30 వేల రూపాయలు వస్తువులను సమకూర్చుతున్నట్లు ఆయన తెలిపారు.

## పైఓవర్ నిర్మాణ స్థల పరిశీలన చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్

తణుకు ప్రభాత వార్త : జిల్లా జాయింట్ కలెక్టర్ఎస్ .రామ్ సుందరరెడ్డి తణుకు మండలం తేతలి, పైడిపర్రు జాతీయ రహదారి ప్లైఓవర్ నిర్మాణమునకు స్థల పరిశీలన చేసి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. తేతలిలో 1.80 ఎకరాలు, పైడిపర్రులో 24 సెంట్లు భూమిని పరిశీలించారు. అనంతరం ఇందుకు సంబంధించిన మ్యాపులను, రూట్ మ్యాప్ లను పరిశీలించి అధికారులను పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా జాయింటు కలెక్టరు వెంట ఇంచార్చి తహశీల్దారు కె.ఉదయ భాస్కర్, మండల సర్వేయరు, సచివాలయం సర్వే సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## సంక్షేమ బోర్డును పటిష్టంగా అమలు చేయాలి



నిడమర్రు, జూన్ 1, ప్రభాతవార్త : కార్మికుల సంక్షేమ బోర్డును పటిష్టంగా అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారపల్లి రమణారావు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. గురువారం మండలంలోని బువ్వనపల్లి గ్రామంలో ఏరియా భవన నిరన్మాణ కార్మిక సంఘ సమావేశం గోకా సూరిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ళ కాలంలో సంక్షేమ పథకాలు అమలు చేయకుండా నిధులను పక్కదారి పట్టించారని విమర్శించారు. దారి మళ్ళించిన రూ.1240 కోట్లను తిరిగి సంక్షేమ బోర్డుకు జమ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కోసూరు శివ, రోకల ఏసురెడ్డి, అలుమోలు బాలయ్య, ఆర్.శ్రీనివాసరెడ్డి, తూర్పు రాము, అమ్మిరాజు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ దేవర ఆశీస్సులు అందరికీ ఉండాలి

కైకలూరు జూన్ 1 (ప్రభాతవార్త) : గంగమ్మ దేవర ఆశీస్సులు నియోజకర్గస్థాయిలో ప్రజలందరికీ వుండాలని కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు (డిఎన్నార్ ) అన్నారు. గురువారం ఉదయం కైకలూరు మండలం వింజరంలోని రేపల్లె లో ఉలిసి వారి గంగమ్మ దేవర నూతన ఆలయ శిఖర విగ్రహ ప్రతిష్ట మహెూత్సవమునకు శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ తో కలసి పాల్గొన్నారు. శ్రీ గంగమ్మ దేవత విగ్రహ ఆవిష్కరణను శాస్త్రోత్తంగా వేద పండితులు నడుమా ప్రతిష్ట కార్యక్రమమును చేపట్టారు. అనంతరం శ్రీ గంగమ్మ దేవత అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి. ఉత్సవ సంబరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమములో మండల



వైకాపా అధ్యక్షులు భట్రాజు శివాజీ, సర్పంచ్ ధర్మరాజుల నాగమ్మ, గోపవరం సర్పంచ్ ఉలిసి వసంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో సమ్మర్ స్పోర్ట్స్ కోచింగ్

ద్వారక తిరుమల ప్రభాతవార్త: ద్వారకాతిరుమల గ్రామం వసంత నగర్ కాలనీలో ఆంధ్రప్రదేశ్ క్రీడా సంస్థ, జిల్లా క్రీడా సంస్థ జిల్లా చీఫ్ కోచ్ శ్రీనివాస్ వారి సమ్మర్ కోచింగ్ క్యాంపు ఇండోర్ రోయింగ్ ఇరీ గో మీటర్,ఫిజికల్ ఫిట్నెస్ క్యాంపు వేసవి సెలవుల్లో ప్రారంభించడం జరిగింది. సెలవులు అయినా అనంతరం సమ్మర్ కోచింగ్ క్యాంప్ ఆపబడుతుంది అని సమ్మర్ స్పోర్ట్స్ కోచ్ ఊదర్ల విజయ్ తెలిపారు. ద్వారకాతిరుమల మండలంలో ఎంతో సక్సెస్ ఫుల్ గా ప్రతి రోజు పొద్దున్న సాయంకాలం 7 ఇయర్స్ దాటిన స్కూల్ విద్యార్థులు ఆడపిల్లలు మగ పిల్లలు చాలా చక్కగా నేర్చుకున్నందుకు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్న అంటూ కోచ్ ఊదర్ల విజయ్ సంతోషపడుతూ మంచి విద్యార్థులు ప్రతిభావంతులు కావాలని కోరుతూ రోజు ఉదయం,సాయంకాలం 50 నుంచి 70 మంది విద్యార్థులు వరకు రావడం వారికి ఫిట్నెస్ సంబంధించినవి అన్నీ నేర్పించడం జరుగుతుంది. అని కార్యక్రమంలో భాగంగా బుధవారం తన వద్ద ఫిట్నెస్ నేర్చుకుంటున్నటువంటి విద్యార్థులకు బుధవారంఫిట్నెస్ పరీక్ష ప్రతి విద్యార్థులకి



ఒక్కొక్కరిగా పెట్టడం జరిగింది. ఈ సమ్మర్ సెలవుల్లో వారికి నేర్పింది వారు ఎట్లా నేర్చుకున్నారు. అని తల్లిదండ్రులని పిలిచి వారి ఆధ్వర్యంలో ఫిట్నెస్ పరీక్ష పెట్టడం జరిగింది అని తెలిపారు రోజుల్లో సమ్మర్ కోచింగ్ సంబంధించిన సర్టిఫికెట్లు వారికి అందజేయబడును అని తెలిపారు. విజయ్ ఊదర్ల. సీనియర్ జర్నలిస్ట్ జోషి ఊదర్ల నాగమణి పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి: కలెక్టర్ ప్రశాంతి

వీరవాసరం, ప్రభాతవార్త, జూన్ 1:సమస్యకు పరిష్కారం లభించేవరకు పర్యవేక్షణ అవసరమని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి గురువారం స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులపై, జగనన్న కాలనీలో ఇండ్ల నిర్మాణాలు, మాలిక సదుపాయాలు, రెండవ దశ రీసర్వే పనులు, సంబంధిత అధికారులతో శాఖలు వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోను స్పందన కార్యక్రమం ద్వారా అందిన ఫిర్యాదులు పరిష్కారమయ్యేటట్లు చూడాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా పూర్తి పరిష్కారాన్ని చూపాలన్నారు. పరిష్కారం పంపిన అనంతరం ఫిర్యాదు దారుడుతో మాట్లాడి అభిప్రాయాన్ని అధికారులు స్వయంగా తెలుసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఫిర్యాదు తిరిగి ఓపెన్ అవ్వడానికి వీల్లేదన్నారు. క్రింది స్థాయి ఉద్యోగులకు ఫిర్యాదులను అప్పగించడం వలన సమస్య పూర్తిగా పరిష్కారం కాకపోవడంతో



పాటు రీఓపెను అయ్యే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఫిర్యాదును ప్రతి ఒక్క అధికారి క్షుణ్ణంగా చదివిన తర్వాతే పరిష్కారాన్ని అందజేయాలన్నారు. మన దగ్గరే సమస్య పరిష్కారం అయితే అర్జీదారుడు ఎట్టి పరిస్థితుల్లో తదుపరి చర్యలకు వెళ్లడం జరుగదని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ డి వో దాసి.రాజు, గృహ నిర్మాణ శాఖ ఈ ఈ బి.వెంకట రమణ, తహశీల్దారు యం.సుందర రాజు, యం పి డి వో యన్. ఉమామహేశ్వర రావు, వ్యవసాయ శాఖ ఏ వో గీతా దేవి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## రొయ్యల చెరువు తవ్వకాలను అడ్డుకున్న కానుకొల్లు గ్రామస్తులు



మండవల్లి జూన్ 1 (ప్రభాతవార్త) : మండలంలోని కానుకొల్లు కాలనీ వెనకాల ఉన్న రొయ్యల చెరువు తవ్వకాలను అడ్డుకొని గ్రామస్తులు స్థానిక వీఆర్వో కార్యాలయం ఎదుట గురువారం ధర్నా చేపట్టారు. కానుకొల్లు కాలనీ లోని మంచినీటి బావులు కలుషితమై గ్రామానికి నీరు అందని పరిస్థితి నెలకొంటుందని అధికారులు స్పందించి చెరువు తవ్వకాలను నిలుపుదల చేయాలని వారు ఆందోళన చేపట్టారు. ఈ విషయం పై జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా పిర్యాదు చేసినా ఫలితం లేదని గ్రామస్తులు మరియదాసు తదితరులు తెలిపారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం డా రాజ్యలక్ష్మీ



మొగల్తూరు జూన్ 1 ప్రభాతవార్త : ఇటీవల రాజమండ్రిలో తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు,మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేన్ ఫెస్ట్ విడుదలచేసిన సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు మరియు పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డా. రాజ్యలక్ష్మి శిరిగినీడి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వర్యులు, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడి గారి చిత్రపటానికి పాలాభిషేకం ఘనంగా నిర్వహించారు మొగల్తూరు జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయిన డా. రాజ్య లక్ష్మి మాట్లాడుతూ ఎన్టీఆర్ శతజయంతి నాడు, మహానాడు లో చంద్రబాబు విడుదల చేసిన మినీ మాని పెస్టో లో ఉన్న ఆరు హామీలలో మొదటిది అయిన మహాశక్తి పథకం గురించి మాట్లాడుతూ ఈ పథకం ద్వారా మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. 2024 లో చంద్రబాబు ని ముఖ్యమంత్రి గా చేస్తేనే ఆడ బిడ్డ నిధి, తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం ఇవన్నీ మహిళలకు వరాలుగా వస్తాయన్నారు. వైయస్ జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామిలన్నీ తుంగలో తొక్కేసాడని ఈ రోజున ఆంధ్ర ప్రదేశ్ అప్పుల ఊబిలో కూరుకు పోయిందని రాజ్యలక్ష్మి అన్నారు. మహాశక్తి పథకం ద్వారా మహిళలకు భరోసా వస్తుందని చంద్రన్న ఆడపడుచులకు ఇచ్చేకానుక ఇదని రాజ్యలక్ష్మి తెలియ చేశారు.

ఈ కార్యక్రమంలో నర్సాపురం నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు తిరుమాని శశదేవి, కార్యదర్శి పాలా దుర్గాభవాని, మాజీ ఎమ్ పి టి సి చెల్లు బోయిన కనకదుర్గ, బోరా చిన్నాయమ్మ, దేవి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎం మురళీకృష్ణ..

లింగపాలెం (చింతలపూడి ) ప్రభాతవార్త జూన్ 1...చింత లపూడి నూతన ఎంపీడీవో గా ఎం మురళీకృష్ణ గురువారం బాధ్యతలు స్వీకరించారు చింతలపూడి ఇన్చార్జ్ ఎంపీడీవో గా పనిచేస్తున్న మని కుమారి ని లింగపాలెం ఈవో గా నిర్మించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మురళీకృష్ణ మాట్లాడుతూ మండల పరిషత్లో పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి లబ్ధిదారులకు సమస్య లేకుండా కృషి చేస్తానని మండల పరిషత్ కార్యాలయాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని అన్నారు



## నిరుద్యోగ యువతను గాలికొదిలేసిన ప్రభుత్వం

ఉంగుటూరు (నిడమర్రు), జూన్ 1 , ప్రభాతవార్త : నిరుద్యోగ యువతను ప్రభుత్వం గాలికొదలేసిందని జనసేన ఉంగుటూరు నియోజపకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఉంగుటూరు జనసేన పార్టీ కార్యాలయంలో వైసీపీ, తెలుగుదేశం పార్టీల నుంచి రావులపర్రు గ్రామానికి చెందిన తాడిశెట్టి ఎంబి.స్వామి, తాడిశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో 300మంది కార్యకర్తలు జనసేనలో చేరారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఏ నాయకుడు పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలకు తాయిలాలు ఇవ్వడం కాదని, వారికి 60 ఏళ్ళ భవిష్యత్ అందించే విధంగా పనిచేయాలని కోరారు. నియోజకవర్గంలో రోజు రోజుకు జనసేన పార్టీ బలపడుతుందని, అందువల్లే గ్రామాల్లో యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు. తొలుత ఉంగుటూరు నారాయణపురం మీదుగా ర్యాలీగా వచ్చి ధర్మరాజు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఇంటి మంగరాజు, నల్లమాడు ఉప సర్పంచ్ ఇల్లిందల సురేష్, వంగ రఘు, మాజీ వైస్ ఎంపీపీ తోట శ్రీను,



సూరత్తుల అయ్యప్ప, పంది రాంబాబు,మైలవరపు సురేంద్ర, తానేటి జోగేశ్వరరావు, నాగు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రెజ్లర్స్ పై లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ ను అరెస్టు చేయాలి...



ఉండి, జూన్ 1 (ప్రభాతవార్త) : మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ ను తక్షణమే అరెస్టు చేసి మహిళా రెజ్లర్లకు న్యాయం చేయాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. ఢిల్లీలో మహిళా రెజ్లర్ల న్యాయ పోరాటానికి మద్దతుగా సంఘీభావం తెలుపుతూ సీపీఐ ,ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం ఉండి మెయిన్ రోడ్ లో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా భీమారావు మాట్లాడుతూ మహిళా రెజ్లర్స్ అనేక మెడల్స్ సాధించి అంతర్జాతీయంగా భారత దేశానికి ఎంతో కీర్తి ప్రతిష్టలు తెస్తూ దేశ ప్రతిష్టను ఇనుమడింప చేస్తున్న మహిళా రెజ్లర్స్ పట్ల బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ లైంగిక వేధింపులకు పాల్పడడం సిగ్గు చేటన్నారు.బేటీ బడావో, బేటీ బచావో అంటూ పెద్ద పెద్ద మాటలు చెప్పే ప్రధాని నరేంద్రమోదీ మహిళా రెజ్లర్స్ పోరాటాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. మహిళా రెజ్లర్స్ కు న్యాయం చేయకపోగా పోలీసులు శాంతియుతంగా న్యాయ పోరాటాన్ని చేస్తున్న మహిళా రెజ్లర్స్ ను ఢిల్లీలో జంతర్ మంతర్ నుంచి ఈడ్చుకుంటూ తీసుకెళ్లడం, వారి పైనే తిరిగి కేసులు పెట్టడం అత్యంత దారుణమన్నారు. ఇప్పటికైనా మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ ను అరెస్టు చేసి న్యాయ విచారణ జరిపించాలని, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని,మహిళా రెజ్లర్స్ కు న్యాయం చేయాలని భీమారావు డిమాండ్ చేశారు. సీపీఐ ఉండి మండల కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నికిలే పుష్పకుమారి,సీపీఐ నాయకులు ఎం.సీతారాం ప్రసాద్,ననపల శ్రీనివాస్, కఠ్రి సూరిబాబు,తమరాని శ్రీనివాస్, అద్దూరి పోలయ్య, కోటిపల్లి అచ్చిరాజు, ఏఐటీయూసీ నాయకులు కోరుకొండ బాబ్జీ, పెద్దింటి సింహాచలం, కలిశెట్టి శ్రీను తదితరులు ధర్నాకు నాయకత్వం వహించారు.

# టిడిపి నాయకుడు బొమ్మ పుట్టినరోజు వేడుకల్లో బొరగం



కొయ్యలగూడెం, జూన్-01, ప్రభాతవార్త: కొయ్యలగూడెం మండలం కన్నాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు బొమ్మ రామ వెంకట గంటలయ్య పుట్టినరోజు వేడుకలకు తెలుగుదేశం పార్టీ పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు చావల చిన్నబాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు శివంగి.సుమంత్, నరకొప్పల వినోద్, ఎర్రాయగూడెం మాజీ సర్పంచ్ మడకం.వెంకటేశ్వరరావు,సురేష్, కాగులపాటి రామకృష్ణ(గంధి రాంబాబు, బొమ్మ పోసిబాబు, బొమ్మ సాయి, రాజ్ కుమార్, గంగరాజు, శివంగి కరుణ, మనోజ్, అనిల్ కుమార్ దితరులు పాల్గొన్నారు.

# ఉంగుటూరు, భీమడోలు మండలాల్లో మజ్జిగ పంపిణీ



ఉంగుటూరు (నిడమర్రు), జూన్ 1, ప్రభాతవార్త : వేసవి తీవ్రత అధికంగా ఉండటంతో ప్రజలు, పాదచారుల దాహార్తిని తీర్చేందుకు జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు ప్రారంభించిన మొబైల్ వ్యాన్ ద్వారా మజ్జిగ పంపిణీ కార్యక్రమం గురువారం కొనసాగింది. దీనిలో భాగంగా ఉంగుటూరు మండలం నారాయణపురం, కైకరం, పూళ్ళ, భీమడోలు మండలం కురెళ్ళగూడెం, భీమడోలు జంక్షన్‌లలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు లింగంపల్లి మణికంఠ, గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

# తల్లి రుణం, రైతు రుణం తీర్చుకోలేం



కొయ్యలగూడెం, జూన్-01, ప్రభాతవార్త: కన్న తల్లి రుణం, కర్షకుని రుణం తీర్చుకోలేనిది అని, దైవం మనుష్య రూపేణా అనే పదానికి అర్థం వారిని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. కొయ్యలగూడెం ఏఎంసి యార్డ్ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన వైఎస్ఆర్ రైతు భరోసా పిఎం కిసాన్ కార్యక్రమానికి హాజరైన బాలరాజు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ భావోద్వేగానికి గురి అయ్యారు. రైతు బిడ్డ నైన తాను కూడా వ్యవసాయం చేసుకుంటున్నానని అది గర్వంగా భావిస్తానని అన్నారు. నాలుగు సంవత్సరాల వైఎస్ఆర్సిపి పాలనలో రూ. 923 కోట్లు రూపాయలు వైయస్సార్ భరోసా పిఎంకిసాన్ ద్వారా రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు. ఒకో రైతుకు రూ. 7,500 రూపాయల సహాయం చొప్పున ఒక్కొక్కరికి రూ. 61,500 రూపాయలు లబ్ధి చేకూరిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా భూ హక్కు కలిగిన రైతులతోపాటు పోడు భూముల వ్యవసాయ సాగు చేసుకుంటున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ రైతులకు ఏటా 13,500 రూపాయలు రైతు భరోసా సహాయం కలగజేస్తున్న ఏకైక ప్రభుత్వం మనది అన్నారు. జిల్లాలో అత్యధికంగా పోడు భూముల సాగు చేస్తున్నది పోలవరం నియోజకవర్గంలోని వారేనని అన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలైన ఉద్యాన శాఖ జడ్పీఎన్ఎఫ్, ఏపీఎంఐపి, ఐసిడిఎస్, వైద్య ఆరోగ్యశాఖ, నాచురల్ ఫార్మింగ్, తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ని ప్రారంభించి పరిశీలించారు. రాష్ట్ర ఫుడ్ కమిషన్ నెంబర్ గంజి మాలదేవి, జడ్పిటిసిలు, సామంతపూడి సూరిబాబు, మల్లాన వసంతరావు, మొడియం రామ తులసి, ఎంపీపీ కారం శాంతకుమారి, రైల్వే బోర్డు మెంబర్ బి వెంకటేశ్వరరావు, కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం, పోలవరం, టీ నర్సాపురం వైఎస్ఆర్సిపి మండలాల అధ్యక్షులు గొడ్డటి నాగేశ్వరరావు, వామిశెట్టి హరిబాబు, శ్రీను రాజు, బుగ్గా మురళి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు దాసరి విష్ణు, ఆరేటి సత్యనారాయణ, ఎస్కే సయ్యద్ బాజీ, వైస్ ఎంపీపీ మట్ట వనజ లక్ష్మి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చిక్కాల దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు నిడమర్రులో గడప గడపకు మన ప్రభుత్వం

నిడమర్రు, జూన్ 1 , ప్రభాతవార్త : మండల కేంద్రమైన నిడమర్రు సచివాలయం పరిధిలో శుక్రవారం సాయంత్రం 4.30 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు బువ్వనపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఎమ్మెల్యే వాసుబాబు పాల్గొనే ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మైనర్లకు తీవ్ర గాయాలు



జీలుగుమిల్లి, జూన్-01, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మైనర్లు తీవ్ర గాయాలు పాలైన సంఘటన మండలంలోని రమణక్కపేట గురువారం చోటుచేసుకుంది. వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన మండలంలో వంకావారిగూడెం గ్రామానికి చెందిన మద్దిశెట్టి వినయ్ (16), మద్దిశెట్టి మహేష్ (16) వివాహానికి రాజమండ్రి వెళ్లి తిరుగు ప్రయాణంలో రమణక్కపేట వద్దవారు ప్రయాణిస్తున్న స్కూటీ హ్యాండిల్ సరిగా తిరగక పోవడంతో అదుపు తప్పి రోడ్డుపై పడిపోయారు. దీంతో వినయ్ తలకు తీవ్రమైన గాయం, మహేష్ కు తొడ దగ్గర కాలు విరిగిపోయింది. క్షతగాత్రులు ఇద్దరిని108 వాహనంలో జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది. మైనర్లు ఇద్దరు అన్నదమ్ముల కుమారులు అని సమాచారం.

## రైతుని రాజుని చేసింది వైకాపా ప్రభుత్వం

### ఎమ్మెల్యే బాలరాజు



కొయ్యలగూడెం, జూన్-01, ప్రభాతవార్త: రైతును రాజుగా చేసింది ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వమేనని ఎస్సీ,ఎస్టీ రాష్ట్ర శాసనసభ పక్ష కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. గురువారం కొయ్యలగూడెం ఏఎంసీ యార్డ్ ప్రాంగణంలో నిర్వహించిన వైఎస్ఆర్ రైతు భరోసా పిఎం కిసాన్ నగదు బదిలీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా వ్యవసాయ సంచాలకులు వై రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ రైతే రాజు కావాలి అనే వాళ్లే కానీ రైతును రాజుగా చేయడంలో మాత్రం నూటికి నూరు శాతం జగన్ మోహన్ రెడ్డి సఫలం అయ్యారన్నారు. నాడు ఉచిత విద్యుత్తు అని, మహానేత వైయస్సార్ అంటే కరెంటు తీగలపై బట్టలు ఆరేసుకోవాల్సిందే అన్న చంద్రబాబు నాయుడు, జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలతో రాష్ట్రం శ్రీలంక అవబోతుందన్న అదే చంద్రబాబు నాయుడు మాటలు వెనక్కి తీసుకునేలా మహానేత, యువనేతలు తమ పాలనలో చూపించారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న దానికంటే కూడా రైతన్నలకు అదనంగా సంవత్సరానికి జగనన్న రూ. 17,500 కోట్ల రూపాయలు వారి అకౌంట్లో జమ చేస్తున్నారన్నారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా 1,99,719 మంది లబ్ధిదారులకు రూ. 149 కోట్ల 78 లక్షల 92 వేల ఐదు వందల నగదును రైతుల అకౌంట్లోకి బదిలీ చేశారు. ఈ సందర్భంగా నమూనా చెక్కును ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎం ఝాన్సీ రాణి, ఏడిఏ పీజీ బుచ్చిబాబు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోతన తాతారావు, జడ్పిటిసి దాసరి శ్రీలక్ష్మి, ఎంపీపీ గంజి మాల రామారావు జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి చైర్మన్ విజ్జు వెంకటేశ్వరరావు, వైఎస్ఆర్సిపి రైతు విభాగం అధ్యక్షుడు వాసిరెడ్డి మధు, ఎంపీపీ జిల్లా ఛాంబర్ అధ్యక్షుడు సుంకర వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యోగా గురువు సానేపు




నిడదవోలు జూన్ 1(ప్రభాత వార్త) : ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండే వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకొని వాటిని ఆచరిస్తూ మంచి విద్యార్థులుగా మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రముఖ యోగా గురువు డాక్టర్ సానేపు వెంకట సుబ్బారావు అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరంలో భాగంగా నిర్వహించిన "వ్యక్తిత్వ వికాసం" అనే కార్యక్రమంలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ అధికారి కుంచే చినబాబు అధ్యక్షత వహించారు. ఈ సభలో విశిష్ట అతిథిగా పాల్గొన్న కౌన్సిలర్ కొత్తపల్లి సుప్రియ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యలు అభ్యసించేందుకు కృషి చేయాలని తాను వివాహం తర్వాత కూడా పీజీ లో గోల్డ్ మెడల్ సాధించినట్లు ఆమె తెలిపారు. ఈ సభలో విశ్రాంత గ్రంథాలయ అధికారి కుందుల ప్రభాకరం విద్యార్థులు వై సురేష్ ఎన్ మహాలక్ష్మి షణ్ముఖి రోహిత్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీలకు రక్షణ చట్టం ప్రకటించటం సంతోషకరం



కామవరపుకోట, జూన్ 1, ప్రభాతవార్త.: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బీసీలకు రక్షణ చట్టం కల్పిస్తానని నారా చంద్రబాబు నాయుడు ప్రకటించటం సంతోషకరమని రాష్ట్ర బీసీ సాధికారిక సమితి కన్వీనర్ చాలా మోలు అశోక్ గౌడ్ అన్నారు. బీసీలకు రక్షణ చట్టం కల్పిస్తానని చంద్రబాబు నాయుడు చేసిన వాగ్దానాలకు గురువారం కామవరపుకోట ట్రావెల్స్ బంగ్లా వద్ద చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే గంటా మురళి రామకృష్ణ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు అమలులో ఉన్న 28 పథకాలను రద్దు చేశారన్నారు.నవరత్నాల పేరుతో మోసగించారన్నారు. బీసీలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని బీసీ లందరూ సమైక్యంగా తెలుగుదేశం పార్టీ గెలుపు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులుకిలారు సత్యనారాయణ, చింతలపూడి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు జుజ్జూరు బాబ్జి, గంటా సుదీర్ బాబు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## మూగజీవాలకు ఆహారం పంపిణీ



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : తెలుగు చిత్ర సీమలో 350 చిత్రాల్లో నటించి మెప్పించిన ఘనత ఒక్క సూపర్‌స్టార్ కృష్ణకే దక్కుతుందని మురళీకృష్ణ మహేష్ యువసేన అధ్యక్షుడు బవిరిశెట్టి మురళీకృష్ణ అన్నారు. కృష్ణ జయంతిని పురస్కరించుకుని మురళీ కృష్ణ మహేష్ యువసేన ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా గురువారం మూగజీవాల సంరక్షణార్థం జంగారెడ్డిగూడెంలో పశువులకు, వీధి కుక్కలకు, ద్వారకాతిరుమల మండలం జి.కొత్తపల్లి అడవుల్లోని వానరాలకు అరటి పళ్ళు, వేరుశనగలు ఆహారం ఏర్పాటు చేశారు. సూపర్‌స్టార్ కృష్ణను స్మరించుకుంటూ చేస్తున్న సేవా కార్యక్రమాల్లో మూగజీవాలకు ఆహారం అందించడం చాలా ఆనందంగా ఉ ందన్నారు. అదే విధ:గా అభిమానులందరూ సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.రమేష్, ఎస్.పవనాచారి, షేక్ సుభాని, పి.రాధాకృష్ణ, ప్రశాంత్, సీతారామ్, సూరి తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెం సీఐగా రాజేష్



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా గురువారం రాజేష్ బాధ్యతలు స్వీకరించారు. వీఆర్ నుంచి ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ సీఐగా పనిచేసిన బాలసురేష్ బాబును పోలీసు ఉన్నతాధికారులు వీఆర్‌కు పంపించారు. ఈ సందర్భంగా సీఐ రాజేష్ మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం సర్కిల్‌లో శాంతిభద్రతలు పరిరక్షణే ప్రధాన బాధ్యతగా విధులు నిర్వహిస్తానని, సర్కిల్ పరిధిలో అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా చర్యలు చేపడతానన్నారు.

## ట్యాబ్లు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ



నిడదవోలు జూన్ 1 (ప్రభాతవార్త) : నిడదవోలు మున్సిపల్ కా కార్యాలయంలో పనిచేస్తున్న 13 మంది టౌన్ ప్లానింగ్ కార్యదర్శిలకు ట్యాబ్లు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైయస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం (రీ సర్వే) ఉపయోగాలు ప్రభుత్వం అందజేసిన టాబులను ఆయన కార్యదర్శులకు పంపిణీ చేశారు. ఈ ట్యాబ్ అధికారులకు ఎంతో ఉపయోగపడతాయని భూ సర్వే లో వీటిని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపిరెడ్డి శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి టౌన్ ప్లానింగ్ అధికారి ఎస్ సుప్రియ కే సుజాత ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## గోవిందరావు అరెస్టుపై జనసేన ఖండన



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు అక్రమ అరెస్టును చింతలపూడి నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ మేకా ఈశ్వరయ్య తీవ్రంగా ఖండించారు. జంగారెడ్డిగూడెం జనసేన కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశానికి సీనియర్ నాయకులు చింతల నాని అధ్యక్షత వహించారు. భీమవరంలో వైసీపీ వారు పవన్ కళ్యాణ్‌పై పెట్టిన అసభ్యకరమైన వాల్ పోస్టర్లు, ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఉన్నాయని, వాటిని తొలగించమని కలెక్టర్, డీఎస్పీ, మున్సిపల్ కమిషనర్‌లకు వినతి పత్రాలను గోవిందరావు నాయకత్వంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఇచ్చినందుకు నేరంగా భావించి ఫ్లెక్సీలు తీయించడం చేతగాని ఈ ప్రభుత్వం అధికార గణం గోవిందరావును అక్రమంగా అరెస్టు చేఇసందుకు పోలీసు అధికారుల చర్యలను పట్టణ, మండల కమిటీలు తీవ్రంగా ఖండించాయి. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గురుజు ఉ మామహేశ్వరి, తిరుమలశెట్టి రవి, యాతం సుధీర్, కోడే రంగనాథ్, యడ్ల చంటి, దుర్గప్రసాద్, రవి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : లైంగిక నేరస్తుడు బ్రిజ్ భూషణ్‌ను కఠినంగా శిక్షించాలని ఇఫ్టూ రాష్ట్ర కోశాధికారి కేవీ.రమణ డిమాండ్ చేశారు. భారత మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ భారత రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 1 నుంచి 3వ తేది వరకు దేశ వ్యాప్తంగా ఆందోళన చేయాలని ఇఫ్టూ కేంద్ర కమిటి ఇచ్చిన పిలుపులో భాగంగా జంగారెడ్డిగూడెం డివిజన్ కమిటి ఆధ్వర్యంలో స్థానిక ధర్మన్న స్మారక భవనం వద్ద సంఘీభావ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇఫ్టూ రాష్ట్ర కోశాధికారి రమణ మాట్లాడుతూ బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. డివిజన్ ప్రధాన కార్యదర్శి మంచిలి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాల్టీలోని సమస్యలను పరిష్కరించాలి

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం సాధారణ సమావేశం చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో 56 అంశాలను ఆమోదిస్తూ తీర్మానించారు. సాధారణ నిధుల నుంచి పలు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, పైపు లైన్ నిర్మాణానికి నిధులు కేటాయించారు. సమావేశంలో కౌన్సిలర్లు పిపిఎన్.చంద్రరావు, చిటికెల అచ్యుతరామయ్య, అయినాల రమణమూర్తి, మేకా రమాదేవి, తాతకుంట్ల వెంకటనాగలక్ష్మి, వలవల తాతాజీ, కరుటూరి రమాదేవి, నంబూరి రామచంద్రరాజు తదితరులు మాట్లాడుతూ వారి వారి వార్డుల్లో నెలకొన్న నీటి సమస్యలు, కరెంటు, వీధి దీపాలు డ్రెయిన్లు, గేట్ వాల్వులు, ట్రాన్స్‌ఫార్మర్ల నిర్మాణం తదితర అంశాలను చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి దృష్టికి తీసుకొచ్చారు.

## వాలంటీర్ వ్యవస్థ వలన ప్రజలకు చేరువగా ప్రభుత్వం



వీరవాసరం, ప్రభాతవార్త, జూన్ 1: గ్రామ వాలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు సుపరిపాలన ను దగ్గర చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిదని రాయకుదురు సర్పంచ్ గెద్దం భారతి అన్నారు. మండలంలోని రాయకుదురు గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద గ్రామ వాలంటీర్లకు సత్కార సమావేశంను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడతూ బడుగు ,బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ వైఎస్ఆర్సిపి మాత్రమే అన్నారు. గ్రామ వాలంటీర్లంతా ప్రజలకు అందుబాటులో ఉంటూ మరింత సేవా భావంతో ముందుకు సాగాలన్నారు. సేవా రత్న ,సేవా మిత్రా అవార్డులు అందుకున్న వాలంటీర్లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి విజయ్, గెద్దం భాస్కరరావు, విప్పర్తి రాధాకృష్ణ, బొలిశెట్టి దేవి ప్రసాద్, సిహెచ్ శ్రవణ్ కుమార్, నారాయణ,మూర్తి, వీరవల్లి కిషోర్, రుత్తుల నాగేశ్వరరావు, ఉ మామహేశ్వరరావు, వాలంటీర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టపగలే వెలుగులు ...



ఉండి. జూన్1. ప్రభాతవార్త : మండల పరిధిలోని పాములపర్రు సచివాలయ సిబ్బంది కలెక్టర్ హెచ్చరించిన తమ తీరు మార్చుకోవడం లేదు .విధి నిర్వహణలోనిలువెత్తు నిర్లక్ష్యం వహిస్తున్నారు .కలెక్టర్ హెచ్చరికలను సైతం పెడచెవిన పెడుతున్నారు .పట్టపగలే వీధిలైట్లు వెలుగులు వెద్దజిల్లుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు .ఉదయాన్నే వీధిలైట్లు ఆఫ్ చేయవలసిన సిబ్బంది,తనకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు .దీంతో నిట్టమధ్యాహ్నం గంటల తరబడి గంటల తరబడి పట్టపగలే వీధిలైట్లు వెలుగులు వెద్ద జిమ్ముతున్నాయి .మరో పక్క మంచినీళ్లు సరఫరా అంతంత మాత్రంగానే ఉందటంలో ఎటువంటి అతిశక్తి లేదు .చివారు ప్రాంతానికి నీళ్లు అందలేని దుస్థితి నెలకొంది .గత వారం రోజుల కిందట రంగు మారి పెసరలెక్కిఅధ్వానంగా ఉన్న మంచినీళ్లసరఫరా విషయంలో సచివాలయ సిబ్బందిని హెచ్చరించి అసహనం వ్యక్తం చేసిన సిబ్బంది తమ తీరుమార్చుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది .అయితే అనాధికార సమాచారం ప్రకారం ఒకళ్ళిద్దరూ సిబ్బందికి మెమోలు జారీ చేసినట్లు విశ్వాసనీయ సమాచారం బట్టి తెలుస్తుంది .ఇప్పటికైనా అధికారులుతీరు మార్చుకొని విధి నిర్వహణలో అలసాత్వాన్ని వీడి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రజా సంఘాల నాయకులు ,స్వచ్ఛంద సంస్థల నాయకులు, స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు .సిబ్బంది తమ తీరు మార్చుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తారో లేక యధారాజా తథా ప్రజా అనే చందంగా వ్యవహరిస్తారో వేచి చూడవలసిందే..

## మనసున్న వాలంటరీ మహిమ జ్యోతి

మొగల్తూరు జూన్ 1 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పెన్షన్ ప్రతినెల1 వ తేదీ సుమారు ఆరు గంటల సమయంలో లబ్ధిదారుల వద్దకు వెళ్ళి వాలంటరీలు నేరుగా ఇస్తూ ఉంటారు మొగల్తూరు మండలం కెపిపాలెం నార్త్ గ్రామంలో ఆరోవ క్లస్టర లో పనిచేస్తున్న వాలంటరీ దేవిరెడ్డి హిమజ్యోతి ఇటివల అనారోగ్యానికి గురైన పాల విజయలక్ష్మి నరసాపురం మండలం పసలదివి గ్రామంలో తన పుట్టింటి వద్ద ఉంటుందని సమాసారం కొరకు ఆమేకు మందులకు ఉ పయోగపడతాయని తన సోంత ఖర్చులతో తనవద్దకు వెళ్లి గురువారం పెన్షన్ అందజేసింది ఈమె వెంట ఎంపిటిసి దొంగ వీరవెంకట సత్యనారాయణ, జెడ్ పి హెచ్ హైస్కూల్ మాజి చైర్మన్, సచివాలయ కన్వీనర్ బెల్లపు కొండ గిరి తాడి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు వాలంటరీ చేసిన చేవకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

# పాక్ లేకుండానే ఆసియాకప్2023?




**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2023 ఆతిథ్యంపై ఇంకా స్పష్టత రాలేదు. టోర్నీ ఆతిథ్య హక్కులు పాకిస్థాన్‌వద్దే ఉన్నాయి. కానీ పాక్ గడ్డపైకి భారత్‌జట్టును పంపించేందుకు బిసిసిఐ అంగీకరించడంలేదు. అంతేకాకుండా తటస్థ వేదికగా టోర్నీని నిర్వహించాలని బిసిసిఐ డిమాండ్‌చేసింది. హైబ్రిడ్‌మోడల్‌ని తెరపైకి తెచ్చిన పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు భారత్ ఆడే మ్యాచ్‌లను యుఎఇ వేదికగా నిర్వహిస్తామని చెప్పింది. మిగిలిన మ్యాచ్‌లు పాక్ గడ్డపైనే జరగాలని కోరింది. కానీ బిసిసిఐ అందుకు అంగీకరించడంలేదు. సెప్టెంబరులో యుఎఇలో ఎండలు ఎక్కువగా ఉంటాయని ప్లేయర్లు ఇబ్బందులు పడతారని బిసిసిఐ చెపుతోంది. ఓవరాల్‌గా ఆసియాలోని మిగిలిన క్రికెట్‌దేశాల మద్దతునుకూడా సంపాదించిన బిసిసిఐ టోర్నీని శ్రీలంకలోనిర్వహించేలా పావులు కదుపుతోంది. ఆసియాకప్ 2023 టోర్నీని శ్రీలంకలో నిర్వహిస్తే అది పాకిస్థాన్‌కు గట్టి దెబ్బ తగులుతుంది. 2009లో శ్రీలంక క్రికెటర్లపై లాహోర్‌లో దాడి తర్వాత అక్కడ ఇప్పటివరకూ ఎలాంటి టోర్నీ జరగలేదు. కనీసం ఆసియాకప్‌రూపంలో ఓ పెద్ద టోర్నీనినిర్వహించి మళ్లీ పూర్వవైభవం తీసుకురావాలని పాక్‌బోర్డు ఆశించింది. కానీ ఇపుడు శ్రీలంకకి తరలిపోయేలా కనిపిస్తుండటంతో పాక్‌బోర్డు దిక్కుతోచనిస్థితిలో పడిపోయింది. అలాగే శ్రీలంకకి తమ జట్టును ఆసియాకప్‌కోసం పంపేదిలేదని కూడా పాక్‌బోర్డు ప్రకటించింది. ఈ ఏడాదిచివరిలో భారత్ వేదికగానే మొదటి వన్డేప్రపంచకప్ జరగనుంది. భారత్ గడ్డపైకి కూడా పాక్‌జట్టును పంపించబోమని పాక్‌బోర్డు చెపుతోంది. ఈ రెండు టోర్నీలకు జట్టుని పంపే విషయంపై తుదినిర్ణయం పాక్‌ప్రభుత్వానిదేనని తేల్చిచెప్పింది. బిసిసిఐకూడా పాక్‌గడ్డపైకి జట్టునుపంపే విషయంలో భారత ప్రభుత్వానిదే తుదినిర్ణయమని తేల్చింది. పాక్‌బోర్డు బెదిరింపులుచూస్తే ఆసియాకప్‌కు జట్టును పంపే ఛాన్స్ లేనట్లుగా ఉంది. ఒకవేళ పాక్‌రాకపోయినా ఆసియాకప్ 2023 జరిగి తీరుతుందని ఆసియా క్రికెట్‌కౌన్సిల్ పెద్దలు చెపుతున్నారు. ఆసియాకప్, వన్డేప్రపంచకప్‌లో ఆడకపోతే పాక్‌కే ఆర్థికంగా పెద్దమొత్తంలో నష్టం వస్తుంది. అలా కాకుండా ఒప్పుకుంటే రెండు టోర్నీల్లోనూ ఆ జట్టు ఆడాల్సి వస్తుంది. దాంతో ఇపుడు ఎటూ తేల్చుకోలేకపాక్‌బోర్డు ఇపుడు ఇరుకునపడుతోంది.




## లండన్‌లో టీమిండియా ప్రాక్టీస్ షురూ!

**లండన్:** ఐపిఎల్ 2023 ముగిసిన వెంటనే టీమిండియా మొత్తం జట్టు లండన్‌లో ప్రాక్టీస్ సెషన్‌ముమ్మరంచేసింది. ఈనెల 7 నుంచి 11వ తేదీవరకూ లండన్‌లోని ఓవల్‌మైదానంలో జరిగే ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్‌ఫైనల్ గెలిచే పట్టుదలతో ఉంది. భారత కాలమానం ప్రకారం ఈమ్యాచ్ ఏడోతేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభం అవుతుంది. ఓవల్ పిచ్ బ్యాటింగ్‌కి అనుకూలమని వార్తలు వస్తుంటే మ్యాచ్ జరిగే కొద్దీ స్పిన్‌కి సహకరించే సూచనలు ఉన్నాయి. ఇక ఓవల్‌లో తొలి నాలుగురోజులు వర్షం పడే అవకాశాలు లేవని వాతావరణశాఖ తెలిపింది. కానీ చివరిరోజుమాత్రం 56శాతం వర్షం కురిసే సూచనలున్నాయని తెలిపింది. దాంతో రిజర్వ్ డేని కేటాయించారు. ఒకవేళ రిజర్వ్‌డేలో కూడా ఆట సాధ్యంకాకపోతే మ్యాచ్‌డ్రా లేదా రద్దుగా ముగుస్తుంది. అదే జరిగితే అప్పుడు భారత్, ఆస్ట్రేలియా జట్లని సంయుక్త విజేతలుగాప్రకటిస్తారు. డబ్ల్యుటిసి ఫైనల్‌కి భారత్ జట్టు రోహిత్‌శర్మ, శుభమన్‌గిల్, ఛతేశ్వర్ పుజారా, విరాట్‌కోహ్లి, అజింక్యరహానె, కెఎస్‌భరత్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్, ఇషాన్‌కిషన్‌లు ఉంటారు. స్టాండ్‌బై ప్లేయర్లుగా యశస్విజైస్వాల్, ముకేశ్‌కుమార్, సూర్యకుమార్‌యాదవ్‌లు నిలుస్తారు.





## ఓవల్‌లో ఫైనల్ టీమిండియాదే!

**న్యూఢిల్లీ:** భారత్ ఆస్ట్రేలియాలమధ్య జరగనున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2021:23 ఫైనల్‌మ్యాచ్‌లో భారత్‌కే ఎక్కువ ఛాన్స్‌లున్నాయన్న అంచనాలు పెరిగిపోతున్నాయి. బ్యాటింగ్ బౌలింగ్ విభాగాలతోపాటు ఇతర రికార్డులపరంగా రెండుజట్లు సమతూకంగా ఉన్నాయి. అయితే ఇంగ్లండ్‌లోని మొత్తం వేదికల్లో ఓవల్ మైదానంలోనే ఆస్ట్రేలియాకు అతితక్కువ సక్సెస్‌రేట్ ఉంది. 1880లో జరిగిన ఇనాగరల్ టెస్ట్‌మ్యాచ్‌నుంచి ఈ వేదికపై ఆసీస్ ఆడిన 38 మ్యాచ్‌ల్లోకేవలం ఏడింటమాత్రమే విజయం సాధించింది. ఇక విన్నింగ్ రేషియోకూడా 18:42గా ఉంది. గత 50 ఏళ్లలో ఓవల్ గ్రౌండ్‌లో ఆస్ట్రేలియా కేవలం రెండుసార్లుమాత్రమే విజయం సాధించింది. ఆసీస్‌కు ఇంగ్లండ్‌లో అత్యధికంగా లార్డ్స్‌లో అత్యధిక సక్సెస్‌రేట్ 39.72గా ఉంది. అలాగే టీమిండియాకు కూడా ఓవల్‌లో మెరుగైన రికార్డు ఏమీలేదు. భారత జట్టు ఇక్కడ ఆడిన 14 మ్యాచ్‌ల్లోకేవలం రెండింట్లోమాత్రమే గెలిచింది. భారత్ చివరిసారిగా ఇక్కడ 2021లో గెలిచింది. నాటి మ్యాచ్ లో భారత్ 157పరుగుల భారీతేడాతో ఇంగ్లండ్‌ను మట్టికరిపించింది. రికార్డులవిషయం చూస్తేప్రతిష్టాత్మక డబ్ల్యుటిసి ఫైనల్‌మ్యాచ్ ఆడేందుకు భారత్ ఆస్ట్రేలియాకు చెందిన ఆటగాళ్లు ఇప్పటికే లండన్‌కు చేరారు. రెండు జట్లు గెలుపుపై ధీమాగా ఉన్నా ఆసీస్‌తోపోలిస్తే టీమిండియాకే విజయావకాశాలు ఎక్కువ ఉన్నాయి. గిల్, కోహ్లి, షమీ సూపర్‌ఫామ్‌లో ఉండటం టీమిండియాకు కలిసొచ్చే అంశంగా క్రికెట్ ఫ్యాన్స్ చెపుతున్నారు.

## డబ్ల్యుటిసికి జెర్సీ స్పాన్సర్ కరవు!

**న్యూఢిల్లీ:** ప్రపంచంలోకెల్లా సంపన్నమైన క్రికెట్‌బోర్డుగా బిసిసిఐకి పేరున్నా లండన్ ఓవల్‌లో జరిగే డబ్ల్యుటిసి ఫైనల్‌కు జెర్సీ స్పాన్సర్‌ను రాబట్టలేకపోయింది. ఇప్పటివరకూ టీమిండియాకు జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహరించే బైజూస్ తన కాంట్రాక్టునుంచి తప్పుకుంది. అప్పటినుంచి మరో కొత్త స్పాన్సర్‌ను అన్వేషిస్తున్నా ఇప్పటికీ సాధ్యంకాలేదు. అందువల్లనే ఇపుడు లండన్ ఓవల్ టెస్టుకు సాదాసీదా జెర్సీతోనే మ్యాచ్‌కు వస్తుందని చెపుతున్నారు. ఈ జెర్సీపై కేవలం బిసిసిఐ, ఆడిడాస్ లోగోలు మాత్రమే ఉంటాయి. బిసిసిఐ ఇటీవలే భారత్ టూల్‌కిట్ స్పాన్సర్‌గా అడిడాస్‌తో డీల్‌చేసుకుంది. అయితే కొత్త స్పాన్సర్‌ను ఇప్పటికీ రాబట్టుకోలేకపోవడం ప్రపంచ క్రికెట్‌పరంగా భారత్‌కు అవమానకరం. ఇప్పటికయినా కీలకమైన మ్యాచ్‌లు, ఫైనల్స్ వంటివాటికి టీమిండియా జెర్సీ స్పాన్సర్‌ఉ దొరకబట్టుకోవాలని ఫ్యాన్స్ మండిపడుతున్నారు.

## ఫియాన్సీని క్రికెట్‌ప్రపంచానికి చూపిన గైక్వాడ్!



**ముంబయి:** చెన్నై ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ తన ఫియాన్సీని క్రికెట్ ప్రపంచానికి పరిచయం చేసాడు. ఫైనల్‌లో సిఎస్కే గెలిచిన తర్వాత ఐపిఎల్‌ట్రోఫీ చేతబట్టి తన ఫియాన్సీతో కలిసి సందడిచేసాడు. దీనితో ఒక్కసారిగా నెట్టింట ఈఫోటో వైరల్ అయిపోయింది. మరో రెండురోజుల్లో రుతురాజ్ గైక్వాడ్ వివాహం కానున్నది. ఆతనికాబోయే భార్యపేరు ఉత్కర్ష పవార్. 24 ఏళ్ల ఈ యువతి మహారాష్ట్ర తరపున దేశవాళీ క్రికెట్‌కూడా ఆడటం విశేషం. రుతురాజ్‌మాదిరిగా కేవలం బ్యాటింగ్ మాత్రమే కాకుండా బౌలింగ్‌కూడా చేయగల ఆల్‌రౌండర్. చఅయితే గత 18 నెలలనుంచి ఆమెక్రికెట్‌కు దూరంగా ఉంటున్నారు. ప్రస్తుతం పూణెలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్‌న్యూట్రీషియన్, ఫిట్‌నెస్ సైన్స్‌లో చదువుకుంటోంది. రుతురాజ్ ఉత్కర్షల వివాహం జూన్3వ తేదీ జరుగుతుంది. అందువల్లనే డబ్ల్యుటిసి మ్యాచ్‌కు స్టాండ్‌బైగా ఉన్న రుతురాజ్ అందుబాటులో ఉండలేనని బిసిసిఐకి సమాచారం ఇచ్చాడు. దీనితో యశస్విజైస్వాల్‌ను ఎంపికచేసారు.

## చికిత్సకు ముందు భగవద్గీతతో సిఎస్కేధోనీ



**ముంబయి:** టీమిండియా మాజీ కెప్టెన్, సిఎస్కేసారథి మహేంద్రసింగ్‌ధోనీ ముంబయికి చేరాడు. ఐపిఎల్ సీజన్‌లో పాల్గొన్న ధోనీని మోకాలి గాయం వేధించింది. దాంతో టోర్నీ ముగియగానే ముంబయికి చేరిన ధోనీ అక్కడ కోకిలాబెన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్సకుముందు ధోనీ భగవద్గీతని చదువుతున్న ఫోటో ఒకటి బయటకు వచ్చింది. మనశ్శాంతి కోసమే ధోనీ భగవద్గీత పారాయణంచేస్తున్నాడని తెలుస్తోంది. ఐపిఎల్ 2023 సీజన్‌లో 16 మ్యాచ్‌లు ఆడిన ధోనీ 185.71 స్ట్రైకరేట్‌తో 104 పరుగులుచేసాడు. మోకాలి గాయం కారణంగా కేవలం స్లాగ్ ఓవర్లలో బ్యాటింగ్‌కి వచ్చిన ధోనీ ఈ ఏడాది ఎదుర్కొన్న బంతులు కూడా చాలా తక్కువే. దాంతో ఐపిఎల్ సీజన్‌ముగియగానే ఆతడు రిటైర్మెంట్ ప్రకటిస్తాడని అంతా ఊహించారు. వచ్చే ఏడాది ఐపిఎల్‌లో ఆడతానని స్పష్టంచేసిన ధోనీ మరో ఆరునెలల్లో ఒకనిర్ణయం తీసుకుంటానని చెప్పాడు.
సర్జరీ తర్వాత ఫిట్‌నెస్ ఆధారంగా రిటైర్మెంట్‌పై ధోనీ నిర్ణయం తీసుకుంటాడని ఫ్యాన్స్ అంచనాలువేస్తున్నారు. అయితే మోకాలి గాయం కారణంగా ధోనీ కనీసం వికెట్లమధ్యకూడా సౌకర్యంగా పరుగులు తీయలేకపోయాడు. గాయం తీవ్రతనిపరిశీలించిన వైద్యులు సర్జరీ చేయించుకోవాలనిసూచించినట్లు తెలుస్తోంది. అందువల్లనే దోనీ ఇపుడు ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో చేరాడు.

## కార్వీ రిజిస్ట్రేషన్ రద్దు చేసిన సెబి..





**ముంబై, జూన్ 1:** మార్కెట్లో ట్రేడ్ చేసే వారు తమ సంపదను ఆయా కంపెనీల్లో పెట్టుబడి పెడుతూ, మంచి రాబడిని సంపాదించడానికి చూస్తుంటారు. ఈ క్రమంలో ఇన్వెస్టర్లకు,ఎక్చేంజీలకు మధ్య స్టాక్ బ్రోకర్లు వారధిగా ఉంటారు. కానీ వారే అక్రమాలకు పాల్పడితే పూర్తి మార్కెట్‌పైనే పెట్టుబడిదారులు నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉంది. కార్వీ స్టాక్ బ్రేకింగ్ సంస్థ విషయంలో ఇదే జరిగింది. ఖాతాదారుల నిధులను వారి సమ్మతి లేకుండా ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించిన కార్వీ స్టాక్ బ్రోకింగ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను కేపిటల్ మార్కెట్ నియంత్రణ సంస్థ రద్దు చేసింది. ఖాతాదారులకు తెలియకుండా వారి డీమ్యాట్ ఖాతాల్లో ఉన్న సెక్యూరిటీలను తాకట్టు పెట్టినందుకు నెల క్రితం మార్కెట్ నుంచి ఆ సంస్థను నివేదించింది. తమకు అప్పగించిన పవర్ ఆఫ్ అటార్నీని దుర్వినియోగం చేసినందుకు 21 కోట్ల జరిమానా కూడా విధించింది. రిజిస్ట్రేషన్ రద్దు చేస్తున్నప్పటికీ స్టాక్ బ్రోకర్‌గా పూర్తి చేయాల్సిన బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుందని మార్కెట్ రెగ్యులేటర్ కార్వీకి తెలిపింది. ఫీజులు, ఇతర బకాయిలు కూడా చెల్లించాల్సిందేనని వెల్లడించింది. డీమ్యాట్ ఖాతాల ద్వారా మోసానికి పాల్పడినట్లు గుర్తించిన సంవత్సరాల తర్వాత కార్వీని డిఫాల్టర్‌గా గుర్తించి భారతీయ స్టాక్ ఎక్ఛేంజీలు బహిష్కరించాయి. కార్వీ తన ఖాతాదారుల నిధులను చట్టవిరుద్ధంగా తాకట్టు పెట్టడమే కాకుండా, తద్వారా సేకరించిన డబ్బును తన రియల్ ఎస్టేట్ విభాగంలోకి మళ్లించింది. ఈ స్టాక్ బ్రోకింగ్ సంస్థ కార్వీ కేపిటల్ వైపు మళ్లించిన 1,400 కోట్లకుపైగా డబ్బును తిరిగి చెల్లించాలని కూడా రెండు సంస్థలను సెబి ఆదేశించింది.

## ప్రపంచ బిలియనీర్‌గా మళ్లీ ఎలాన్ మస్క్




**వాషింగ్టన్, జూన్ 1:** ప్రపంచ కుబేరుల జాబితాలో మరోసారి నంబర్ వన్‌గా నిలిచారు టెస్లా, ట్విట్టర్ సిఇఒ ఎలాన్ మస్క్. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం టెస్లా సిఇఒ యొక్క నికర విలువ ఇప్పుడు దాదాపు 192 బిలియన్ డాలర్లు. ఈ సంపదతో ప్రపంచంలో నంబర్ వన్‌గా ఎలాన్ మస్క్ నిలిచారు. గతంలో నంబర్ వన్ స్థానంలో ఉన్న లగ్జరీ వ్యాపారవేత్త, ఫ్రెంచ్ లగ్జరీ బ్రాండ్ అయిన లూయిస్ విట్టన్ యొక్క సిఇఒ బెర్నార్డ్ ఆర్నాల్డ్‌ను వెనక్కి నెట్టి ఎలాన్ మస్క్ తన స్థానాన్ని తిరిగి దక్కించుకున్నారు. ప్రస్తుతం బెర్నార్డ్ ఆర్నాల్డ్ యొక్క నికర విలువ 187 బిలియన్ డాలర్లు. బుధవారం ఎల్వీఎంహెచ్ షేర్లు 2.6శాతం క్షీణించడంతో బెర్నార్డ్ ఆర్నాల్డ్ ఆస్తుల నికర విలువ 186.6 బిలియన్ డాలర్లకు పడిపోయింది. గత డిసెంబర్‌లో బెర్నార్డ్ ఆర్నాల్డ్ ఎలాన్ మస్క్‌ను అధిగమించి ప్రపంచంలోనే అత్యంతసంపన్నుడిగా మొదటి స్థానంలో నిలిచారు. విలాసవంతమైన వస్తువుల అమ్మకాల్లో గణనీయమైన పురోగతి కారణంగా ఆర్నాల్డ్ సంపద పెరిగింది. దీంతో ఎల్వీఎంహెచ్ స్టాక్ ధర భారీగా పెరిగింది. దీంతో ఆయన మొదటి స్థానానికి రాగా, అప్పుడు మస్క్ రెండో స్థానానికి పడిపోయారు. ఇక తాజాగా బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం ప్రపం చంలోనే అత్యంత సంపన్నమైన వ్యక్తిగా తన స్థానాన్ని తిరిగి దక్కించుకున్నారు మస్క్. బ్లూమ్ బెర్గ్ నివేదిక ప్రకారం బుధవారం నాటికి మార్కెట్లు ముగిసే సమయానికి ఎలాన్ మస్క్ నికర ఆస్తుల విలువ సుమారు 192 బిలియన్ డాలర్లుగా ఉందని వెల్లడించారు. ఇది బెర్నార్డ్ ఆర్నాల్డ్ యొక్క సంపదను అధిగమించింది.

## స్టాక్ సూచీలకు తప్పని నష్టాలు



**ముంబై, జూన్ 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. దీంతో వరుసగా రెండోరోజూ నష్టాలు నమోదయ్యాయి. ఉదయం ఫ్లాట్‌గా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు మధ్యాహ్నం వరకు స్వల్ప లాభాలతో ట్రేడయ్యాయి. చివరి గంటన్నరలో పూర్తిగా నష్టాల్లోకి జారుకొని ఇంట్రాడే కనిష్టాల వద్ద నష్టాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 193.70 పాయింట్లు క్షీణించి 62,428.54 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 46.65 పాయింట్లు క్షీణించి 18,487.75 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.42 వద్ద నిలిచింది. టాటా మోటార్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, టిసిఎస్, యాక్సిస్‌బ్యాంకు, విప్రో, బజాజ్‌ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. భారతీఎయిర్‌టెల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐటిసి, ఐసిఐసిఐ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, మారుతి సుజుకి, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## 10% పెరిగిన ఇంధన అమ్మకాలు!

**న్యూఢిల్లీ, జూన్ 1:** దేశవ్యాప్తంగా ఆర్థిక కార్యకలాపాలు పుంజుకోవడం, వేసవిలో ప్రయాణాలు పెరగడంతో ఈయేడాది మే నెలలో పెట్రోల్, డీజిల్, విమాన ఇంధన అమ్మకాలు 9-10 శాతం పెరిగాయి. ప్రభుత్వరంగ చమురు కంపెనీల నుంచి లభించిన ప్రాథమిక సమాచారం ప్రకారం, గతేడాది ఇదే నెలలో పెట్రోల్ అమ్మకాలు 10.4శాతం పెరిగాయి. పెట్రోల్ వినియోగం గత నెలలో 2019 నాటితో పోలిస్తే దాదాపు పావు వంతు ఎక్కువగా విక్రయించబడింది. సెలవుల్లో ప్రయాణాలు పెరగడంతో పాటు కార్లు, మోటార్‌సైకిళ్ల అమ్మకాలు పెరగడం, ఆర్థిక కార్యకలాపాల మద్దతు అమ్మకాల వృద్ధికి దోహదపడ్డాయి. అలాగే పారిశ్రామిక, మైనింగ్ కార్యకలాపాల పెరగడంతో రిటైల్ డిమాండ్ పెరిగి డీజిల్ వినియోగం 9.3శాతం వృద్ధి నమోదైంది. కర్ణాటకలో ఎన్నికలు కూడా డీజిల్ డిమాండ్ పెరిగేందుకు దోహదపడ్డాయి. 2019 నాటితో పోలిస్తే గత నెల డీజిల్ అమ్మకాలు 7శాతం పెరిగాయి. ఇక విమాన ప్రయాణాలు పెరగడంతో జెట్ ఇంధన అమ్మకాలు కూడా గతేడాది కంటే 8.7శాతం పెరిగాయి. దేశీయ విమానయాన ప్రయాణం రికార్డుస్థాయిలో పెరిగినప్పటికీ, అంతర్జాతీయ ప్రయాణాలు కరోనా ముందు స్థాయి నుంచి ఇంకా కోలుకోలేదు. 2019 మే నెల కంటే జెట్ ఇంధన అమ్మకాలు 5.3శాతం తక్కువగా ఉన్నాయి. వంట గ్యాస్ అమ్మకాలు గతేడాది కంటే 9.8శాతం పెరగ్గా, 2019 కంటే 20శాతం వృద్ధి చెందాయి.



## వన్‌ప్లస్ ఇండియాకు సిఇఒ నవనీత్ నక్రా గుడ్‌బై



**ముంబై, జూన్ 1:** ప్రముఖ స్మార్ట్ ఫోన్ తయారీ కంపెనీ వన్‌ప్లస్ ఇండియాకు ఆ కంపెనీ సిఇఒ నవనీత్ నక్రా రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో వైదొలుగుతున్నట్లు తెలిపారు. ఆయన రాజీనామాను వన్‌ప్లస్ ధ్రువీకరించింది. తన అభిరుచులకు అనుగుణంగా నడుచుకోవాలని అనుకుంటున్నానని, కుటుంబ సభ్యులతో ఆనందకరమైన జీవితం గడపాలనుకుంటున్నట్లు తెలిపారు. 2020లో నవనీత్ నక్రా వన్‌ప్లస్‌లో వైస్ ప్రెసిడెంట్‌గా, చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్‌గా తన ప్రయాణం ప్రారంభించారు. 2021లో వన్‌ప్లస్ ఇండియా సిఇఒగా నియమితుల య్యారు. వన్‌ప్లస్‌లో చేరకముందు ఆపిల్ కంపెనీలో పనిచేశారు. ఈ మూడేళ్ల ప్రయాణంలో వన్‌ప్లస్ ఇండియా అభివృద్ధికి నక్రా ఎంతో కృషి చేశారని వన్‌ప్లస్ ఓ ప్రకటనలో తెలిపింది. ఆయన భవిష్యత్ ఆకాంక్షలు నెరవేరాలని ఆకాక్షించింది. భారత రీజియన్ పై మునుపటి ఫోకస్ కొనసాగుతుందని వన్‌ప్లస్ పేర్కొంది. నక్రా హయాంలోనే నార్డ్ సిరీస్‌లో మిడ్ సెగ్మెంట్ స్మార్ట్‌ఫోన్లతో పాటు, ఇతర స్మార్ట్ డివైజులు భారత మార్కెట్లో అందుబాటులోకి వచ్చాయి.

## 31 నెలల గరిష్టానికి తయారీ రంగం!

**న్యూఢిల్లీ, జూన్ 1:** ఈ యేడాది మే నెలలో తయారీ రంగ కార్యకలాపాలు 31 నెలల గరిష్టానికి చేరాయి. అధిక డిమాండ్, ఉత్పత్తే దానికి కారణమని ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా నెలవారీ నివేదికలో పేర్కొంది. కొత్త ఆర్డర్‌లు గణనీయంగా పెరగడం కూడా తయారీ పిఎంఐ పుంజుకునేందుకు కారణమని పేర్కొంది. తయారీ కార్యకలాపాలను సూచించే పిఎంఐ సూచి గత నెలలో 58.7 పాయింట్లుగా నమోదైంది. అంతకుముందు ఏప్రిల్‌లో ఇది 57.2 పాయింట్లుగా ఉంది. దాంతో వరుసగా 23వ నెలలోనూ తయారీ పిఎంఐ 50 పాయింట్ల ఎగువన నమోదైనట్లు ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా వెల్లడించింది. సాధారణంగా పిఎంఐ సూచి 50 కంటే ఎక్కువ ఉంటే వృద్ధిగానూ, అంతకంటే తక్కువగా నమోదైతే క్షీణతగానూ పరిగణిస్తారు. గత ఆరు నెలల్లో కంపెనీలు అంతర్జాతీయ అమ్మకాల్లో వృద్ధిని చూడడంతో మే నెలలో పుంజుకున్న ఆర్డర్‌లలో ఎగుమతులు కీలక పాత్ర పోషించాయి. మెరుగైన సరఫరా, అనుకూల మార్కెట్ పరిస్థితుల కారణంగా దేశీయ తయారీ సంస్థలు ఉత్పత్తిని పెంచాయి. తయారీ రంగ కార్యకలాపాలు పెరగడం దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో భారత ఉత్పత్తులకు ఉన్న గిరాకీని సూచిస్తోందని ఎస్అండ్‌పి గ్లోబల్‌మార్కెట్ ఇంటిలిజెన్స్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొలియానా డి లిమా అన్నారు. దేశీయ ఆర్డర్ల పెరుగుదల ఆర్థికవ్యవస్థ వృద్ధికి దోహదపడుతుంది. అలాగే అంతర్జాతీయ వ్యాపారం గ్లోబల్ మార్కెట్లలో భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుందని, తద్వారా భారత్ సామర్థ్యాన్ని మరింత పెంచుతుందని పొలియానా పేర్కొన్నారు.



# వాణిజ్యం

## ఐటిరిటర్నుల దాఖలు గడువు పెంపు

**న్యూఢిల్లీ, జూన్ 1:** అధికంగా ఆదాయం ఆర్జిస్తున్న వ్యక్తులు ప్రతి యేటా ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేయాల్సిన విషయం విదితమే. అదేవిధంగా తమ క్లయింట్లు జరిపే ఎక్కువ విలువ కలిగిన లావాదేవీలను ఆయా ఆర్థిక సంస్థలు ఐటి శాఖకు నివేదించాల్సి ఉంటుంది. ఆర్థిక లావాదేవీల స్టేట్ మెంట్ (ఎస్ఎఫ్‌టి) ద్వారా వీటి వివరాలను ఆదాయపు పన్ను విభాగానికి అందిస్తూ ఉంటాయి. ఇందుకు సంబంధించి మరికొంత సమయాన్ని పెంచుతున్నట్లు ఐటి శాఖ ప్రకటించింది. 2022-23లో




ఎస్ఎఫ్‌టి రిటర్న్‌లను దాఖలు చేయడానికి తుది గడువును మరో రెండు రోజులు పొడిగిస్తున్నట్లు ఐటి డిపార్ట్‌మెంట్ తెలిపింది. తద్వారా తమ క్లయింట్లు చేసిన అధిక-విలువ కలిగిన లావాదేవీలను నివేదించడానికి బ్యాంకులు, విదేశీ మారకపు, ఇతర రిపోర్టింగ్ ఎంటిటిలకు అదనపు సమయం లభించినట్లయింది. వాస్తవానికి 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఎస్ఎఫ్‌టి ఫైల్ చేయడానికి చివరి తేదీ మే 31. అయితే రిపోర్టింగ్ పోర్టల్‌లో అధిక ట్రాఫిక్ కారణంగా కొందరు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు ఐటి విభాగం దృష్టికి వెళ్లింది. దీంతో రిటర్నులను సజావుగా ఫైల్ చేయడం కోసం మరో రెండు రోజుల పాటు పోర్టల్ తెరిచే ఉంటుందని ఆదాయపు పన్ను శాఖ ట్వీట్ చేసింది. ఎస్ఎఫ్‌టి రిటర్న్‌ల దాఖలులో జాప్యం జరిగితే, డిఫాల్ట్ అయిన ప్రతి రోజుకు వెయ్యి వరకు జరిమానా విధించవచ్చు. నాన్-ఫైలింగ్ లేదా సరికాని స్టేట్‌మెంట్‌లను ఫైల్ చేయడం వల్ల కూడా పెనాల్టీ పడే అవకాశం ఉంది. ఒక వ్యక్తి చేసిన అధిక విలువ లావాదేవీలను ఈ ఎస్ఎఫ్‌టి ద్వారానే ఆదాయపు పన్ను శాఖ ట్రాక్ చేస్తుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.